



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



నెట్జారిమ్ నుండి ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణ

చైనాలో విరిగిపడిన కొండచరియలు

మేక్ యూరప్ గ్రేట్ ఎగైన్

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 73 | సోమవారం | 10-02-2025 | మహబూబ్‌నగర్ | Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar | పేజీలు: 12 | వెల రూ. 5.00


# దండకారణ్యంలో నెత్తుటేర్లు

భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎన్‌కౌంటర్

## 31 మంది నక్సల్స్ హతం

- ఇద్దరు జవాన్లు మృతి, మరో ఇద్దరికి గాయాలు
- ఎకె 47తో పాటు పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం
- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఫర్సేఘడ్‌లో ఘటన



బీజాపూర్/భద్రాచలం

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నెత్తుటేర్లు పారాయి. పచ్చని ప్రకృతి వనం రుధిరధారలతో ఎరుపెక్కింది. భద్రతాబల గాలు, మావోయిస్టుల మధ్య పోరు భీకర రూపం దాల్చింది. ఈ రణరంగంలో 31 మంది మావోయిస్టులు హతమ య్యారు. ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండవ అతిపెద్ద ఎన్‌కౌంటర్‌గా పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాగా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఫర్సేఘడ్ ఇలా కాలో పెద్దసంఖ్యలో నక్సల్స్ ఉన్నారన్న సమాచారంతో భద్ర తాబలగాలు గాలింపు చర్యలు నిర్వహించాయి. 650 మందికి పైగా భద్రతా సిబ్బంది ఇంద్రావతి జాతీయ ఉద్యా నవన ప్రాంతంలోకి వివిధ వైపుల నుండి ప్రవేశించి 31 మంది నక్సలైట్లను వారి గుహలో మట్టుబెట్టారని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో నక్సలిజం అంతం కావడం ఖాయమని ముఖ్య మంత్రి విష్ణు దేవ్ సాయి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో, మార్చి 2026 నాటికి రాష్ట్రం నక్సలిజాన్ని నిర్మూలిస్తుందని ఆయన అన్నారు. తాజా ఘటనతో ఈ సంవత్సరం ఛత్తీస్‌గ ఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 81 మంది నక్సలైట్లను భద్రతా దళాలు కాల్చి చంపాయి. ఇంద్రావతి నేషనల్ పార్క్ ప్రాంతంలోని అడవిలో ఉదయం జరిగిన తాజా కాల్పుల్లో వివిధ భద్రతా దళాలకు చెందిన సిబ్బంది ఉమ్మడిగా నక్స లైట్ వ్యతిరేక ఆపరేషన్‌కు బయలుదేరారని బస్తర్ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్‌రాజ్ పి తెలిపారు. రాష్ట్ర పోలీసులలోని అన్ని విభాగాలైన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆ ర్‌జి), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్), బస్తర్ ఫైటర్స్‌కు చెందిన సిబ్బంది

తరువాయి 2లో



# రాష్ట్రాల హక్కుల రక్షణకు దక్షిణాది ఏకమవ్వాలి

> కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. గ్లోబల్ ఎఐ వినియోగ నివేదిక ప్రకారం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియో గంలో తాము ప్రథమ స్థానంలో ఉన్నాం. తలసరి ఆదాయంలోనూ తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వకూడదా..? తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదిగితే, ఇది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా..?
> – సిఎం రేవంత్‌రెడ్డి

- ఒకే వ్యక్తి ఒకే పార్టీ విధానమే మోదీ రహస్య ఎజెండా
- ఒకేదేశం – ఒకే ఎన్నికపై ప్రజా ఉద్యమం అవసరం
- 'తెలంగాణ రైజింగ్' నినాదం మాత్రమే కాదు.. నాలుగు కోట్ల ప్రజల స్వప్నం
- దక్షిణాది రాష్ట్రాల్లో తీరప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ
- దావోస్ పర్యటనలో రూ.1,82,000 కోట్లకు పైగా పెట్టుబడులు ఆకర్షించాం
- విద్య, నైపుణ్యాలకు ప్రథమ ప్రాధాన్యత
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాజ్యాంగం కల్పించిన రాష్ట్రాల హక్కులను రక్షించుకునేం దుకు దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, బిజెపేతర రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం మద్దతుగా నిలవడం లేదని విమర్శిం చారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అంటే 'ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ' అనే విధానమే ప్రధాని నరేంద్ర మోదీ రహస్య అజెండా అని ఆరోపించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక'పైన ప్రజా ఉద్యమం అవసరమని తెలిపారు.సుపరిపాలన ఏడాదికాలంలో ఎంత మార్పును తీసుకొచ్చిందో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉదాహరణ అని తెలిపారు. కేరళ రాజధాని తిరువనంతపు రంలో 'మలయాళీ దినపత్రిక

తరువాయి 2లో



## బిజెపి హయాంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ఖూనీ

05

- మానవ, జంతు సంఘర్షణ సమస్య పరిష్కారానికి అధిక నిధులు సాధించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి
- వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ హామీ.. రెండోరోజూ పర్యటన



## క్రిమినల్ కేసుల విచారణ అడ్డుకుంటున్నారు

05



## నమిబియా విప్లవనేత శామ్ నుజోమా కన్నుమూత

05

# వర్సిటీల్లో ఆర్ఎస్ఎస్ భావజాలం



- జొప్పించేందుకు బిజెపి ప్రభుత్వం యత్నం
- పేదలకు ఉన్నతవిద్య అందకుండా కుట్ర
- యుజిసి మార్గదర్శకాలు ఉపసంహరించుకోవాలి
- సదస్సులో వక్తలు పిలుపు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని యుజిసి మార్గదర్శకాల పేరుతో రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాలపైన రుద్దేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పలు వురు వక్తలు దుయ్యబట్టారు. ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి,

తరువాయి 2లో

# సిఎం పదవికి ఆతిశీ రాజీనామా



**న్యూఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నిక లలో ఆప్ ఓటమితో ముఖ్య మంత్రి ఆతిశీ ఆదివారం తన పదవికి రాజీనామ సమ ర్పించారు. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ ఎన్నికలలో ఆతిశీ తన కల్కాజీ నియోజకవర్గం సీటును తిరిగి గెలు చుకున్నారు. కాగా కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకూ సిఎం పదవిలో కొనసాగా ల్సిందిగా లెఫ్టినెంట్ గవర్నర్ ఆతిశీని కోరినట్టు అధికారులు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటననుంచి తిరిగి వచ్చిన తరువాత ప్రభు త్వాన్ని ఏర్పాటు చేయనున్నట్టు బిజెపి నాయకులు వెల్లడించారు. కాగా ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ఢిల్లీ అసెంబ్లీని రద్దు చేస్తూ ఎల్‌జి ఆదేశాలు జారీ చేశారు. ఆప్ ఇకపై బాధ్యతాయుత

తరువాయి 12లో



# మణిపూర్ సిఎం బీరెన్‌సింగ్ రాజీనామా

అవిశ్వాసానికి ప్రతిపక్షాలు సిద్ధమైతున్న తరణంలో పదవి నుంచి వైదొలగిన ముఖ్యమంత్రి

**ఇంఫాల్ :** మణిపుర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసి తన రాజీనామా లేఖను సమర్పించారు. జాతుల మధ్య వైరంతో కొంతకాలంగా మణిపుర్ అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు ప్రభుత్వంపై అవిశ్వాసానికి సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే బీరెన్ సింగ్ పదవి నుంచి వైదొలగడం గమనార్హం. ఆదివారం

తరువాయి 2లో

# సంక్షేమ పథకాలకు కోడ్ అడ్డంకి

- అర్హుల ఎంపిక పూర్తి అయినా తప్పని ఎదురు చూపు
- కళ్యాణ లక్ష్మి చెక్కులూ నిలిపివేసిన అధికారులు
- నేడో, రేపో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్
- ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు



ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమ లులో ఉండడంతో సంక్షేమ పథకాలను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారుతోంది. ప్రభుత్వం జనవరి 26న గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ప్రారంభించి మొదట ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు మంజూరు చేసింది. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ వెలువడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఈ పథ కాల అమలుపై స్పష్టత కరు వైంది. ఎన్నికలు పూర్తయి కోడ్ ముగిసిన తర్వాతే ఈ పథకాలను మిగతా గ్రామాల్లో అమలు చేస్తారని ప్రచారం సాగుతోంది. ఎన్ని కల హామీల అమలులో భాగంగా ప్రభు త్వం ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,

తరువాయి 12లో




# నమీబియా విప్లవనేత శామ్ నుజోమా కన్నుమూత



**విన్డ్హోక్ :** నమీబియా విప్లవోద్యమ నాయకుడు, సామ్యవాద, మార్క్సిస్టు, లెనినిస్టు భావ జాలంతో నమీబియా స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపి దేశాన్ని పాలించిన, నమీబియా జాతిపిత శామ్ షఫిసునా నుజోమా కన్నుమూశారు. నమీబియా ప్రస్తుత దేశాధ్యక్షుడు నాంగోలో ముబుంబా ఆదివారంనాడు ఈ విషయం ప్రకటించారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆయనకు ఎన్నో అవార్డులు, గౌరవ పురస్కారాలు లభించాయి. లెనిన్ శాంతి బహుమతి, ఇందిరాగాంధీ శాంతిబహుమతి, హోచిమిన్ శాంతి బహుమతి లభించాయి. నమీబియా పార్లమెంటు ఆయనను ''నమీబియా జాతి పిత''గా తీర్మానించి పురస్కారాన్ని అందజేసింది.
ఒకగొప్ప విప్లవనేత, జాతిపిత మరణించారన్నారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆయన కన్నుమూశారు. గడచిన మూడువారాలుగా విన్డ్హోక్‌లోని ఆసుపత్రికలో చికిత్స పొందుతున్న నుజోమా ఈసారి మాత్రం కోలుకుని బయటకు రాలేకపోయారని ఆ దేశ అధ్యక్షుడు ముబుంబా పేర్కొన్నారు. ఆయన సంపూర్ణమైన జీవితాన్ని చవిచూశారని, దేశానికి దిశానిర్దేశం చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన వయసు 95 సంవత్సరాలు. నమీబియా స్వాతంత్ర్యంకోసం సుదీర్ఘపోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించి ఆ దేశాన్ని 15 సంవత్సరాలపాటు నడిపించి దిశానిర్దేశం చేసిన నాయకుడు శామ్ నుజోమా. 1990లో దక్షిణ ఆఫ్రికా నుండి నమీబియా స్వాతంత్ర్యం సంపాదించింది. ఈ స్వాతంత్ర్య సాధనకోసం 1960 ఏప్రిల్ 19న లో 'స్వాపో' (సౌత్ వెస్ట్ పీపుల్స్ ఆర్గనైజేషన్) సంస్థను స్థాపించి విముక్తి 40 సంవత్సరాలపాటు ఆయన విముక్తి ఉద్యమాన్ని నడిపించారు నుజోమా.
1929 మే 12వ తేదీన వాయువ్య నమీబియా ఒమిసతీ రీజియన్ ఎతుండా గ్రామంలో జన్మించిన నుజోమా బాల్యం నుండీ కుటుంబ బాధ్యతలు మోశారు. పశువులను మేపారు. మిషన్‌స్కూలు చదువు పూర్తిచేశారు. కోస్తాతీర పట్టణం వాల్విస్‌బేకు వెళ్ళారు. తర్వాత రాజధాని విన్డ్హోక్ చేరుకున్నారు. దక్షిణాఫ్రికా రైల్వేలో పనిచేశారు. తెల్లజాతీయులు పాటించే జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమంలో చేరి రాజకీయాలలో కొనసాగారు. దక్షిణాఫ్రికా నుండి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు మిత్రులతో కలిసి స్వాపో విప్లవ పోరాట సంస్థను స్థాపించారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఆఫ్ నమీబియా (పిఎల్ఎఎన్) ను స్థాపించిన నుజోమా 1966 నుండీ 1989 విరామం లేకుండా గెరిల్లా యుద్ధం కొనసాగించారు. ఒకవైపు గెరిల్లా యుద్ధం చేస్తూనే మరోవైపు ఓవంబోలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ (ఓపిఓ)ను స్థాపించి వలసవాద వ్యతిరేక రాజకీయాలలో కొనసాగారు. స్వతంత్ర నమీబియా ఆవశ్యకతను ప్రపంచం దృష్టికి తెచ్చారు. 1960లో ఒకసారి ఆయన అరెస్టయినప్పుడు తప్పించుకుని టాంజానియా పారిపోయి ఆ దేశంలో జావివి వక్ష,వలసవాద వ్యతిరేక నాయకుడు జూలియస్ నైరేరీతో సమావేశమయ్యారు. ఆయనతో ఆదానప్రదానాలు సాగించారు. స్వాతంత్ర్యం వచ్చాక 1990 మార్చి 21న జరిగిన ఎన్నికల్లో స్వాపో సంస్థ భారీ మెజారిటీతో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అలా 1990 నుండి 2005 వరకూ దేశాధ్యక్ష పదవిలో కొనసాగారు. తర్వాత పదవీ విరమణ చేశారు. ''వేర్ అదర్స్ వేవర్డ్'' శీర్షికతో తన జీవిత చరిత్రను గ్రంథస్థం చేశారు. ఆయన సంపూర్ణ జీవిత చరిత్ర మనకు వెబ్‌సైటులో లభిస్తుంది. ఆయన మృతికి పలువురు నాయకులు సంతాపాలు తెలియజేశారు.

# నెట్జారిమ్ నుండి ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణ



**నెట్జారిమ్ :** గాజాను ఉత్తర–దక్షిణ ప్రాంతాలుగా విభజించే కీలక ప్రాంతం నెట్జారిమ్ కారిడార్ నుండి ఇజ్రాయెల్ సైన్యాలు వైదొలగాయి. సైన్యం నెట్జారిమ్ నుండి వైదొలగే ప్రక్రియ పూర్తికావడంతో ఉత్తరగాజాలోకి వందలమంది పాలస్తీనియన్లు కార్లు, జంతు వాహనాలపై కుటుంబ సామాగ్రితో తరలివెళ్ళడం ప్రారంభించారు. జనవరి 19వ తేదీ నుండి ఇజ్రాయెల్ – పాలస్తీనా మధ్య అమలులోకి వచ్చిన ఒప్పందం ప్రకారం నెట్జారిమ్ నుండి ఇజ్రాయెల్ సైన్యాలు వైదొలగుతున్నాయి. తొలుత పశ్చిమ కారిడార్ నుండి ఇజ్రాయెల్ సైన్యాలు వైదొలగాయి. ఈ ఒప్పందం ప్రకారం ఇప్పటివరకూ హమాస్ ఉగ్రవాద సంస్థ 21 మంది బందీలను ఇజ్రాయెల్‌కు స్వాధీనం చేయగా, ఇజ్రాయెల్ కూడా తన వద్ద జైళ్ళల్లో జీవితఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్న 566 మంది పాలస్తీనియన్లను విడుదల చేసింది. ఈ ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్ ఆరు వారాలలో 2000 మంది ఖైదీలను విడుదల చేయాల్సి ఉండగా, హమాస్ కూడా మొత్తం 33 మంది బందీలను విడుదల చేయాల్సి ఉంది. 2023 అక్టోబరు 7వ తేదీన హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడిచేశారు. ఒక మ్యూజిక్ ఫెస్టివల్‌పై దాడిచేసి 1,200 మందిని హతమార్చారు. మరో 251 మందిని బందీలుగా తీసుకుపోయారు. ఈ బందీలను అన్వేషించి విడుదల చేసే నెపంతో ఇజ్రాయెల్ సైన్యం గాజాను ధ్వంసం చేసింది. ఈ యుద్ధం ఆరంభంలో 7,00,000 మంది ప్రజలు ఉత్తర గాజా నుండి దక్షిణగాజాకు పారిపోయారు. ఈ యుద్ధంలో 61,709 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఐతే హమాస్ అపహరించిన బందీలలో 79 మంది బందీల లెక్క తేలడంలేదు. ఇంకా 39 మంది బందీలు మాత్రమే సజీవులుగా ఉన్నారని భావిస్తున్నారు. మొదటి విడత కాల్పుల విరమణ ఒప్పందం మార్చి 2వ తేదీతో ముగుస్తుంది. తదుపరి ఒప్పందం పొడిగించేందుకు ఇప్పటినుండే చర్చలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా గాజాలో మానవతా సహాయం చేసేందుకు గతనెల 19 నుండి ఇప్పటివరకూ 10 వేల ట్రక్కులలో ఆహారం, ఆయిలు, ఇతర వస్తువులు సరఫరా అయ్యాయి. అదేవిధంగా గాజాలో 2,00,000 లక్షల టెంట్లు, 60,000 తాత్కాలిక షెల్టర్లు ప్రజలు నివాసం ఉండటానికి అవసరమవుతాయి.






## చైనాలో విరిగిపడిన కొండచరియలు

### 30 మందిపైగా సజీవ సమాధి

సియాచున్ దక్షిణ చైనా సియాచున్ ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో 30 మంది సజీవ సమాధి అయ్యారు. ఇటీవలికాలంలో సియాచున్ ప్రాంతంలో ఆగకుండా కురిసిన భారీ వర్షాలు, వరదలకారణంగా కొండచరియలు బాగా నానిపోయి, ఈ చరియలు ఇప్పుడు ఆకస్మికంగా విరిగిపడ్డాయని, మృతులసంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందనీ ఆదివారం ఉదయం జరిగిన పత్రికాగోష్ఠిలోఅధికారులు చెప్పారు. కొండచరియల నుండి విరిగిపడిన బురదమట్టి, రాళ్ళు సుమారు 1.2 కిలోమీటర్ల మేరకు ఆవరించుకుని ఉంది. పది నుండి 20 మీటర్ల మందాన ఈ బురద పేరుకుపోయింది. దీని అడుగున మృతుల దేహాలు ఉన్నాయి. జున్‌లియన్ కౌంటీలోని జిన్‌పింగ్ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. సుమారు 1,00,000 క్యూబిక్ మీటర్ల మేరకు బురద బండరాళ్ళతో కూడిన మట్టి కొండలపైనుండి పడిందని చెప్పారు. ఈ ప్రాంతంలో పూర్తిస్థాయిలో సహాయ చర్యలు చేస్తున్నామని అధికారులు చెప్పారు. ఈ ఘటనలో గాయపడిన ఇద్దరిని విజయవంతంగా బయటకు తీసి ఆసుపత్రికి తరలించామనీ, వారు సజీవంగానే ఉన్నారనీ చెప్పారు. సజీవసమాధైన గ్రామస్థులకోసం అన్వేషణ జరుగుతోంది. తదుపరి ఈ ప్రమాదం విస్తరించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనీ, బాధితులకు తగిన చికిత్స అందించాలనీ దేశాధ్యక్షుడు జీ జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి భారీ ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలనీ, ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన అన్ని విభాగాలవారు ఆ ప్రాంతానికి వెళ్ళి తక్షణం నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## కొసావో పార్లమెంటుకు కీలక పోలింగ్ పూర్తి



ప్రిస్టినా ఆగ్నేయ ఐరోపాదేశం కొసావో పార్లమెంటుకు ఆదివారంనాడు కీలకమైన ఎన్నికలు జరిగాయి. దేశంలో మొత్తం 20 లక్షలమంది ఓటర్లు ఉన్నారు. 2008లో సెర్బియా నుండి స్వాతంత్ర్యం పొందిన కొసా వో పార్లమెంటులో 120 సీట్లు ఉన్నాయి. నాలుగు సంవత్సరాలపాటు అధికారంలో కొనసాగే కొత్తపార్లమెంటుకు ప్రస్తుత ప్రధానమంత్రి అల్బిన్ కుర్తి రెండోసారి గెలిచేందుకు ఉవ్విళ్ళూరుతూ ఉండటంతో ఈసారి ఎన్నికలు ఆయనకు అత్యంత కీలకంగా మారాయి. డెమోక్రటిక్‌పార్టీ ఆఫ్ కొసావో (పిడికె) తరపున బెద్రిహమ్జా అధికార వెటెవెండోస్‌జె పార్టీ నాయకుడు ఆల్బిన్ కుర్తీని సవాలు చేస్తున్నారు. డెమోక్రటిక్ లీగ్ ఆఫ్ కొసావో (ఎడికె) నాయకుడు లుమిర్ అబ్ధిఖ్సుకు, ఫ్యూచర్ ఆఫ్ కొసావో అలయెన్స్ (ఎఎకె) నాయకుడు రముష్ అలదినాజ్ కూడా ప్రధానమంత్రి పదవికి పోటీ చేశారు. 2008లో కొసావో స్వాతంత్ర్యం పొందినప్పటినుండీ ఆరు ప్రభుత్వాలు మారాయి. ఐదుగురు ప్రధానమంత్రులు దేశాన్ని పాలించారు. వీరిలో ఏ ఒక్కరూ పూర్తికాలం పదవిలో కొనసాగలేకపోయారు. ఒక్క ఆల్బిన్ కుర్తి మాత్రమే నాలుగు సంవత్సరాలు పదవీకాలాన్ని పూర్తిచేసి రెండోసారి కూడా ప్రధానమంత్రి పదవికి పోటీపడుతున్నారు.

# మేక్ యూరప్ గ్రేట్ ఎగైన్

### మాడ్రిడ్‌లో మితవాదుల భారీ ర్యాలీ




మాడ్రిడ్ 'మేక్ యూరప్ గ్రేట్ ఎగైన్' అనే నినాదంతో యూరప్‌లో మితవాదపార్టీలు భారీ ర్యాలీ నిర్వహించాయి. ''మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్'' అనే ట్రంప్ నినాదాన్ని అనుకరిస్తూ యూరప్‌లో మితవాద పార్టీలు ఈ ర్యాలీ నిర్వహించాయి. వేలాదిమంది ర్యాలీలో పాల్గొన్నారు. స్పెయిన్ ప్రభుత్వ అధికార పార్టీ ఓక్స్ ఈ ర్యాలీకి ఆతిథ్యం ఇచ్చింది. నెదర్లాండ్స్‌కు చెందిన గ్రేట్ వైల్డర్స్ ఇటలీ లీగ్ పార్టీ హంగేరీ విక్టర్ ఆర్బన్ పార్టీ ఈ ర్యాలీ నిర్వహణలో కీలకపాత్ర పోషించాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధికారం చేబట్టిన తరువాత యూరప్ ప్రపంచం అభద్రతకు గురవుతోంది. టారిఫ్‌ల భయం కూడా వెంటాడుతోంది. ఆర్థిక వ్యవస్థ ట్రంప్ వల్ల సమస్యల్లో పడే ప్రమాదం వస్తోంది. గ్రీన్‌ల్యాండ్‌ను తన అధీనంలోకి తీసుకుంటానని ట్రంప్ బెదిరిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూరప్‌లో అధికారంలో ఉన్న మితవాద ప్రభుత్వాలన్నీ ఏకమై ఈ ర్యాలీ నిర్వహించాయి. పచ్చిమితవాద యూరప్ దేశభక్తపార్టీలనీ ఈ ర్యాలీ ద్వారా తిరిగి ఏకమయ్యాయి. ''నిన్నటివరకూ మనం వినేవాళ్ళలాగానే మిగిలాం, కానీ ఈరోజు మనం ప్రధాన స్రవంతిలోకి వచ్చాం, భవిష్యత్తు మనది'' అని హంగేరీ ప్రధాన మంత్రి విక్టర్ ఓర్బాన్ ఈ ర్యాలీలో ప్రకటించారు. 8,15 శతాబ్దాలమధ్యకాలంలో ముస్లిం రాజుల నుండి లైబీరియన్ ద్వీపకల్పాన్ని స్వాధీనం చేసుకునేందుకు క్రైస్తవ చక్రవర్తులు చేసిన సాంస్కృతిక, సైనిక ప్రచారం తరహాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు, తమకు మధ్య ముఖ్యంగా వలసవాదులను తరిమికొట్టే విషయంలో ఏకాభిప్రాయాలు ఉన్నాయని, యూరప్‌ను తిరిగి గొప్పగా తీర్చిదిద్దేందుకు ఆయన తమకు దిశానిర్దేశం చేశారనీ ఓర్బాన్ అన్నారు. గత ఏడాది యూరోపియన్ యూనియన్ పార్లమెంటులో ఉన్న మొత్తం 720 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో 86 స్థానాలను వివిధ యూరప్ దేశాలకు చెందిన మితవాద దేశభక్తులు గెలుచుకున్నారు. ఐతే జార్జ్ మెలొనీ నాయకత్వానగల మితవాద బ్రదర్స్ ఆఫ్ ఇటలీ, లీపెన్ పార్టీ ప్రతినిధులుగానీ ఈ ర్యాలీలో పాల్గొనలేదు.

## వర్సిటీల్లో ఆర్ఎస్ఎస్ భావజాలం

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు ఉన్నత విద్య అందకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. యుజిసి మార్గదర్శకాలను ఉప సంహరించుకోవాలని, ఇందుకు అన్ని విద్యార్థి సంఘాలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని వారు పిలుపునిచ్చారు. ''యుజిసి ముసాయిదా నిబంధనలు 2025 విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిపై దాడి'' అనే అంశంపైన ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్,బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో ఆదివారం రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి సభాధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.కాశీం, అతిథులుగా ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఎఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.ఎ స్టాలిన్ హాజరయ్యారు.

**బిజెపేతర సిఎంలతో రేవంత్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించాలి: ప్రొఫెసర్ ఖాశీం**

ప్రొఫెసర్ ఖాశీం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బిజెపేతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులతో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో సమావేశాన్ని నిర్వహించి, యుజిసి నిబంధనలను ఉపసంహరించాలని తీర్మానం చేయాలని, ఆ తీర్మాన పత్రాన్ని సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులందరూ ప్రధాని మోదీని కలిసి ఇవ్వాలని సూచించారు. యుజిసి నిబంధనలకు వ్యతిరేకంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో కలిసి భారీ ధర్నా నిర్వహించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఇప్పటికీ విశ్వవిద్యాలయాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని, పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ విశ్వవిద్యాలయాల్లో బిజెపి పట్టుసాధించలేకపోయిందని, అందుకే ఆర్ఎస్ఎస్ బావజాలాన్ని దృష్టిలో పెట్టుకుని యుజిసి నిబంధనలను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. సంఘ్ పరివార్ ఆలోచనలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలను నడిపంచాలని బిజెపి ప్రయత్నిస్తోందన్నారు.

**ఢిల్లీ కేంద్రంగానే పాఠ్యాంశాలు..అడ్మీషన్లు..నియామకాలు: ప్రొఫెసర్ హరగోపాల్**

అంతకుముందు ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ దేశంలో అందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో లేకుండా, అసమానతల నేపథ్యంలో ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు తరహా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో ఎలా రాణిస్తారని ప్రశ్నించారు. ఇదే విషయమై ఇటీవల తమిళనాడులో 95 శాతం మార్కులను సాధించిన ఒక వైద్య విద్యార్థిని నీట్‌లో ఉత్తీర్ణత సాధించపోవడంతో ఆత్మహత్య చేసుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ బావజాలం ఆధారంగానే కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యాయులను నియమిస్తున్నారని ఆరోపించారు. కొత్త నిబంధనలు అమలులోనికి వస్తే ఇక పాఠ్యాంశాలు, అడ్మీషన్లు, నియామకాలను కూడా ఢిల్లీ నుంచే కొనసాగుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**ఐక్య ఉద్యమాలతో మతోన్మాద శక్తుల మెడలు వంచాలి: తక్కలపల్లి శ్రీనివాస రావు**

తక్కలపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ వామపక్ష, దళిత,బహుజన అన్ని విద్యార్థి సంఘాలు ఐక్యంగా ఉద్యమించి మతోన్మాద శక్తుల మెడలను వంచాలని పిలుపునిచ్చారు. గతంలో ప్రభుత్వాలను పడగొట్టిన చరిత్ర విద్యార్థి పోరాటాలకు ఉన్నది తెలిపారు. అన్ని రాష్ట్రాలను తమ గుప్పిట్లో పెట్టుకునేందుకే రాష్ట్రాలపైన ఇడి,సిబిఐ, ఐటి దాడులతో దండయాత్ర చేస్తోందని విమర్శించారు. ప్రశ్నించేవారు ఎవ్వరూ లేకుండా దేశ వ్యాప్తంగా ఒక బిజెపి మాత్రమే ఉండేలా దాడులు పాల్పడుతోందన్నారు. ఆర్ఎస్ఎస్ బావజాలం కలిగిన వారికే పదవులు, పలు పోస్టులలో నియమిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్‌లో సంస్కృత భాష మాత్రమే నేర్చుకోవాలని, మహిళలకు ఇళ్లు, వంటింటికి సంబంధించిన ప్రత్యేక కోర్సులను ప్రవేశపెడుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఎఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ పాండ, జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.ఎ స్టాలిన్ మాట్లాడుతూ ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రం ఒకొక్కటిగా తన అధీనంలోకి తీసుకుంటూ రాష్ట్రాలపై తన విధానాలను బలవంతంగా రుద్దుతోందని దుయ్యబట్టారు. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు కార్పొరేట్ శక్తుల లాభదయాక, హిందుత్వ ప్రచార సాధనంగా మారకుండా విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సులో ఎఐఎస్ఎఫ్ జాతీయ ఆఫీస్ బేరర్స్ సంఘమిత్ర జెనా, కె. శివారెడ్డి, కబీర్, హమీమ్ హంజా,ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయ సారథి రెడ్డి, ఒయు రిటైర్డ్ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లెష్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటికాల రామకృష్ణ, బానోత్ రాఘురాం, గ్యార క్రాంతి, బరిగల వెంకటేష్, రాజు, రహమాన్, నాగజ్యోతి, రాష్ట్ర నాయకులు చైతన్య, వంశీ వర్ధన్ రెడ్డి, మచ్చ రమేష్, అన్వర్, పవన్, హరీష్, సంతోష్, శరత్, జనార్దన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. కాగా యుజిసి నిబంధనలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సంఘమిత్ర జెనా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సదస్సు ఆమోదించింది.

## నెత్తుటేర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆయన చెప్పారు. 'ఇప్పటివరకు 31 మంది నక్సలైట్ల మృతదేహాలను ఎన్‌కౌంటర్ స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, ఎకె47, ఇన్సాస్, ఎస్ఆల్ఆర్, .303 రైఫిల్స్, బారెల్ గ్రెనేడ్ లాంచర్లు (బిజిఎల్), పేలుడు పదార్థాలు వంటి భారీ ఆయుధాలను కూడా సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు' అని అధికారి తెలిపారు. రాష్ట్ర డిఆర్‌జి చెందిన ఒకరు, ఎస్‌టిఎఫ్‌కు చెందిన మరొకరు ఈ కాల్పుల్లో మరణించగా, మరో ఇద్దరు గాయపడ్డారని ఆయన చెప్పారు. గాయపడిన ఇద్దరు జవాన్లు ప్రమాదం నుంచి బయటపడినట్లు సమాచారం. వారిని మెరుగైన వైద్య కేంద్రానికి హెలికాప్టర్ ద్వారా చికిత్స కోసం తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఘటనా స్థలానికి అదనపు బలగాలను తరలించామని, ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా నాయకత్వంలో మార్చి 2026 నాటికి రాష్ట్రం నక్సలిజం నుండి విముక్తి పొందుతుందని సిఎం సాయి అన్నారు. ఈ దిశలో భద్రతా దళాలు నిరంతరం విజయం సాధిస్తూ లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నాయి. దేశం, రాష్ట్రం నుండి 'క్యాన్సర్' లాంటి నక్సలిజం అంతం కావడం ఖాయం అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. 'మన సైనికుల త్యాగం వృధా కాదు. మరణించిన వారి ఆత్మలు శాంతించాలని, మృతుల కుటుంబాలకు బలాన్ని అందించాలని, గాయపడిన జవాన్లు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను' అని సాయి అన్నారు. భద్రతా దళాలను ప్రశంసిస్తూ, డిప్యూటీ సిఎం విజయ్ శర్మ మాట్లాడుతూ, బీజాపూర్‌లోని జాతీయ ఉద్యానవనం ప్రాంతాన్ని నక్సలైట్లకు సురక్షిత స్వర్గధామంగా పరిగణించారని, అక్కడ 650 మందికి పైగా భద్రతా సిబ్బంది వివిధ వైపుల నుండి ప్రవేశించి 31 మంది నక్సలైట్లను వారి గుహలో హతమార్చారని అన్నారు. మరణించిన నక్సలైట్లందరూ యూనిఫాం ధరించి ఉన్నారని, వారి నుండి ఆటోమేటెడ్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని ఆయన విలేకరులతో అన్నారు. ఇద్దరు జవాన్లు ఆపరేషన్‌లో అమరులయ్యారన్నారు. విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని, గాయపడిన ఇద్దరు జవాన్లను (రాయ్‌పూర్‌కు) విమానంలో తరలించారని ఆయన చెప్పారు. నక్సలిజాన్ని అంతం చేయడానికి మార్చి 2026 గడువు గురించి అడిగినప్పుడు, శర్మ మాట్లాడుతూ, 'కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సిఎం సాయి మార్గదర్శకత్వంలో, లక్ష్యం సాధించబడుతుంది' అని అన్నారు. 'బస్తర్ అభివృద్ధి మార్గంలో నక్సలైట్లు వేసిన ఐఇడిలు (ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్) తొలగింస్తామని, పాఠశాలలు, ఆసుపత్రులు, నీరు, రోడ్లు, అంగన్‌వాడీలు (ప్రభుత్వం నిర్వహించే మహిళలు మరియు పిల్లల సంరక్షణ కేంద్రాలు), మొబైల్ టవర్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు మొత్తం ప్రాంతానికి చేరేలా పూర్తి నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు రాష్ట్రంలో హతమైన 81 మంది నక్సలైట్లలో, బీజాపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో 65 మంది మరణించారు. గత సంవత్సరం, ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ప్రత్యేక ఎన్‌కౌంటర్లలో 219 మంది నక్సలైట్లను భద్రతా దళాలు మట్టుబెట్టాయని పోలీసులు తెలిపారు. గత సంవత్సరం అక్టోబర్ 4న, బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్–దంతేవాడ అంతర్‌జిల్లా సరిహద్దులోని అభుజ్‌మాద్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ తరువాత 38 మంది నక్సలైట్లు మరణించారు.

## రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం ఢిల్లీకి వెళ్లిన బీరెన్ సింగ్ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలతో సమావేశమయ్యారు. అనంతరం మణిపూర్ వెళ్లిపోయిన ఆయన.. సాయంత్రం గవర్నర్‌ను కలిసి రాజీనామా లేఖను అందించారు. ఈయన వెంట పలువురు బిజెపి నాయకులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు రాష్ట్రానికి సేవ చేయడం గౌరవంగా భావిస్తున్నానని బీరెన్ సింగ్ తన లేఖలో పేర్కొన్నారు. మణిపూర్ ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం సమయానుకూలంగా చర్యలు, జోక్యం, అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టుల అమలుకు చాలా కృతజ్ఞుడను' అని గవర్నర్‌కు రాసిన లేఖలో సింగ్ పేర్కొన్నారు. సరిహద్దు చొరబాట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ వలసదారుల బహిష్కరణకు, మాదకద్రవ్యాలు, నార్కో ఉగ్రవాదంపై పోరాటానికి విధానాన్ని రూపొందించాలని ఆయన కేంద్రాన్ని అభ్యర్థించారు. బయోమెట్రిక్‌ను కఠినంగా కాలపరిమితితో, వేగవంతమైన సరిహద్దుతో అమలు చేస్తూ స్వేచ్ఛా ఉద్యమ పాలన కఠినమైన, ఫూల్‌ప్రూఫ్ సవరించిన యంత్రాంగాన్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

**సొంత పార్టీ నుంచే విమర్శలు..**

జాతుల మధ్య వైరంతో దాదాపు రెండేళ్లుగా మణిపూర్ అట్టుడుకుతోంది. హింస కారణంగా ఇప్పటివరకు 250 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా. అయితే, అల్లర్లను అరికట్టడంలో బీరెన్ సింగ్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ విపక్షాలు సహా సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు ఎదురవుతున్నాయి. ఇదే సమయంలో హింసను ప్రేరేపించడం వెనక ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ హస్తం ఉందనే ఆరోపణలు రావడం, వీటికి సంబంధించి ఆడియోలు ఇటీవల లీక్ అయ్యాయి. ఈ అంశాన్ని కుకీ సంబంధిత సంస్థ సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. వీటికి సంబంధించి ఫోరెన్సిక్ నివేదిక అందించాలని ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.

## 'లడ్కీబహిన్' లబ్ధిదారుల్లో 5 లక్షల మంది అనర్హులు

**ముంబై:** మహారాష్ట్రలో అమలయ్యే ముఖ్యమంత్రి మాఝి లడ్కీ బహిన్ యోజన లబ్ధిదారుల సంఖ్య తగ్గింది. 2024 డిసెంబరులో ఉన్న 2.46 కోట్ల నుంచి 2.41 కోట్లకు పడిపోయింది. గతనెలలో ఐదు లక్షల మంది మహిళలను ఈ పథకానికి అనర్హులుగా గుర్తించారు. ఈ మేరకు మహిళా, శిశు సంక్షేమాధికారి ఆదివారం తెలిపారు. గతేడాది జులై నుంచి డిసెంబరు వరకు సంబంధిత మహిళల ఖాతాల్లో రూ.450 కోట్లు జమ అయినట్లు డబ్ల్యూసీడీ మంత్రి అదితీ తత్కారే తెలిపారు. అనర్హుల నుంచి డబ్బు తిరిగి తీసుకునే ఆలోచన లేదన్నారు. ఇకపై వారికి లబ్ధి చేకూరబోదని చెప్పారు. 'ఐదు లక్షల మందిని అనర్హులుగా గుర్తించాం. 1.5లక్షల మంది 65ఏళ్లకుపైబడిన వారున్నారు. 1.6లక్షల మందికి నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయి లేదా నమో శేట్కరి యోజన వంటి ప్రభుత్వ పథకాల నుంచి లబ్ధి పొందుతున్నారు. 2.3 లక్షల మంది సంయ్ గాంధీ నిరంధర్ స్కీము లబ్ధిదారులు. వీరంతా లడ్కీ బహిన్ యోజనకు అనర్హులు' అని ఓ అధికారి వెల్లడించారు. గతేడాది జులై ఈ పథకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

## దక్షిణాది ఏకమవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

మాతృభూమి' ఆధ్వర్యంలో ఆదివారం 'మాతృభూమి ఇంటర్‌నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సు జరిగింది. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్.. విజన్ 2050 దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పని చేయాలనే' అంశంపైన సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే, దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాదిని కేంద్రం శిక్షిస్తున్నాదా? అని ప్రశ్నించారు.'తెలంగాణ రైజింగ్' అనేది ఒక నినాదం మాత్రమే కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు తాము పలు కార్యక్రమాలు చేపడుతున్నామని,దేశంలోని ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి ముఖ్య నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలని అనుకుంటున్నామన్నారు. 30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండబోతుందని, ప్రపంచంలోని ఇతర నగరాలతో పోల్చుకుంటే ఫ్యూచర్ సిటీ సరైన ప్రణాళిక, జోన్లు ఉన్న నగరంగా ఉండబోతుందని, అలాగే ఇదొక మొట్టమొదటి నెట్‌జీరో సిటీగా ఉండనుందని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, అందుకే తాము డ్రై పోర్ట్ నిర్మించనున్నామని, దీనిని ఆంధ్రప్రదేశ్‌లోని సి పోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా అనుసంధానం చేస్తామన్నారు. తమ ప్రభుత్వం ఇటీవల ఎనర్జీ పాలసీని విడుదల చేసిందని, ఇవిలపై ఉన్న అన్ని పన్నులను తొలగించామని,ఇవిల అమ్మకాల్లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం తొలి స్థానంలో ఉన్నదన్నారు. రాష్ట్రంలోని 3 వేల ఆర్‌టిసి బస్సులను దశలవారీగా ఇవిలుగా మార్చనున్నామన్నారు.

**బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో రూ.25వేల కోట్ల పెట్టుబడులను సాధించలేదు**

బిఆర్ఎస్ తన పదేళ్ల కాలంలో రూ. 25వేల కోట్ల పెట్టుబడులను కూడా సాధించలేకపోయిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తెలంగాణ రాష్ట్రం కోసం చేసింది ఏమీ లేదని, ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప, వాటిని నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తమ ప్రభుత్వం రూ.1,82,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించామని వివరించారు.

**విద్యా, నైపుణ్యాలకు ప్రథమ ప్రాధాన్యాత:**

విద్యా, నైపుణ్యాలు తన ప్రథమ ప్రాధాన్యాతలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అన్ని గురుకులాల్లో మెస్,కాస్మోటిక్ ఛార్జీలను రెట్టింపు చేశామని, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా, భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలను చెల్లిస్తున్నామని, పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సుప్రయాణం, రూ.500లకు గ్యాస్‌సిలిండర్ తదితర సంక్షేమ పథకాలను సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇప్పటి వరకు 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేసినట్టు తెలిపారు.

**'ఫిబ్రవరి 4న' తెలంగాణ సామాజిక దినోత్సవం**

సమగ్ర కుల సర్వే చేపట్టిన రాష్ట్రాలలో తొలి రాష్ట్రం తెలగాణ అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నివేదికను అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టామని, జనాభా దామాషా ప్రాతిపదికన తాము వనరులు సమకూర్చుతామన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేపట్టిందన్నారు. ప్రత్యేక శాసన సభ సమావేశాన్ని ఏర్పాటు చేసి, వర్గీకరణ అమలుకు తీర్మానం చేసిన నేపథ్యంలో ఇక నుంచి 'ఫిబ్రవరి 4వ తేదీ'ని 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తామని సిఎం వెల్లడించారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు.

**హర్యానాలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే ఢిల్లీలో కేజ్రీవాల్‌కు ప్రతికూలమైంది...**

హర్యానాలో కేజ్రీవాల్ కాంగ్రెస్‌ను దెబ్బతీశారని, ఢిల్లీలో అది ఆయనకు ప్రతికూలమైందని, అంతిమంగా బిజెపి లాభపడిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభనకు సంబంధించిన విషయంలో అందరూ ఏకమవ్వడానికి ఇదే సరైన సమయమన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ఆధారంగానే కుటుంబ నియంత్రణను పాటించామని, కానీ జనాభా ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు అదనంగా నియోజకవర్గాలు రాకపోగా, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలను కోల్పోయే పరిస్థితి ఉంటుందని సిఎం తెలిపారు.నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీని కోరినట్టు తెలిపారు. జనాభా దామాషా ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజనను చేపడితే బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉంటాయని, తద్వారా దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన పని లేదని సిఎం తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని సిఎం అన్నారు.



# బిసిలను అణచివేసే దొంగ లెక్కలు అంగీకరించబోం

### కులగణన సర్వేపై తిరిగి సమీక్షించాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి బిసిల మేధోమథన సదస్సు డిమాండ్

**ప్రజాపక్షం/ ఖైరతాబాద్ :** బిసిలను అణచివేసే దొంగ గణాంకాలు అంగీకరించబోమని, కులగణన సర్వేపై తిరిగి సమీక్షించాలని బిసి మేధావులు, సామాజికవేత్తలు, సంఘాలు, అఖిలపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లకై అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఆదివారం హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని ఓ హోటల్‌లో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన బిసిల మేధోమథన సదస్సు జరిగింది. ఇందులో ముఖ్యఅతిథులుగా జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎంబిసి కార్పొరేషన్ మాజీ చైర్మన్ టి.శ్రీనివాస్, బిసి ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, వివిధ పార్టీలు, కుల సంఘాల నేతలు పాల్గొన్నారు. ఎంపి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిల కులగణన సర్వే తప్పుల తడక అని విమర్శించారు. రాష్ట్ర జనాభా 4కోట్లకుపైగా ఉంటే 3.50కోట్లు అని చూపడం ఏంటని ప్రశ్నించారు. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ బిసిల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని, అంకితభావాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అసెంబ్లీలో బిసి బిల్లుకు చట్టం చేసి, కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. అనంతరం 'సత్యతెలంగాణ' దినపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో బిసి సంఘం నేతలు మేకల రాములు, నీల వెంకటేశ్, నందగోపాల్, వేముల రామకృష్ణ, జిలపల్లి అంజి, పలువురు బిసి నేతలు పాల్గొన్నారు.




# న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

### ఐఎఎల్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో న్యాయవాదుల కోసం రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఇండియాన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఎఎల్) రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్ అమృతా ఎస్టేట్‌లోని ఐఎఎల్ రాష్ట్ర కార్యాలయంలో బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన ఐఎఎల్ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్ధన్, ఉదయ్ భాస్కర్, భీమనాథ్ శ్రీనివాస్, మల్లెపల్లి ఆదిరెడ్డి, కెవిఎల్, పి.రాములు, కడారు ప్రభాకర్‌రావు, లతీఫ్, గణేష్, బత్తిని రాము, మారగాని అనిత, ఉత్తమ్ కుమార్, సుభాష్, డి.జయశ్రీనివాస్, బరిగెల వెంకటేశ్, గుర్రం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం కోసం బడ్జెట్ నిధుల కేటాయింపు, హైకోర్టులో న్యాయమూర్తుల నియామకంలో న్యాయవాదుల కోటా ద్వారా భర్తీ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో జూనియర్ న్యాయవాదులకు ఉపకారవేతనాలు చెల్లించాలన్నారు. లైబ్రరీకి రుణాలు పెంచి కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులకు అడ్వకేట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలని, బార్ అసోసియేషన్స్‌కు రెండు సంవత్సరాల కాలపరిమితిని పెంచాలని, న్యాయవాదుల మీద దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తీర్మానిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల సమస్యలపై మార్చి, ఏప్రిల్ నెలలో రాష్ట్ర సదస్సు నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందని బొమ్మగాని ప్రభాకర్ తెలిపారు.

# హైదరాబాద్‌లో యథేచ్ఛగా డ్రగ్స్, గంజాయి

### ముగ్గురి అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం జరిపిన ఆకస్మిక దాడుల్లో మలక్‌పేటలో డ్రగ్స్, సికింద్రాబాద్ గంజాయి సరఫరా గుట్టు రట్టు అయ్యింది. ఇటు శాంతి భద్రతల పోలీసులు.. అటు నార్కొటిక్ యాంటీ బ్యూరోతో పాటు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు నిరంతరం దాడులు నిర్వహిస్తున్నా హైదరాబాద్‌కు మాత్రం డ్రగ్స్, గంజాయి సరఫరా ఆగడం లేదు. తాజాగా ఎక్సైజ్ పోలీలు మలక్‌పేట్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న యువకుడిని అరెస్టు చేశారు. అలాగే సికింద్రాబాద్‌లో కారులో తరలిస్తున్న 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. ఎస్‌టిఎఫ్ ఎస్ఐ బాలరాజు కథనం మేరకు డ్రగ్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మూసారాంబాగ్ ప్రాంతంలో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ బి టీం సభ్యులు దాడులు నిర్వహించి ఒక వ్యక్తిని పట్టుకున్నారు. పాతబస్తీకి చెందిన సయ్యద్ అబ్దుల్ రెహమాన్ కొంతకాలంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. ఈ క్రమంలోనే మలక్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో మూసారాంబాగ్‌లో తన బైక్‌తో వచ్చిన అబ్దుల్ రెహమాన్ డ్రగ్స్‌ను విక్రయిస్తుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్‌టిఎఫ్ ఎస్ఐ బాలరాజు చాకచక్యంగా అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.లక్ష విలువైన 9.28 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను



స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పాటు ఒక బైకు సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్న రెహమాన్‌ను అరెస్ట్ చేశారు.

**పది కిలోల గంజాయి పట్టివేత..** హెచ్‌ఎంటి కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సికింద్రాబాద్‌కు చెందిన ప్రవీణ్ వర్మ వచ్చే జీతం సరిపోక జల్సాలకు అలవాటుపడ్డాడు. జూమ్‌లో కారు బుక్ చేసి.. కార్ అద్దెకు తీసుకొని ఎఒబి ఆంధ్ర, ఒరిస్సా బార్డర్‌లోని అరకుకు కారులో వెళ్లి అక్కడి నుంచి డ్రైవర్లు తంగళ్ళ శేఖర్, పి.అనిల్ కుమార్‌ల సహాయంతో హైదరాబాద్‌కు గంజాయిని



తరలిస్తుంటాడు. ఈ క్రమంలోనే కారును అద్దెకు తీసుకున్న ప్రవీణ్ తన ఇద్దరు డ్రైవర్లతో అరుకు నుంచి 10 కిలోల గంజాయిని హైదరాబాద్‌కు ఆదివారం తరలించాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్‌టిఎఫ్ సిఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి సికింద్రాబాద్ పరిసరాల్లో కారును అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న 10 కిలోల గంజాయితో పాటు ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు గంజాయి రవాణా చేసిన ప్రవీణ్ కుమార్ పరారీలో ఉన్నట్లు అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి..

# ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి సిపిఐ మద్దతు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగింది. సమావేశానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, ఇటి.నర్సింహులు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డికి మద్దతు రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టభద్రులందరినీ కలిసి నరేందర్‌రెడ్డిని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపునకు హామీ ఇచ్చారు. సమావేశంలో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, నిర్మల్ జిల్లా కార్యదర్శి ఎస్.విలాస్ పాల్గొన్నారు.



# పంటలకు బోనస్ బోగస్‌గా మార్చింది

### * వరంగల్ డిక్లరేషన్ బుట్టదాఖలేనా ?

### మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పంటలకు బోనస్ అన్న మాటలను బోగస్ చేసిందని... సన్నవడ్లు అమ్ముకొని రెండు నెలలైనా బోనస్ డబ్బులు ఇవ్వటం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలో 432 కోట్ల బోనస్ బకాయి ఉందని..వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా పేరిట మోసం చేశారన్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ పేరిట అనేక హామీలు ఇచ్చారని అవన్నీ బుట్టదాఖలేనా అని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఆదివారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి యాదవరెడ్డితో కలసి మాట్లాడారు. రెండు లక్షల రుణమాఫీ అంతంత మాత్రమే పూర్తి చేశారని, రైతుభరోసా పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారన్నారు. రైతు పండించిన



అన్ని పంటకలకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తానని ప్రకటించి యూటర్న్ తీసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8.64.000 టన్నుల మెట్రిక్ టన్నుల ధాన్యానికి 432 కోట్ల రూపాయలు బోనస్ చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని, వరిధాన్యం కొనుగోళ్లు నిలిపివేసి 50 రోజులు గడుస్తున్నా ఇంతవరకు రైతుల ఖాతాలో జమచేయలేదన్నారు. వరంగల్ డిక్లరేషన్ అబద్దామా ? మీరిచ్చిన బాండ్‌పేపర్ బూటకమా ? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ రాష్ట్రనేతలు మనోహర్‌రావు, కడవేర్గు రాజనర్సు, గుండు భూపేశ్, సంపత్‌కుమార్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, సోమిరెడ్డి. గ్యాదరి రవీందర్, నాగరాజు రెడ్డి,సుందర్, సాయి ఈశ్వర్, పూజల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** అతి తక్కువ రుసుముతో వైద్య సేవలతోపాటు అన్ని రకాల వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (సిఆర్ ఫౌండేషన్) నడుపుతున్న సిఆర్ పోలీక్లినిక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కొండాపూర్‌లోని శిల్పా పార్క్ క్రికెట్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, శిల్పా పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు యమని నవీన్‌లు సంయుక్తంగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి ప్రసంగిస్తూ సిఆర్. పాలిక్లినిక్‌లో అతి తక్కువ రుసుముతో వైద్య సేవలు, అన్నిరకాల వైద్య పరీక్షలు అందింపబడుతున్నాయని, కావున ప్రజలు వీటిని సద్వినియోగపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం శిల్పా పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ సిఆర్. ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఇటువంటి కార్యక్రమాలకు తమవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సిఆర్ ఫౌండేషన్ పోలీక్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కె.రజిని, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.అరుణ, వైద్యులు డాక్టర్ బి.కేజియ, దంత వైద్యులు డాక్టర్ అజయ్, డాక్టర్ ప్రశాంతి, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి బృందం, హోమియోపతి డాక్టర్ గోపాలకృష్ణ, జిఎస్‌పిఎస్ గవర్నమెంట్ హోమియో మెడికల్ కాలేజీ నుండి డాక్టర్ సంయుక్త, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ స్నేహిత పాల్గొని సేవలందించారు. ఈ మెడికల్ క్యాంపు ద్వారా 176 మందికి ఉచితంగా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. సిఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కంభంపాటి అజయ్ కుమార్, కోశాధికారి వి.చెన్నకేశవరావు ఈ వైద్య శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి, క్యాంపు నిర్వహణకు సహకరించిన వైద్యులు, నర్సులకు, టెక్నీషియన్స్, వాలంటీర్స్, సిబ్బందికి సిఆర్ ఫౌండేషన్ పోలి క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ రజిని, సిఒఒ కంభంపాటి విజయలక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు.

# కనులపండువగా మహా కుంభాభిషేకం

### తుని పీఠాధిపతి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం ఘట్టం

### వేడుకల్లో పాల్గొన్న ముగ్గురు మంత్రులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో ఆదివారం కుంభాభిషేకం మహాఘట్టం ముగింపు వేడుకలు ఆద్యంతం కన్నుల పండువగా జరిగాయి. కుంభాభిషేకం మహోత్సవాల సందర్భంగా రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ హాజరై పాల్గొన్నారు. కాళేశ్వర ముక్తీశ్వర ప్రధాన ఆలయంతో పాటు ఆలయ రాజగోపురాలు, అనుబంధ ఆలయాలకు చెందిన మహా కుంభాభిషేకం మహోత్సవాలను సరిగ్గా 10:42 గంటలకు కుంభాభిషేకం ఘట్టాన్ని ఏకకాలంలో నిర్వహించగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ప్రధాన ఆలయం కుంభాభిషేకాన్ని తుని తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా మంగళ వాయిద్యాల నడుమ, భక్తుల శివనామస్మరణల మధ్య శిఖరం కలశాలకు ఘటాభిషేకం నిర్వహించి సంప్రోక్షణ కార్యక్రమాలు ఆచరించారు. కుంభాభిషేకం మహోత్సవంలో పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వెంట ముగ్గురు మంత్రులు, ఆలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పీఠాధిపతి మంత్రులకు, దేవాదాయ అధికారులకు మంగళ ఆశీస్సులు అందజేశారు. అంతకు ముందు కుంభాభిషకానికి హాజరైన మంత్రులకు ఆలయ అధికారులు రాజగోపురం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని యాగశాలలో పీఠాధిపతి నేతృత్వంలో కొనసాగిన మహా పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కొండా సురేఖ పాల్గొని పీఠాధిపతి ఆశీస్సులు తీసుకొని అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రాక కొంత మేర ఆలస్యమైంది. యాగశాలలో ఋత్వికుల వేద మంత్రోచ్ఛారణాలతో మహా పూర్ణాహుతి క్రతువు సుమారు మూడు గంటల పాటు వైభవోపేతంగా కొనసాగింది. మహా కుంభాభిషేకం మహోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాలతో పాటు సరిహద్దు మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ తదితర వివిధ ప్రాంతాల నుండి భారీ ఎత్తున భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి తరలి వచ్చారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కుంభాభిషేకం కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, దేవాదాయ రీజినల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణ రావు, ఆలయ ఈఓ శెనిగల మహేష్, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పల్లెలన్నీ నిర్వీర్యం

### మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

**ప్రజాపక్షం / పెద్దమందడి :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని, గ్రామాల అభివృద్ధి ధ్యేయంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని పలు గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఆయన స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్నీ నిర్వీర్యమైపోయాయని, గ్రామాల అభివృద్ధి పేరుతో అందినంత దోచుకున్నారే తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టలేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి రంగంలో గ్రామాలను అభివృద్ధిపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దమందడి మండలానికి సిఆర్ఆర్ నుంచి మంజురైన 13 కోట్ల 92 లక్షలకు సంబంధించిన పనులకు, సిఆర్ఆర్ ఎస్‌సిపి ద్వారా రెండు కోట్ల రూపాయలకు సంబంధించిన పనులకు, డిఎంఎఫ్‌టి ద్వారా మంజూరైన 9 లక్షల 50వేల నిధులకు సంబంధించిన పనులకు, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుంచి మంజూరైన 32 లక్షల నిధులకు సంబంధించిన పనులకు, ఎంఆర్ఆర్ నుంచి 78 లక్షల నిధలకు సంబంధించిన పనులకు, ఎస్‌డిఎఫ్‌కు సంబంధించిన 10 లక్షల నిధులకు సంబంధించిన పనులకు, ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధుల నుంచి 1 కోటి 50 లక్షలకు సంబంధించి పనుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# డ్రైవర్లకు సంక్షేమ బోర్డు

### తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు రాజుగౌడ్ డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో అసంఘటిత కార్మికులుగా ఉన్న లక్షలాదిమంది డ్రైవర్లకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు బైరగోని రాజుగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా కొంతం మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా బి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పొడుగు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులుగా జి.అనిల్, డి.పవన్, కోశాధికారిగా జె.కుమార్, సలహాదారులుగా వంగ కృష్ణకర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా నరసింహ, పి.మహేందర్, సిహెచ్. రమేష్, ఎన్.ఎం.మహేష్, వై.వీరన్నలు రాష్ట్ర సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అయన వెల్లడించారు. ఈ సందర్భంగా బైరగోని రాజు గౌడ్ మాట్లాడుతూ డ్రైవర్ లైసెన్స్‌పై ఉన్న ప్రమాద బీమా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి, సాధారణ మరణం పొందితే కూడా వర్తింప జేయాలని కోరారు. కుల, మత బేధంలేకుండా అర్హులైన ప్రతియొక్క డ్రైవర్‌కు సబ్సిడీ వాహనాలు ప్రభుత్వం అందించాలని అన్నారు. ప్రతి డ్రైవర్లకు డబల్ బెడ్‌రూమ్ ఇళ్ళు కేటాయించాలని బైరగోని రాజుగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.



# 40 రోజుల్లో 80 మంది మావోయిస్టులు హతం

### పట్టణాలపై పోలీసుల దృష్టి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గతంలో ఎన్నడూలేని విధంగా మావోయిస్టు పార్టీకి వరుసగా దెబ్బ మీద దెబ్బలు తగులుతున్నాయి. కొత్త ఏడాది ప్రారంభం నుంచి నేటి వరకు సుమారు 40 రోజుల్లో 80 మంది మావోయిస్టులు మృత్యువాతపడ్డారు. 2026 మార్చి 31వ తేది నాటికి దేశంలో మావోయిస్టుల నిర్మూలన చేసేందుకు కేంద్ర హోంశాఖ తలపెట్టిన ప్రత్యేక ఆపరేషన్ (ఆపరేషన్ కగార్)లో భాగంగా మావోయిస్టు అడ్డాలపై పోలీసు బలగాలు విరుచుకుపడుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిజాపూర్‌నారాయణపూర్ సరిహద్దుల్లో గల గ్రీన్ పార్క్ అడవుల్లో 100 మంది మావోయిస్టులు సమావేశమయ్యారని తెలుసుకున్న సిఆర్‌పిఎఫ్, బస్టర్ ఫైటర్స్, డిఆర్‌జి, సిఆర్‌పిఎస్, సి 90 బలగాలు ముక్కుమ్మడిగా దాడులకు తెగబడ్డాయి. ఈ దాడిలో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. దీంతో ఈ ఏడాదిలో 80 మంది మృతి చెందినట్లయింది. ఈ విషయాన్ని స్వయంగా మావోయిస్టుల నిర్మూలన



కోసం ప్రత్యేకంగా నియమితులైన డిఐజి సుందర్‌రాజ్ పట్వా ధృవీకరించారు. ముఖ్యంగా 2025 ప్రారంభం నుంచి పోలీసులు వరుసగా కూంబింగ్‌లు నిర్వహిస్తున్నారు. జనవరి 5వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు, అదే నెల 12న జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు, ఇక జనవరి 16న జరిగిన ఎన్‌కౌంటర్లో 12మంది మావోయిస్టులు, జనవరి 21న జరిగిన ఎదురుకాల్పుల్లో 16 మంది, జనవరి 29న జరిగిన ఎన్‌కౌంటర్లో ఇద్దరు, ఫిబ్రవరి 2న జరిగిన ఎన్‌కౌంటర్లో 12మంది మావోయిస్టులు మృతిచెందగా.. తాజాగా ఆదివారం జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఈ ఎన్‌కౌంటర్ కలిపి, ఈ ఏడాదిలో ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 61 మంది మావోయిస్టులు మృతిచెందారని గణాంకాలు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఏడు జిల్లాలని కలుపుతూ చుట్టూ సెలయేర్లు, పెద్ద పెద్ద గుట్టలు, దట్టమైన అడవులు ఉన్నాయి. సుక్మా, దంతేవాడ, నారాయణపూర్, కాంకేర్, బస్తర్ జిల్లాల ప్రాంతాల్లో అబుజ్ మడ్ కొంత భాగం ఉంటే.. మరి కొంత భాగం దండకారణ్యంలో ఉంది. ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర ప్రాంతాల్లోని దండకారణ్యంలో ఉన్న మావోయిస్టులకు ఈ అటవీ ప్రాంతాలు కీలక స్థావరాలు. దేశవ్యాప్తంగా ఉన్న మావోయిస్టు నాయకత్వం అంతా కూడా ఇక్కడే ఉంటుంది.. అందుకే ఈ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్న పోలీసులు ఏరివేత మొదలెట్టారు.అయితే ఆదివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య 31గా తేలగా ఈ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.



### రహదారులపై రాత్రివేళల్లో తనిఖీలు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్ర హోంశాఖ తలపెట్టిన ఆపరేషన్ కగార్ తీవ్ర రూపం దాల్చడంతో అడవుల్లో తలదాచుకుంటున్న మావోయిస్టులు పట్టణాలకు తరలి వెళ్లే ప్రమాదం ఉందని పోలీసులు ఉన్నతాధికారులకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఆయా రాష్ట్రాలలోని ముఖ్య పట్టణాలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు పట్టణాలపై పోలీసులు నిఘా పెంచడంతో పాటు రాత్రి వేళ్లలో జిల్లా, జాతీయ రహదారులపై తనిఖీలు ముమ్మరం చేశారు.

# సాహితీ విహారి

# సామాన్యుడి హృదయస్పందన 'బ్రెచ్'





జర్మనీకి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి బెర్టోల్ట్ బ్రెచ్ (పూర్తిపేరు యూజెన్ బెర్తోల్డ్ ఫ్రెడరిక్ బ్రెచ్) ప్రతి అక్షరం సామాన్యుడి హృదయస్పందనను వినిపిస్తుంది. 1898 ఫిబ్రవరి 10వ తేదీన జన్మించిన బ్రెచ్ ఒక థియేటర్ ప్రాక్టీషనర్. నాటక రచయిత. కవి. దర్శకుడు. మార్క్సిజం పట్ల ఆకర్షితుడయ్యాడు కాబట్టే నిశ్శబ్ద అరుపులు వినగలిగాడు. నిద్రలేని రాత్రిళ్లను ఊహించగలిగాడు. నీడలు కూడా కనిపించని చిమ్మచీకట్లలో వెలుగును చూసేందుకు, భవిష్యత్తును చూపేందుకు పరితపించాడు. బ్రెచ్ రచయితగా, నాటకకర్తగా ఎదిగే కాలంలో, జర్మనీ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా సామ్రాజ్యవాద పదఘట్టాల కింద నలిగిపోయే జీవితాలే.. మోసపోతున్న హృదయాలే.. రక్షించాల్సిన చేతులే ఆశల కంఠం నులిమి ప్రాణం తీస్తుంటే, భయంతో వణికిపోయే ప్రజలే.. ఎక్కడ చూసినా హింస... దోపిడీ.. అణచివేత.. అకృత్యాలు.. అరాచకాలు. ఈ సామాజిక ముఖచిత్రం బ్రెచ్‌ను కదిలించింది. సామాన్యుడు ఎదుర్కొంటున్న సమస్యలను తనవిగా చేసుకొని అతను రచనలు కొనసాగించాడు. ఆ రచనలకు దృశ్య రూపాన్ని కూడా ఇస్తూ, నాటక ప్రదర్శనలు కొనసాగించాడు. వీమర్ రిపబ్లిక్ సమయంలో, టీనేజర్ బ్రెచ్ నాటక రచయితగా మ్యూనిచ్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు. 1924లో బెర్లిన్ చేరాడు. ఎలిసబెత్ హాఫ్ట్‌మన్, కర్ట్ వీల్‌తో కలిసి 'ది త్రీపెన్నీ ఒపెరా' రాశాడు. మార్క్సిస్ట్ ఆలోచనలో మునిగిపోయిన బ్రెచ్, కొద్ది కాలంలోనే బోధనాత్మక 'లెహర్‌స్టక్'ను రాశాడు. అందులో అతను పేదల బతుకులను కళ్లకు కట్టాడు. బ్రెచ్ రచనల్లోని పాత్రలు ఏ ఊహ నుంచో ఊడిపడినవి కావు. నిత్యం మనచుట్టూ కనిపించేవే. వీరంతా తాడితులు... పీడితులు.. వీరు రాత్రిళ్లు వీధుల్లో ఒంటరిగా తిరుగుతారు. ఆకలితో అల్లాడుతుంటారు. వారి కళ్లు చెత్తకుప్పల్లో దొరబాబులు పారేసిన ఆహార అవశేషాల కోసం ఆశగా ఎదురుచూస్తుంటాయి. ఒకప్పుడు ప్రకాశవంతంగా ఉండే వారి జీవితాలు క్రమంగా నిరాశతో మసకబారుతాయి. ఫుట్‌పాత్‌లే వారి ఇళ్లు. గుడిసెలే రాజమహళ్లు. మనుగడ కోసం నిరంతర పోరాటం. హక్కుల కోసం ప్రశ్నించలేని దైన్యం. వారి బాధలు తీరాలన్నా, మెరుగైన జీవితం దక్కాలన్నా మార్క్స్ సిద్ధాంతాన్ని అమలు చేయడం ఒక్కటే మార్గమని నమ్మాడు బ్రెచ్. అదే అభిప్రాయం అతని రచనల్లో కదలాడుతుంటుంది. అసమానతలపై ఆయుధం ఎక్కుపెడుతుంది. బడుగువర్గాలు చెప్పని కథలు.. కన్నీటి గాథలు వామపక్ష సాహిత్యంలో మాత్రమే కనిపిస్తాయని రుజువు చేసిన రచయితల్లో బ్రెచ్ ఒకడు. అందుకే, అతని రచనల్లో, ప్రత్యేకించి నాటకాల రూపంలో సామ్యవాద భావనలు కళ్ల ముందు కదలాడుతుంటాయి. 1933లో నాజీలు జర్మనీలో అధికారంలోకి వచ్చినప్పుడు, బ్రెచ్‌తన స్వదేశాన్ని విడిచిపెట్టి, తొలుత స్కాండినేవియాకు పారిపోయాడు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అతను దక్షిణ కాలిఫోర్నియా చేరుకున్నాడు. అక్కడ స్క్రీన్ రైటర్‌గా స్థిరపడ్డాడు. జర్మనీ నుంచి వచ్చిన కారణంగా అమెరికా నిఘా విభాగం ఎఫ్‌బిఐ అతనిని ఓ కంట కనిపెడుతూ వచ్చింది. కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్నాయన్న కారణంగా, 1947లో 'హౌస్ ఆన్ అమెరికన్ యాక్టివిటీస్ కమిటీ' బ్రెచ్‌కు సమన్లు జారీ చేసింది. తన వాంగ్మూలాన్ని వినిపించిన తర్వాత, అతను అక్కడి నుంచి తిరిగి ఐరోపా చేరుకొని, నాటి తూర్పు బెర్లిన్‌లో స్థిరపడ్డాడు. అక్కడే తన భార్య, నటి హెలీన్ వీగెల్‌తో కలిసి 'బెర్లినర్ ఎన్సెంబుల్' అనే థియేటర్ కంపెనీ నెలకొల్పాడు. తన 16వ ఏట మొదటి ప్రపంచ యుద్ధం మొదలైనప్పుడు, ఆరంభంలో ఉత్సాహపడిన బ్రెట్, తన స్నేహితులను, తోటి విద్యార్థులను సైన్యం కాల్చిచంపడాన్ని జీర్ణించుకోలేకపోయాడు. దీనితో యుద్ధం పట్ల అతని వైఖరి మారింది. జీవితాలు బలికావడంపై ఆందోళన పెరిగింది. ఆయా కుటుంబాల దయనీయ పరిస్థితులు అతనిని క్రమంగా మార్క్సిజంవైపు అడుగులు వేయించాయి. ఆ సిద్ధాంతాలనే అతను చివరి వరకూ నమ్మాడు. ఆచరించాడు. ప్రచారం చేశాడు. అతని సృజనాత్మక ధోరణి ప్రజలను విశేషంగా ఆకర్షించింది. ప్రేక్షకుల నుంచి వస్తున్న ప్రతిస్పందనతో ఉత్సాహం పెంచుకున్న బ్రెచ్ తన రెండో అత్యంత ప్రధాన నాటకం 'డ్రమ్స్ ఇన్ ది నైట్' రచించాడు. 1923లో 'మిస్టరీస్ ఆఫ్ ఎ బార్బర్‌షాప్' అనే రూపకాన్ని రాశాడు. దీనికి ఎరిచ్ ఎంగెల్ దర్శకత్వం వహించాడు. అనంతరం కార్ల్ వాలెంటైన్ నటించిన ఈ రూపకం జర్మనీ నాటకరంగంలో కొత్త ఒరవడికి బీజం వేసింది. 24 సంవత్సరాల వయసులో అతను రాసిన 'డ్రమ్స్ ఇన్ ది నైట్' సృష్టించిన అలజడి అంతాఇంతా కాదు. అతనికి జర్మనీలో అత్యంత ప్రతిష్టాత్మక సాహితీ పురస్కారం 'క్లైస్ట్'ను సంపాదించిపెట్టింది. జర్మనీ ప్రభుత్వం 1932లో ఈ పురస్కారాన్ని రద్దు చేసింది. ఆ సమయంలో రచనలపై నిషేధం కత్తి వేలాడుతూ ఉండేది. ప్రజా గొంతుకలు వినిపించే సాహితీవేత్తలు దాదాపుగా అజ్ఞాతంలోకి వెళ్లిపోవాల్సిన పరిస్థితులు. అలాంటి సమయంలోనే, 'ఇన్ ది జంగిల్' నాటకాన్ని రాసిన బ్రెచ్, దానిని మ్యూనిచ్‌లో ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసుకున్నాడు. ప్రీమియర్ షోలోనే నాజీ అనుకూలవాదులు వేదికపై ఉన్న నటులను హేళన చేసి, వారిపై రాళ్లు, గుడ్లు, దుర్వాసనతో కూడిన బాంబులు విసిరారు. ఆ తర్వాత మ్యూనిచ్‌లో ప్రదర్శనలు రద్దయ్యాయి. అయితే, నాజీల నుంచి ఎంత ఒత్తిడి వచ్చినప్పటికీ, బ్రెచ్ తన వైఖరి మార్చుకోలేదు. కమ్యూనిజాన్ని వీడలేదు. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ప్రబోధించడం మానలేదు. 1925లో మాన్‌హీమ్ వేదికగా జరిగిన న్యూ సచ్లిచ్‌కీట్ (కొత్త లక్ష్యం) అనే కళాత్మక ప్రదర్శన జర్మన్ కళలలో కొత్త పోస్ట్ ఎక్స్‌ప్రెషనిస్ట్ ఉద్యమానికి కారణమైంది. ఈ ఉద్యమానికి సచ్లిచ్‌కీట్ అనే పేరు స్థిరపడింది. బ్రెచ్ పేరు జర్మనీతోపాటు ప్రపంచమంతటా మారుమోగింది. నాటక రంగంలో ఒక విప్లవాత్మక మలుపుగా దీనిని పేర్కొంటారు. బ్రెచ్ చిన్న కథలను రాయడం మొదలుపెట్టినప్పుడు, ఎలిసబెత్ హాఫ్ట్‌మన్ సహకారం తీసుకున్నాడు. ఆ సమయంలోనే మార్క్సిజం, సోషలిజంపై అధ్యయనం ముమ్మరం చేశాడు. 'నేను మార్క్స్ రాసిన క్యాపిటల్ చదివినప్పుడు వినూత్న అనుభవాన్ని పొందాను. నా నాటకాలను నేరు అర్థం చేసుకున్నాను' అంటాడు బ్రెచ్. సగటు జీవిపై తనకు ఉన్న అభిప్రాయాలు, వారి పక్షాల నిలబడి పోరాడాలన్న ఆలోచనలకు మార్క్స్ సిద్ధాంతాలతో దగ్గరి పోలికలు ఉన్నాయని గుర్తించాడు. నాటి సోవియట్ యూనియన్‌లో జరిగిన పరిణామాల నుంచి ప్రేరణ పొందిన బ్రెచ్, 'బోల్షివిక్ కమ్యూనిజం', 'రెండ్ టెర్రిర్' (ది డెసిషన్) అనే ఉత్తేజకరమైన నాటకాలు రాశాడు. తన అభిప్రాయాలు, ఆశయాలకు అనుగుణంగా ఎర్విన్ పిస్కేటర్ మొదటి కంపెనీ 'డ్రామాటర్జికల్ కలెక్టివ్'లో బ్రెచ్ భాగమయ్యాడు. రాజకీయ ఘర్షణను దృశ్యరూపంలో చూపేందుకు వీలుగా కొత్త నాటకాలను ప్రదర్శించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. హేతుబద్ధత, బోధనావాదానికి ప్రాధాన్యతనిస్తూ, నాటక రంగం ఎప్పుడూ కొత్తదనాన్ని కోరుకుంటుందని అంటాడు బ్రెచ్. టీనేజ్‌లోనే అంకురించిన సామాజిక విశ్లేషణ అతనికి చివరి వరకూ తోడై నిలిచింది. జర్మనీలో హిట్లర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కమ్యూనిస్టుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, అణచివేతలు, ఊచకోతలు సాధారణమయ్యాయి. దీనితో అతను జర్మనీని విడిచిపెట్టి, ప్రేగ జ్యూరిచ్, పారిస్ తదితర ప్రాంతాల్లో కొంతకాలం గడిపాడు. జర్నలిస్టు, రచయిత కరిన్ మిచాలిస్ ఆహ్వానాన్ని అంగీకరించి డెన్మార్క్ వెళ్లాడు. వివిధ ప్రాజెక్టుల నిమిత్తం కోపెన్‌హెగెన్, పారిస్, మాస్కో, న్యూయార్క్, లండన్ తదితర నగరాలను సందర్శించేవాడు. 1939 ఏప్రిల్‌లో యుద్ధం ఆసన్నమయ్యే లక్షణాలను గమనించి, స్టాక్‌హోమ్ వెళ్లిన బ్రెచ్ అక్కడే ఏడాది కాలం ఉన్నాడు. అతను ఊహించిన విధంగానే 1939 సెప్టెంబర్ ఒకటని రెండో ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆరు సంవత్సరాలు కొనసాగిన యుద్ధం 1945 సెప్టెంబర్ 2న ముగిసింది. ఆ కాలంలో బ్రెచ్ స్కాట్‌లాండ్ నుంచి స్వీడన్ వెళ్లాడు. అనంతరం ఫిన్లాండ్‌లోని హెల్సింకికి మకాం మార్చాడు. అమెరికా వెళ్లడానికి దరఖాస్తు చేసుకున్న అతను వీసా కోసం ఎదురుచూస్తున్న సమయంలోనే హెల్లా పూలిజోకితో కలిసి 'మిస్టర్ పుంటిలా అండ్ హిజ్ మ్యాచ్ మాటి' నాటకాన్ని రాశాడు. 1941 మే మాసంలో యుఎస్ వీసా లభించిన తర్వాత కుటుంబంతోసహా దక్షిణ కాలిఫోర్నియాకు మకాం మార్చాడు. లాస్‌ఏంజిలిస్ బీచ్ శివారు శాంటా మోనికాలో రెండు అంతస్థుల చెక్క భవనాన్ని అద్దెకు తీసుకున్నాడు. ఈ ప్రాంతం తర్వాతి కాలంలో యూరోపియన్ మేధావులు, కళాకారుల కేంద్రంగా మారింది. ఈ కాలనీలో జర్మన్ మాట్లాడే దేశాల నుండి చాలా మంది రచయితలు, దర్శకులు, నటులు, స్వరకర్తలు ఉన్నందున, దీనిని 'పసిఫిక్‌లోని వీమర్' అని పిలిచేవారు. కొంతకాలం తర్వాత, బ్రెచ్ హాలీవుడ్‌పై దృష్టి సారించాడు. స్క్రీన్ రైటర్‌గా గుర్తింపు సంపాదించుకోడానికి చాలా కష్టపడ్డాడు. ఫ్రిట్జ్ లాంగ్ దర్శకత్వం వహించిన 'హ్యాంగ్‌మెన్ ఆల్సో డై' చిత్రానికి స్క్రీన్‌ప్లే విభాగంలో సహ రచయితగా పని చేశాడు. ఆ తర్వాత క్రమంగా నిలదొక్కుకున్నప్పటికీ, 1947లో మరో 40మందితోపాటు అతనిపైన కూడా హాలీవుడ్ రచయితల సంఘం నిషేధం విధించింది. ఈ చర్యను వ్యతిరేకించిన బ్రెచ్ తన వాంగ్మూలాన్ని వినిపించి మరీ బ్రెజ్ అమెరికాను విడిచిపెట్టాడు. 1954లో అతనికి స్టాలిన్ శాంతి బహుమతి లభించింది. బ్రెచ్‌రచనలను మరియు ప్రచురించని వైద్య రికార్డులను సమీక్షించిన స్టీఫెన్ పార్కర్ ప్రకారం, బ్రెచ్‌చిన్నతనంలో రుమాటిక్ జ్వరం బారిన పడ్డాడు, ఇది గుండె విస్తరించడానికి దారి తీసింది , తరువాత జీవితాంతం దీర్ఘకాలిక గుండె వైఫల్యం మరియు సిడెన్‌హామ్ కొరియా వచ్చింది. 1951లో బ్రెచ్‌తీసిన రేడియోగ్రాఫ్ నివేదిక తీవ్రంగా వ్యాధిగ్రస్తుడైన గుండెను వివరిస్తుంది, ఎడమ భాగానికి విస్తరించింది. ఇది బ్రెచ్ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. 1956 ఆగస్టు 14న బ్రెచ్ తన 58వ ఏట తుది శ్వాస విడిచాడు. భౌతికంగా దూరమైనప్పటికీ, నాటక రంగంపై అతని ప్రభావం ఇప్పటికీ కనిపిస్తునే ఉంటుంది.

– సత్యశ్రీ

## ఈ రాతల మర్మం ఏమిటో?



చరిత్రను తెలుసుకునే ఆధారాలు కొన్ని పురావస్తు తవ్వకాల్లో బయటపడినప్పటికీ, వాటిలో అక్షరాలు లేదా బొమ్మల మర్మం ఏమిటనేది తెలియడం లేదు. సింధు నాగరికతకు సంబంధించిన లిపి ఏమిటో ఇప్పటికీ కనిపెట్టలేకపోయారు. ఈ రహస్యాన్ని ఛేదించిన వారికి భారీ బహుమతి ఇస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించినప్పటికీ, ఆశాజనకమైన పురోగతి కనిపించడం లేదు. ఇటలీలో బయటపడిన 'పాపిరస్ స్క్రోల్స్' కూడా ఇదే కోవకు చెందుతాయి. 1750 దశకాల్లో రోమన్ ప్రధాన పట్టణాల్లో ఒకటిగా విరాజిల్లిన హెర్క్యులేనియంలోని ఒక విలాసవంతమైన విల్లా అవశేషాల్లో వందలాది పాపిరస్ స్క్రోల్స్‌ను కనుగొన్నారు. క్రీస్తు శకం 79 సంవత్సరంలో చోటు చేసుకున్న వెసువియస్ అగ్నిపర్వతం విస్ఫోటనం వల్ల సమీపంలోని పాంపీ కూడా ధ్వంసమైంది. ఆ సమయంలోనే పాపిరస్ స్క్రోల్స్ కూడా దెబ్బతిన్నాయి. కొన్ని ఫలకాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఒకప్పుడు చెట్టు బెరడు లేదా జంతు చర్మంతో తయారు చేసిన దీర్ఘ చతురస్రాకార అట్టలను నేటి కాగితాల స్థానంలో వాడేవారు. వాటినే పాపిరస్‌గా పేర్కొంటారు. వాటిపై పదునైన ఘంటం లేదా ఇరత పరికరంతో అక్షరాలను చెక్కుతారు. అవే పాపిరస్ స్క్రోల్స్‌గా ప్రసిద్ధి చెందాయి. కాగా, ఇటలీలో బయటపడిన ఈ పాపిరస్ స్క్రోల్స్ అగ్నిపర్వత విస్ఫోటనం కారణంగా స్పష్టతను కోల్పోయాయి. కొంత భాగం కాలిపోగా, అక్షరాలు లేదా గుర్తులు చెరిగిపోయాయి. అరకొరగా ఉన్న ఆధారాలతో అందులో రాసింది ఏమిటో తెలుసుకోవడానికి గత 250 సంవత్సరాలుగా శాస్త్రవేత్తలు నానా తంటాలు పడుతున్నారు. వీటి మర్మం ఏమిటో తెలుసుకోవాలంటూ అధికారులు 'వెసువియస్ చాలెంజ్' ప్రకటించారు. దీనితో, వందలాది పాపిరస్ స్క్రోల్స్‌లో దాగివున్న సమాచారాన్ని కనుక్కోవడానికి ఎంతో మంది ప్రయత్నిస్తునే ఉన్నారు. తాజాగా కృత్రిమ మేధ (ఎఐ) సహకారంతో కొంత మంది టెక్ నిపుణులు ఈ స్క్రోల్స్‌కు పూర్వరూపాన్ని తెచ్చేందుకు కృషి చేశారు. కెంటుకీ విశ్వవిద్యాలయ కంప్యూటర్ శాస్త్రవేత్త బ్రెంట్ సీల్స్ కొంత పురోగతిని సాధించినట్టు ప్రకటించాడు. హెర్క్యులేనియం స్క్రోల్స్‌లో ప్రస్తుతం మన చూస్తున్నదానికంటే ఎక్కువ సమాచారం నిక్షిప్తమై ఉండవచ్చుని అంచనా వేశాడు. ఆక్స్‌ఫర్డ్ సమీపంలోని హార్వెల్‌లో, డైమండ్ లైట్ సోర్స్ అనే ప్రయోగశాలలో ఈ స్క్రోల్స్‌ను 'పార్టికల్ యాక్సిలరేటర్' సాంకేత సాయంతో స్క్రోల్స్ పరిశీలన జరిగింది. అత్యంత శక్తివంతమైన ఎక్స్‌రేను సృష్టించిన శాస్త్రవేత్తలు, వాస్తవ అక్షరాలు లేదా గుర్తుల వివరాలు తెలుసుకునేందుకు పరిశోధనలు ముమ్మరం చేశారు. ఈ గుట్టు వీడితే, సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం నాటి చరిత్రకు సంబంధించిన వివరాలు తెలుస్తాయి. ఈ స్క్రోల్స్ మర్మం త్వరలోనే తేలుతుందని ఆశిద్దాం.



## సమాజాన్ని ఆవిష్కరించిన 'సాక్షి' ఉపన్యాసాలు




ప్రముఖ కవి, రచయిత, సాహితీవేత్త పానుగంటి లక్ష్మీ నరసింహారావు (ఫిబ్రవరి 11,1865–అక్టోబర్ 7, 1940) పేరు వినగానే తొలుగ గుర్తుకొచ్చేవి 'సాక్షి' ఉపన్యాసాలు. సమకాలీన సమాజాన్ని అవి ఆవిష్కరిస్తాయి. రుగ్మతలపై చురకలు వేస్తాయి. వేంకటరమణయ్య, రత్నమాంబ దంపతులకు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి తాలూకా సీతానగరంలో జన్మించిన పానుగంటిని అలనాటి 'కవిసార్వభౌముడు' శ్రీనాథునితో పోల్చవచ్చు. ఆయన మాదిరిగానే పానుగంటి కూడా తాను చేసి న ఉద్యోగాలు... రచనలతో విశేషంగా సంపాదించాడు. దర్జాగా బతికా డు. సంపదను కాపాడుకోలేక, చివరి దశలో అత్యంత పేదరికాన్ని అనుభవించాడు. సంస్థానాధీశుల ప్రాపకంపోయింది. యాచించడానికి ఆత్మాభిమానం అడ్డువచ్చేది. తన పుస్తకాలను కొనడమే తనకు చేసే సా యమని ఆయన తుది రోజుల్లో వాపోయేవాడు. మానసికంగా, శారీరకంగా కుంగిపోయాడు. చివరికి చిల్లిగవ్వ లేని స్థితిలో తుది శ్వాస విడిచాడు. ఆయన పడిన కష్టాలు.. ఎదుర్కొన్న సమస్యలు స్వయంకృతాలు. ఆర్థిక క్రమశిక్షణ లేకపోతే జీవితాలు ఎలా తారుమారవుతాయో చెప్పడానికి పానుగంటిని మించిన ఉదాహరణ మరొకటి ఉండదు. అయితే, ఆ యనన కేవలం ఈ కోణంలో చూడడం తగదు. ఎన్నో రచనలు.. ఎంతో కీర్తిప్రతిష్టలు ఆర్జించిన పానుగంటి తన 'సాక్షి' వ్యాసాలతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాడు. ఈనెల 11న జయంతి సందర్భంగా ఆయనను గుర్తుచేసుకోవడం సాహితీప్రియుల విధి.

# వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంపై పుస్తకం







'భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఉద్యమ ప్రస్థానం' ఒక పుస్తకం కాదు.. సాధికార పరిశోధనా వ్యాసంగా గోచరిస్తుంది. అసలు సిసలైన కమ్యూనిస్టు, తొమ్మిది దశాబ్దాల జీవితంలో పార్టీ సిద్ధాంతాలను నరనరాన జీర్ణించుకున్న మేధావి కాబట్టే కందిమళ్ల ప్రతాపరెడ్డి ఈ వందేళ్ల ప్రస్థానాన్ని సంక్షిప్తంగా చెప్పే సాహసం చేయగలిగారు. దీనితోపాటు, ఆయన రాసిన 'విప్లవాల విప్లవం' గేయ వాహిని కూడా ఇటీవల విడుదలైంది. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావానికి ముందు ఉన్న పరిస్థితుల నుంచి నేటి వరకూ చోటు కేసుకున్న కీలక ఘట్టాలను సిపిఐ వందేళ్ల ఉద్యమంపై రాసిన పుస్తకం అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. 'ఇది వందేళ్ళ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ ప్రస్థానం. కమ్యూనిస్టు ఉద్యమ సంక్షిప్త చరిత్ర. వందేళ్ళ సుదీర్ఘ పోరాటంలో వొరిగిన వీరుల రుధిరంతో ఎరుపెక్కన చరిత్ర. మరవరాని చరిత్ర' అంటూ ఈ పుస్తకాన్ని ప్రారంభించారు రచయిత కందిమళ్ల. నేడు వివిధ పార్టీలుగా, గ్రూపులుగా ఉన్న కమ్యూనిస్టులందరూ ఈ చరిత్రకు వారసులేనని ప్రకటించారు. మార్గాలు వేరైనా, ఆశయం మాత్రం మార్క్సిజం లెనినిజం సిద్ధాంతం ఒక్కటేనని ఉద్యమ వారసులకు స్పష్టం చేశారు. 'నేను భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుణి.. కానీ అంతకు మించి కమ్యూనిస్టుని. అందరూ నా వాళ్ళే. తొంభై సంవత్సరాల నా జీవితం 75 సంవత్సరాలుగా ఎర్రజెండా నీడన నా జీవనం సాగుతున్నది. మాతరం అంతరించిపోతున్నది' అంటూ, దేశ పరిస్థితులు గమనించాలని, ప్రగతిశీలులందరూ కోరుకునే 'కమ్యూనిస్టుల ఐక్యత' ఒక్కటే ప్రస్తుత పరిస్థితుల్లో ఏకైక ప్రత్యామ్నాయ మార్గమని తేల్చి చెప్పారు. దేశంలో ఏర్పడిన మొదటి రాజకీయ పార్టీగా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావానికి ముందు రాజకీయ ఉద్యమాలు ఉన్నాయేగానీ పార్టీ లేదు. అందుకే పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను ఈ పుస్తకంలో ప్రస్తావించారు. కమ్యూనిస్టు ప్రణాళికను పరిచయం చేశారు. బకునిన్ సిద్ధాంతాన్ని వివరించారు. మహాసభలో లెనిన్ ప్రసంగ ముఖ్యాంశాలు, గదర్ విప్లవం, అక్టోబర్ విప్లవం గురించి సమాచారాన్ని అందించారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) నిర్మాణాన్ని పరిచయం చేశారు. పెషావర్ కుట్రకేసు, కాన్పూర్ కుట్రకేసుల గుట్టువిప్పారు. నాటి అణచివేతల కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావక్రమాన్ని తెలియచేశారు కందిమళ్ల. భగత్ సింగ్ త్యాగాన్ని, ప్రజాయుద్ధ తీరును, కమ్యూనిస్టు తొలి మహాసభ వివరాలను క్లుప్తంగా, ఆకట్టుకునే విధంగా వివరించారు. నేటి భారత దేశ పరిస్థితిని ప్రస్తావించిన ఆయన, కమ్యూనిస్టు పార్టీ ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. ఈ పుస్తకంలోని అంశాలు ఎంతగా ఆకట్టుకుంటాయో, ఎంతో ప్రయాసతో సేకరించి మరీ ప్రచురించిన చిత్రాలు అంతే ఉద్విగ్నతకు లోనుచేస్తాయి. ఇక, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ ముందుమాటతో వచ్చిన 'విప్లవాల విప్లవం' గేయ వాహిని ఆసాంతం చదివిస్తుంది. ఇందులోని 30 కవితలు, వేటికవే ప్రత్యేకతను చాటుకుంటాయి.

'భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ఉద్యమ ప్రస్థానం'
(వెల రూ. 80)
'విప్లవాల విప్లవం'
(వెల రూ. 50)
రచయిత కందిమళ్ల ప్రతాపరెడ్డి
ప్రతులకు..
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
జిఎస్ఐ పోస్ట్,
హైదరాబాద్ 500068, ఫోన్ 040 29884453/54

### స్వీకారం

కవితా స్రవంతి
రేవతీదేవి కవితలు

జాయ సేనాపతి
చారిత్రక కాల్పనిక నవల మొదటి భాగం
రచయిత మత్తి భానుమూర్తి

ఉనిక
చెన్నమనేని విద్యాసాగర్ రావు స్వీయచరిత్ర

## కొత్త చరిత్ర లిఖిస్తాయ్ !

ఒక్క నిప్పు రవ్వ ...
దావానళంలా వ్యాపించి
కీకారణ్యాన్ని కాల్చేస్తుంది
ఒక్క గునపం పోటు ...
బిర్రుగా తలెత్తుకు నిలబడ్డ
కోట గోడలను కూల్చేస్తుంది

ఒక్క బాణం మొన ...
విర్రవీగిన కొదమ సింహాన్ని
పిడాత ప్రాణాల్ని తొడేస్తుంది
ఒక్క గడ్డిపరక జతకట్టి
గర్జించి వీరవిహారం చేసే
మదపుగజాన్ని బందిస్తుంది

ఒక్క చీమ దండు గట్టి
పడగ విప్పి బుసలగొట్టే
కాలనాగును కట్టిపడేస్తుంది
ఒక్క పసి పిట్ట పాటై మ్రోగి&
జన ప్రబంజనం సృష్టిస్తుంది

ఒక్క నోటిమాట తూటై పేలి
అధికార పీఠాలు కదిలిస్తుంది
చేవచచ్చినవేవి లేవిక్కడ
అవసరమైన సమయంలో
తమ ప్రతాపం చూపిస్తాయి

ఓయ్ నియంత పాలకా!
అధికార బలం బలగంతో
బడుగు బలహీనుల మీద
పెత్తనం చెలాయిస్తానంటే
ఏదో ఒకానొక రోజు&

తాడిత పీడిత వర్గాలేకమై
తిరుగుబాటుకి తొడగొడ్తాయ్
నీ సామ్రాజ్యాన్ని పాతరేసి
సరికొత్త చరిత్ర లిఖిస్తాయ్

కోడిగూటి తిరుపతి ,
9573929493

## ఈ వారం కవితలు

## నా ఊరు పిలుస్తుంది

నా ఊరు పిలుస్తుంది..!
నేను నడియాడిన నేలను
ఒక సారి సూసి పొమ్మని
నా ఊరు పిలుస్తుంది
నాకు పురుడు పోసిన
పెంకుటిల్లును తిలకించిపొమ్మని

నా ఊరు పిలుస్తుంది
అక్షరం నేర్పిన పాఠశాల
మదిలో నెమరేస్కోమని
నా ఊరి వాడ పిలుస్తుంది
పండు వెన్నెల్లో ఆడిన కబడ్డీ చౌరస్తా
ఎట్లుందో వచ్చి సూడమని

నా ఊరు పిలుస్తుంది
నేను పండిపొర్లిన వాకిలి పొక్కిలైందని
తలుసుకొని తెలుసుకొన పిలుస్తుంది
నా ఊరు పిలుస్తుంది
నే నెక్కి తిరిగిన మద్ది గుట్ట
మాయమై మథనపడుతోందని



నా ఊరు పిలుస్తుంది
నేనీదులాడిన మోట బావి
కలువరిస్తుంది కలిసి పొమ్మని

నా ఊరు పిలుస్తుంది
చింతచెట్టు కింద నా సోపతిగాళ్ళతో
గిల్లిదాండులాడిన

ఆ చెట్టు కనిపిస్తలేదు సూసిపోమని

నా ఊరు పిలుస్తుంది
పుట్టిపెరిగిన ఊరినే మర్చావని
ఒక్క మారొచ్చిపొమ్మని..
ఊరి మీద ప్రేమతో వెళ్ళి చూశాను..!
అంతా మారిపోయింది నా ఊరి ముఖచిత్రం
నాన కట్టిన ఇల్లు కూలిపోయి
అమ్మ అలికిన నేల పెలిపోయి

నా ఊరు మారిపోయింది
నన్నెవరూ గుర్తుపట్టి పలకరించే వాళ్ళు లేరు
అంతా నన్ను వింతగా చూస్తున్నారు
అయినా నేను చింత చెందలేదు ...
చిన్ననాటి జ్ఞాపకాలు నెమరేసుకుంటూ
ఊరెనుక చెరువు కట్టమీద కానుగు చెట్టుకింద
స్వేద తీర్చుకొని తిరుగు ప్రయాణం
అయ్యాను

గడ్డమీది చంద్రమోహన్ గౌడ్
9866510399

## వారం లేని పనివారం!

ఒక్కొక్కరికి ఒక వారం
కొందరికి ఆదివారం సందడి
కొందరికి వారం వారం అంగడి !
అందరికి సోమవారం హడావుడి
కొందరికి గుడ్డెద్దు చేన్లో పడ్డట్టు
వారాలన్నీ ఒకటే పందేరం!

మాది వారం వర్జ్యం లేని పనివారం!
వారాల సప్త హారం
మా చేతుల్లో జపమాలై
విరామమెరుగక తిరుగుతుంది!
వినిమయ వస్తు సౌకర్యం అంతా
కనిపించని శ్రమచేతుల తపస్సే!

వారం లేని పని వారం
మా జీవితాలు అనేక అశ్వాలై
జగతి రథ చక్రాలను విశ్రమించక
అలుపెరుగక లాగితేనే అందరికీ
నిత్య కొత్త ఉదయాలు !

పి.బిక్కారెడ్డి, 9705315250

# బిజెపి వర్గాలలో సందడి..
# సిఎం పేరుపై ఊహాగానాలు





న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆధిక్యం సాధించిన బిజెపి వర్గాలలో ఇపుడు కాబోయే సీఎం ఎవరన్న ఊహాగానాలు సందడి నెలకొన్నది. 70 సీట్ల అసెంబ్లీలో బిజెపి తాజా ఎన్నికల్లో 48 సీట్లు గెలుచుకున్న సంపూర్ణ ఆధిక్యాన్ని అందుకున్నది. 26 ఏళ్ల తరవాత దేశ రాజధానిలో బిజెపి పగ్గాలు అందుకోనున్నది. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై 4,089 ఓట్ల మెజారిటీతో అనూహ్య విజయం సాధించిన పర్వేష్ వర్మ పేరు సీఎం అభ్యర్థిత్వానికి ప్రముఖంగా వినిపిస్తున్నది. అతడు మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. పలువురు సీనియర్ నేతలుకూడా సీఎం పదవికి పోటీ పడుతున్నారు. వారిలో ఆశిష్ సూద్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పవన్ శర్మకూడా ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జనక్‌పురి నియోజకవర్గం నుంచి 18,766 మెజారిటీతో గెలుపొందిన సూద్ గతంలో ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో కీలక పదవులు నిర్వహించారు. పార్టీ గోవా ఇన్‌చార్జిగా, జమ్ము–కశ్మీర్ కో ఇన్‌చార్జిగా చేసిన అనుభవం ఉంది. ఉత్తమ్‌నగర్‌నుంచి 29,740 మెజారిటీతో గెలుపొందిన శర్మ ప్రస్తుతం పార్టీ అస్సాం కో ఇన్‌చార్జిగా ఉన్నారు. పార్టీ ఢిల్లీ మాజీ అధ్యక్షులు విజేందర్ గుప్త, సతీష్ ఉపాధ్యాయ కూడా రేస్‌లో ఉన్నారు. రోహిణి నియోజకవర్గంనుంచి 37,816 మెజారిటీతో గెలుపొందిన గుప్త ఢిల్లీ అసెంబ్లీలో గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. న్యూఢిల్లీ మునిసిపల్ కౌన్సిల్‌లో మాజీ వైస్‌ఛైర్మన్‌గా పనిచేసిన ఉపాధ్యాయకు ఆర్ఎస్ఎస్ నాయకత్వం, బిజెపి నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉపాధ్యాయ మాలవీయ నగర్‌నుంచి 2,131 ఓట్ల స్వల్ప మెజారిటీతో ఆప్ అభ్యర్థి, మాజీ మంత్రి సోమనాథ భారతిపై విజయం సాధించారు. మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే పక్షం లో రేఖ గుప్త, శిఖ రాయ్ లలో ఒకరిని అదృష్టం వరించవచ్చు. ఒకవేళ అధిష్ఠానం శాసనసభ్యులను కాద ని బయటి వ్యక్తులకు ప్రాధాన్యమిస్తే బిజెపి ఎంపీలు హర్ష మల్హోత్రా, మనోజ్ తివారిల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీలలో విజయం సాధించిన శాసనసభ్యులకే బిజెపి అవకాశమిచ్చినందున బయటివారికి సీఎం పీఠం దక్కే అవకాశం లేదని పార్టీ వర్గాలు అంటున్నాయి. సీఎం పీఠానికి సరిపోయే సరికొత్త వ్యక్తిని పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయిస్తుందని పార్టీ నాయకుడు ఒకరు తెలిపారు. కాగా పార్టీ కేంద్ర నాయకత్వం సీఎం అభ్యర్థిని ఎంపిక చేస్తుందని, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులందరు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగల వారేనని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ వ్యాఖ్యానించారు.

**80శాతం మంది డిపాజిట్లు గల్లంతు**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 80 శాతం మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు మినహా తక్కినవారంతా డిపాజిట్లు కోల్పోయారు. స్వతంత్ర అభ్యర్థులందరికీ డిపాజిట్ దక్కలేదు. ఆప్, బిజెపి కూటమి, జనతాదళ్, బిజెపి అభ్యర్థులు డిపాజిట్లు దక్కించుకున్నారు. ఈ నెల 5వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీ చేయగా, వారిలో 555 మంది (79.39 శాతం) డిపాజిట్లను కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి ఎన్నికలలో ఓడిపోవడమే కాకుండా, వారి 67మంది అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం శోచనీయం. 2013వరకు వరసగా మూడుసార్లు ఢిల్లీ పీఠాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ గత మూడు ఎన్నికలలో ఓటమిని చవిచూసింది. ఈసారి పరిస్థితి మరింత దయనీయం. కేవలం అభిషేక్ దత్ (కస్తూర్బా నగర్), రోహిత్ చౌదరి (నంగ్లోయ్ జట్), దేవేంద్ర యాదవ్(బద్లి) మాత్రమే డిపాజిట్లు దక్కించుకున్నారు. రెండు నియోజకవర్గాలనుంచి పోటీ చేసిన ఏఐఎంఐఎం అభ్యర్థి షిఫా ఉర్ రెహ్మాన్ ఖాన్ డిపాజిట్లు దక్కించుకోవడం గమనార్హం. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం మొత్తం చెల్లుబాటైన ఓట్లలో ఆరోవంతు ఓట్లను దక్కించుకోని అభ్యర్థులు డిపాజిట్‌ను కోల్పోతారు.

# బిజెపి ప్రభుత్వం దేశ రాజ్యాంగం,
# ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోంది

వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ విమర్శల దాడి
ఎరనాడ్, తిరువంబాడీ అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకుల సమావేశాలకు హాజరు
మానవ-జంతు సంఘర్షణ సమస్య పరిష్కారానికి అధిక నిధులు సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతానని హామీ




వయనాడ్ (కేరళ) : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శల దాడిని కొనసాగించారు. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రెండింటినీ నిర్వీర్యం చేసే దిశగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తోందని, బహుశా దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి అని ప్రియాంకగాంధీ ఆరోపించారు. ఆదివారం ప్రియాంకగాంధీ ఎరనాడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసేందుకు మనం ఒక ప్రభుత్వాన్ని కలిగిఉన్నామా అనే సందేహం తలెత్తుతోందన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వాన్ని బిజెపి ఈ విధంగా మార్చి వేయడం బాధాకరంగా ఉందన్నారు. 'మనం ఈ రోజు చేస్తున్న పోరాటం మన సొంతరాజకీయాలు, సిద్ధాంతాల కోసమో చేస్తున్నది కాదు. కానీ మనం భారతదేశ సారాంశాన్ని పరిరక్షించుకునేందుకు పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. ఈ రోజు మనం ప్రతిఒక్కటీ మన దేశం కోసమే చేయాల్సి వస్తోంది' అని ప్రియాంకగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వయనాడ్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండవరోజున ఎరనాడ్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశానికి హాజరయ్యారు. మానవజంతు విధ్వంసం విషయాన్ని ప్రియాంకగాంధీ ప్రస్తావిస్తూ అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక లేఖ రాశానని, రక్షణచర్యలు సమర్థవంతంగా చేపట్టేందుకు సరిపోను నిధుల విడుదల ఎంతో అవసరమని ఆమె నొక్కిచెప్పారు. మానవ జంతు విధ్వంసం సమస్య విషయమై అనంతరం విలేకరుల సమావేశంలో ప్రియాంకగాంధీ మాట్లాడుతూ ఇప్పటికే తాను ఈ విషయం లేవనెత్తానని, దీనిపై తాను నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటానని చెప్పారు. ఇంతటి సంక్లిష్టమైన సమస్యకు అంత సులభంగా పరిష్కారం లభిస్తుందని తాను అనుకోవడం లేదన్నారు. తప్పకుండా ఈ విషయమై తాను చేయగలిగినంత మేరకు ఒత్తిడిని పెంచి పరిష్కారం కోసం శక్తివంచనలేని కృషి చేస్తానని ప్రియాంకగాంధీ హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులను సేకరించడం చాలా కష్టతరంగా ఉందన్నారు. అయినప్పటికీ తాను ఈ విషయాన్ని గట్టి పట్టుదలతో తీసుకుని పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. అనంతరం ఆమె కొజికోడ్ జిల్లాలోని తిరువంబాడి అసెంబ్లీ నియోజకవర్గం సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్లిపోయారు. సోమవారంనాడు వాండూరు, నీలాంబర్ అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్‌పార్టీ బూత్‌లెవల్ స్థాయి సమావేశంలో పాల్గొననున్నారు. లోక్‌సభ ఉప ఎన్నికలలో గెలిచిన ప్రియాంకగాంధీకి రెండవసారి పర్యటన ఇది.

**వయనాడ్‌లో మానవ-జంతు హనన సమస్య పరిష్కారానికి అధికనిధులు ఇవ్వండి : ప్రియాంకగాంధీ**

కొండ ప్రాంతనియోజకవర్గమైన తిరువంబాడి అసెంబ్లీ నియోజకవర్గంలో మానవజంతు హననాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధికమొత్తంలో నిధులు పెంచేందుకు కృషి చేయడమే కాకుండా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) నిధుల సమీకరణకు సైతం కృషి చేస్తానని ప్రియాంకగాంధీ భరోసా ఇచ్చారు. తిరువంబాడీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ నాయకుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. మనంతవాడీలో ఒక మహిళపై పులిజరిపిన దాడిలో మరణించిన ఘటనపై తాను జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులతో చర్చలు జరిపానని, ఆ సందర్భంగా నిధుల కొరత సమస్యను ఎదుర్కొంటున్నామని తనవద్ద వారు వాపోయారని ప్రియాంకగాంధీ వివరించారు. తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడిని పెంచి అధిక మొత్తంలో నిధులు రాబట్టేందుకు కృషిచేస్తానని, అదే సమయంలో సిఎస్ఆర్ నిధులను కూడా రాబడితే ఈ సమస్య పరిష్కారానికి సహాయపడతాయని వారికి చెప్పినట్లు ప్రియాంకగాంధీ కాంగ్రెస్ నాయకులు సమావేశంలో తెలియజేశారు. వాయనాడ్‌లో క్రూర జంతువుల దాడిలో జనవరి నెలలోనే నలుగురు మరణించారని ప్రియాంకగాంధీ ఈ సందర్భంగా వివరించారు.

# బెంగాల్‌లో అనుమానాస్పద రేడియో సిగ్నల్స్

ఉగ్ర కుట్రకు సంకేతమా?



**కోల్‌కతా :** దేశంలో ఉగ్రదాడులకు కుట్ర జరుగుతున్నట్లు బెంగాల్‌లోని అమెచ్యూర్ హామ్ రేడియో సంస్థ అనుమానం వ్యక్తం చేసింది. గత రెండు నెలలుగా బంగ్లాదేశ్ యాసతో ఉర్దూ, బెంగాలీ, అరబిక్ కోడ్ భాషల్లో అనుమానాస్పద రేడియో సిగ్నళ్లను తమ ఆపరేటర్లు గుర్తించినట్లు పేర్కొంది. కాగా సరిహద్దులున్న బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు నెలకొనడం, పాక్‌తో ఆ దేశ అధికారులు సన్నిహితంగా ఉండడం వంటి పరిస్థితుల నేపథ్యంలో ఇది ఆందోళనకర అంశమని అధికారులు అంటున్నారు. మళ్లీ ఇటువంటి వస్తే తమకు తెలియజేయాల్సిందిగా రేడియో ఆపరేటర్లకు సూచించారు. గతేడాది డిసెంబర్‌లో హామ్ రేడియో ఆపరేటర్లు ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిర్‌హట్, బొంగావ్ నుంచి ఉర్దూ, అరబిక్‌కు వాడి వివిధ కోడ్‌లలో మాట్లాడుకుంటున్నట్లు హామ్ రేడియో సంస్థ గుర్తించిందని అధికారులు తెలిపారు. దక్షిణ 24 పరగణాలులోని సుందర్‌బన్స్ ప్రాంతాల నుంచి ఆ కోడ్ భాషలు వినిపించినట్లు పేర్కొన్నారు. మరికొన్ని సార్లు ఇతర భాషల్లోనూ సిగ్నల్స్ వచ్చాయని అన్నారు. అయితే, తాము తొలుత వీటిని పట్టించుకోలేదని తెలిపారు. జనవరిలో జరిగిన గంగాసాగర్ మేళా సమయంలో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలు వినిపిస్తున్నాయని ఫిర్యాదు చేయడం వల్ల వెంటనే అప్రమత్తమై కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు ఈ కోడ్ భాషను డీకోడ్ చేయడానికి కోల్‌కతాలోని ఇంటర్నేషనల్ మానిటరింగ్ స్టేషన్ (రేడియో)కి సమాచారం పంపినట్లు బీఎస్ఎఫ్ అధికారి తెలిపారు. 'స్మగ్లర్లు, తీవ్రవాద గ్రూపులు చర్చల కోసం ఇటువంటి సంకేతాలను వినియోగించుకుంటారు. వీటిని ట్రాక్ చేయడం కష్టమయినప్పటికీ డీకోడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. 2002–2003లో కూడా ఇదే విధంగా అనుమానాస్పద సంకేతాలు వచ్చాయి. వాటిని ట్రాక్ చేసి, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని గంగాసాగర్ ప్రాంతం నుంచి అక్రమ రేడియో స్టేషన్లను నిర్వహిస్తున్న ఆరుగురు తీవ్రవాదులను అదుపులోకి తీసుకున్నాం. 2017లో బసిర్‌హట్‌లో మత ఘర్షణలు జరగడానికి ముందు హామ్ రేడియో వినియోగదారులు తమకు అనుమానాస్పద సంకేతాలను వినిపిస్తున్నాయని తెలిపారు. హామ్ రేడియో దేశ భద్రత విషయంలో అనేకసార్లు కీలక పాత్ర పోషించింది' అని బీఎస్ఎఫ్ అధికారి అన్నారు.

# నాడు తుపాకుల మోత.. నేడు బడి గంటలు

సీఆర్‌పీఎఫ్ చొరవతో నక్సల్స్ ఆధిపత్య గ్రామాల్లో వెలసిన పాఠశాలలు



**సుక్మా:** ఒకప్పుడు తుపాకుల మోతతో దద్దరిల్లిన గ్రామాల్లో ఇప్పుడు బడి గంటలు మోగుతున్నాయి. చత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో మావోయిస్టులకు గట్టి పట్టున్న నాలుగు గ్రామాల్లో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) పిల్లల కోసం అన్ని వసతులతో పాఠశాలల్ని ఏర్పాటు చేసింది. చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న సీఆర్‌పీఎఫ్... స్థానికులను నిషేధిత మావోయిస్టుల సాయుధ ఉద్యమం నుండి దూరం చేసే లక్ష్యంలో భాగంగా ప్రజల ఇంటి ముంగిటకు విద్యను తీసుకువచ్చిందని, నాలుగు గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని అధికారులు తెలిపారు. 'సీఆర్‌పీఎఫ్ గురుకుల్' పేరుతో గత సంవత్సరం జనవరి వరకు నక్సలైట్ల బలమైన స్థావరాలుగా పరిగణించబడిన దులేద్, ముక్రాజ్‌కొండ, పువర్తి గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేశారు. గతంలో గుడియంలో భద్రతా సిబ్బందిపై ఘోరమైన దాడి జరిగింది. పువర్తి అనేది బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలపై జరిగిన వివిధ ప్రాణాంతక దాడుల వెనుక ఉన్నాడని భావిస్తున్న నక్సలైట్ నాయకుడు హిడ్మా ఉన్న ప్రదేశం. ఒకప్పుడు 'లాల్ సలాం' నినాదాలు, బుల్లెట్ల శబ్దాలు ప్రతిధ్వనించిన ప్రదేశాల్లో ఇప్పుడు పాఠశాల గంటలు మోత, పిల్లల అరుపులు వినిపిస్తున్నాయని సుక్మా రేంజ్ డీఐజీ ఆనంద్ సింగ్ రాజ్‌పురోహిత్ పీటీఐకి ఫోన్‌లో తెలిపారు. ఈ నాలుగు గ్రామాలు ఒకప్పుడు నక్సలైట్ల ఆధిపత్యంలో ఉండేవి. కానీ గత సంవత్సరం జనవరిఫిబ్రవరిలో అక్కడ భద్రతా శిబిరాలను ఏర్పాటు చేసిన తర్వాత, అభివద్ధి ఈ ప్రాంతాలకు చేరుకోవడం ప్రారంభించిందని ఆయన అన్నారు. ఏప్రిల్ 3, 2021న, గుడియం ప్రాంతంలో మావోయిస్టుల ఆకస్మిక దాడిలో 22 మంది భద్రతా సిబ్బంది మృతి చెందారు. అలాగే గతేడాది జనవరి 30న, గుడియంలో పోలీసు శిబిరం ఏర్పాటు చేస్తున్నప్పుడు నక్సలైట్లతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది మృతి చెందగా, మరో 15 మంది గాయపడ్డారు. "ఈ గ్రామాలలో పాఠశాలలు లేనందున, పిల్లలకు కోసం ప్రాథమిక పాఠశాలలు తెరవాలని మేము నిర్ణయించుకున్నాం" అని డీఐజీ చెప్పారు. సీఆర్‌పీఎఫ్ 150 వ బెటాలియన్ పువర్తి, టేవర్తి గుడియం శిబిరాలలో ఉండగా, 2వ బెటాలియన్ ముక్రాజ్‌కొండ, దులేద్ శిబిరాలలో పనిచేస్తున్నాయి. నాలుగు ప్రదేశాలలో శిబిరాలకు ఆనుకుని ఉన్న పాఠశాలల కోసం టిన్‌షెడ్ పైకప్పుతో ఒక గదిని ఏర్పాటు చేశారు. 50 నుండి 60 మంది విద్యార్థులు ఉన్న ప్రతి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని నియమించినట్లు అధికారి తెలిపారు. ప్రాంగణంలోని పిల్లల శారీరక, మానసిక అభివద్ధి కోసం యూనిఫాంలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు, సాక్స్‌లు. వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్ వంటి వివిధ రకాల ఆటలను అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు రాజ్‌పురోహిత్ తెలిపారు.

# మాకు సమయమివ్వండి

దిల్లీ ఎల్జీని కోరిన బీజేపీ

**న్యూఢిల్లీ:** దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. 70కుగాను 48స్థానాలను గెలుచుకుంది. దీంతో ప్రభుత్వం ఏర్పాటు దిశగా కసరత్తు మొదలు పెట్టింది. ఇందుకోసం లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనాను ఆదివారం సమయం కోరింది. 48 మంది కొత్త ఎమ్మెల్యేలు, నగరానికి చెందిన ఏడుగురు లోక్‌సభ ఎంపీలతో పాటు భేటీకిగాను సక్సేనా అపాయింట్‌మెంట్‌ను బీజేపీ దిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కోరారు. మీ వెసులుబాటు చూసుకొని సాధ్యమైనంత త్వరగా అపాయింట్‌మెంట్ ఇవ్వండి అని ఓ లేఖ పంపారు. 'దిల్లీకి చెందిన బీజేపీ ఎంపీలు, అసెంబ్లీకి ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో పాటు మిమ్మల్ని కలవాలని కోరుకుంటున్నా. వీలైనంత త్వరగా ఇందుకు తేదీని ఖరారు చేయండి' అని లేఖలో సచ్‌దేవ పేర్కొన్నారు. విదేశాల నుంచి ప్రధాని మోదీ వచ్చాక నూతన ప్రభుత్వం ఏర్పాటవుతుందని బీజేపీ నేతలు తెలిపారు. అయితే సీఎం ఎవరన్న చర్చ సర్వత్రా సాగుతోంది. ఆశావహుల్లో దిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ తనయుడు పర్వేశ్ వర్మ పేరు చక్కర్లు కొడుతోంది. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై వర్మ గెలిచిన క్రమంలో ముఖ్యమంత్రిగా ఆయనకే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలున్నాయి.

# ఢిల్లీలోని రోహింగ్యా శరణార్థులను...
# పాఠశాలలు, ఆసుపత్రులలో అనుమతించండి

ఢిల్లీలోని రోహింగ్యా శరణార్థులపై నేడు 'సుప్రీం'లో విచారణ



**న్యూఢిల్లీ :** జాతీయ రాజధానిలో ఉన్న రోహింగ్యా శరణార్థులను ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులలోకి ప్రవేశాన్ని మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేయాలని కోరుతూ ఓ ఎన్‌జిఒ దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు సోమవారం నాడు షెడ్యూల్ చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. ఢిల్లీలోని శరణార్థులు స్థిరపడిన ప్రదేశాలు, వారికి అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి కోర్టుకు తెలియజేసేందుకు చొరవ తీసుకోవాలని జనవరి 31న అత్యున్నత న్యాయస్థానం ఎన్‌జిఒ రోహింగ్యా హ్యూమన్ రైట్స్‌ను కోరింది. రోహింగ్యా శరణార్థులు స్థిరపడిన ప్రదేశాలను తెలియజేస్తూ ఒక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ కొలి న్ గొన్‌స్లేవ్స్‌ను కోరింది. రోహింగ్యా శరణార్థులకు ఆధార్‌కార్డుల యాక్సెస్‌ను నిరాకరించడంతో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులలోకి ప్రవేశాన్ని ఎన్‌జిఒ కోరిందని గొన్‌స్లేవ్ చెప్పారు. రోహింగ్యా శరణార్థులు యుఎన్‌హెచ్‌సిఆర్ (యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్) కార్డులు కలిగిఉన్నారు కాబట్టి వారికి ఆధార్‌కార్డులు లేవన్నారు. వారికి ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులలోకి ప్రవేశం లేదు కాబట్టి వారు ఆధార్ కార్డులు కోరుతున్నారని ఆయన తన అభ్యర్థనను సమర్పించారు. రోహిం గ్యా శరణార్థులు క్యాంపులలో లేదా రెసిడెన్షియల్ కాలనీలలో నివసిస్తున్నారా అనే వివరాలను ప్రత్యేకంగా నిర్దేశిస్తూ వారుండే స్థలాలను ఎన్‌జిఒ తప్పనిసరిగా అఫిడవిట్‌లో తెలియజేయాలని ధర్మాసనం తెలియజేసింది. సీనియర్ న్యాయవాది కొలిన్ గొన్‌స్లేవ్ మాట్లాడుతూ ఢిల్లీలోని షాహీన్ బాగ్, కాలిందికుంజ్, ఖజూరీ ఖాస్ ఏరియాలలో రోహింగ్యా శరణార్థులు నివసిస్తున్నారని చెప్పారు. షాహీన్ బాగ్, కాలింది కుంజ్‌లోని స్లమ్ ఏరియాలలో రోహింగ్యా శరణార్థులు నివాసం ఉంటున్నారు. ఖజూరీ ఖాస్‌లో అద్దె ఇళ్లల్లో వారు నివసిస్తున్నారు అని తన అభ్యర్థనను సమర్పించారు. ప్రజాప్రయోజనాల వ్యాజ్యం (పిల్)లో ఒకరు పేర్కొన్న ప్రకారం వారు క్యాంపులలో నివసిస్తున్నారా లేదా వారి పునరావాస స్వభావం గురించి అర్థం చేసుకునేందుకు ఈ ప్రశ్నలను అడిగినట్లు అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. రోహింగ్యా శరణార్థులు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులలోకి ప్రవేశించేందుకు అనుమతిని మంజూరు చేసేలా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని గొన్‌స్లేవ్స్ అభ్యర్థనను సమర్పించారు. ఆధార్‌తో సంబంధం లేకుండా ఐడి ప్రూఫ్‌పై రోహింగ్యా శరణార్థుల పిల్లలందరికీ 10, 12తరగతులు సహా గ్రాడ్యుయేషన్ పరీక్షలలో పాల్గొనేలా అడ్మిషన్లు మంజూరుచేసేలా అధికారులకు అనుమతిచ్చేలా దిశానిర్దేశం చేయాలని ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. పౌరసత్వంతో సంబంధం లేకుం డా రోహింగ్యా శరణార్థులకు కూడా ఇతర పౌరులకు అందుతున్న ప్రభుత్వ ప్రయోజనాలైన ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత ఆరోగ్యసేవలు, అంత్యోదయ అన్న యోజన పథకం కింద ఆహారధాన్యాల రాయితీలు, ఆహార భద్రత కల్పించాలని పిల్‌లో కోరారు.

# ఇక పంజాబ్‌పై దృష్టి!

ఢిల్లీ ఓటమితో ఆప్‌పై పరిశీలకుల విశ్లేషణ

**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి అనంతరం ఇక ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) తన ప్రాభవాన్ని పెంచుకునేందుకు పంజాబ్‌పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఢిలీ తరహా అభివృద్ధి ఆప్‌కు అచ్చిరాకపోవడంతో, ఇక పంజాబ్‌లో అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఏర్పడింది. శనివారం వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలు అధికార ఆప్‌ను దిగ్భ్రాంతికి గురి చేశాయి. ఢిల్లీ ఓటమితో ఇక ఆప్‌కు పంజాబ్‌లో మాత్రమే అధికారం మిగిలింది. 2027లో పంజాబ్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆప్‌ను ఓడించేందుకు విరుచుకుపడతాయనడంలో సందేహం లేదు. ఢిల్లీలో అనూహ్య ఓటమితో పంజాబ్‌లోనైనా అధికారాన్ని నిలుపుకునేందుకు ఆప్ ఇక అక్కడి అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడం మేలని విశ్లేషకులు సూచిస్తున్నారు. 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ 117 సీట్లకుగాను 92 సీట్లు గెలుచుకుని సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ సందర్భంగా ఆప్ ఢిల్లీ తరహా అభివృద్ధిని పేర్కొంటూ పంజాబ్‌లో అధికారాన్ని కైవసం చేసుకుంది. ఉచిత విద్యుత్, మహిళలకు నెలకు రూ.1,000 పారితోషికం, మెరుగైన వైద్య సదుపాయాలు, విద్యా రంగంలో అభివృద్ధివంటి ఉచితాలను హామీగా ఇచ్చి అధికారం చేజిక్కించుకుంది. ఢిల్లీ ప్రజలు ఆప్ హామీలను నెరవేర్చడం అసాధ్యమని భావించి ఈసారి ఆ పార్టీని ఓడించారని పంజాబ్ వర్శిటీ పొలికల్ సైన్స్ ప్రొఫెసర్ రాంకి రామ్ పేర్కొంటూ, పంజాబ్‌లోనూ అదే తరహా పాలన అందిస్తామని ఆప్ పేర్కొన్నదని, అయితే హామీలను నిలబెట్టుకునేందుకు ఆప్ కృషి చేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్ అభివృద్ధి మోడల్‌ను తిరస్కరించినపుడు, పంజాబ్ ప్రజలు అదే తరహా అభివృద్ధిని ఎలా సమ్మతిస్తారని రాంకి పేర్కొన్నారు. ఢిల్లీలో ఏ తరహా అభివృద్ధిని ఆప్ పేర్కొన్నదో, పంజాబ్‌లోనూ అదే తరహా మోడల్‌ను హామీ ఇచ్చారని, ఢిల్లీ అభివృద్ధి మోడల్‌కు ఏ గతి పట్టిందో, పంజాబ్‌లోనూ అదే గతి పడుతుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ప్రమోద్‌కుమార్ వ్యాఖ్యానించారు. పంజాబ్‌కు ప్రత్యేకమైన అభివృద్ధి మోడల్‌ను ప్రవేశపెట్టాలని, ఢిల్లీ తరహా మోడల్ పంజాబ్‌లో మనలేదని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలు ఆప్‌కు గుణపాఠం నేర్పడమే గాక, పంజాబ్‌లోని ప్రతిపక్షాలకు అధికార పార్టీని సవాల్ చేసే అవకాశాన్ని కల్పించాయని పరిశీలకులు అంటున్నారు. 'ప్రస్తుతం పంజాబ్‌లో ఎన్నికల వాతావరణం నెలకొన్నది. ఆప్ తన దృష్టినంతా ఇపుడు పంజాబ్‌పై కేంద్రీకరించింది. పంజాబ్‌లో ఆప్ తన స్థానాన్ని సుస్థిరపరచుకోవడమేగాక, ఎన్నికలలోపు తమ ఎమ్మెల్యేలను ఇతర పార్టీలు ఆకర్షించుకోకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. పార్టీ పటిష్టతకు అధినేత కేజ్రీవాల్ రోజువారీ వ్యవహారాలలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది' అని కుమార్ పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో సీఎం భగవంత్ మన్ సహా పంజాబ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రచారంలో పాల్గొన్నారు. పంజాబ్‌లో 50 వేల మందికి ఉపాధి కల్పించామని, 300 యూనిట్ల ఉచిత విద్యుత్, 850 మొహల్లా క్లినిక్‌ల ఏర్పాటు, ప్రైవేట్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను కొనుగోలు చేసినట్టు చెప్పుకున్నారు. ముఖ్యంగా సీఎం భగవంత్ పలు రోడ్ షోలలో పంజాబ్‌లో ప్రజలకోసం ఆప్ చేసిన పనులను వివరించి ఓట్లను అభ్యర్థించారు. కాగా పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రతిపక్షాలు లా అండ్ ఆర్డర్ క్షీణత, పెరుగుతున్న అప్పుల భారం, డ్రగ్ దందా వంటి అంశాలను ఆయుధాలుగా వినియోగించుకోనున్నాయ. ఆప్ పార్టీ అబద్ధాలను, మోసాలను ఢిల్లీ ప్రజలు ఎండగట్టారని పంజాబ్ ప్రతిపక్షాలు ఆప్‌పై ధ్వజమెత్తుతున్నాయి. మన్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ఓటర్లను వంచించిందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. 2024 లోక్‌సభ ఎన్నికల తరువాత ఆప్‌కు ఢిల్లీ ఓటమి రెండో దెబ్బ. నాటి ఎన్నికలలో పంజాబ్‌లో 13 లోక్‌సభ స్థానాలకు ఆప్ కేవలం మూడు సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. రానున్న పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ అధికారం నిలుపుకోవాలంటే ఆప్ ఇప్పటినుంచి ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని పరిశీలకులు అంటున్నారు.

# ప్రజాప్రతినిధులు, మాజీలు
# క్రిమినల్ కేసుల విచారణను అడ్డుకుంటున్నారు

వేగంగా పూర్తి చేసేందుకు ఆదేశించాలని సుప్రీంకు వినతి

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ప్రస్తుత చట్టసభలలో ఉన్న సభ్యులు, మాజీలపై ఉన్న 5,000 కేసులను సత్వరం విచారించి పరిష్కరించేందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలని సుప్రీంకోర్టులో ఒక అఫిడవిట్ దాఖలైంది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా పెద్దసంఖ్యలో క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండటంతో ఈ కేసులను వేగంగా పరిష్కరించాలని కోరుతూ ఒక ప్రజా ప్రయోజనాలవ్యాజ్యం గతంలో దాఖలైంది. ఈ వ్యాజ్యానికి సబంధించి సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియాను సుప్రీంకోర్టు తమ తరపున మధ్యవర్తిగా నియమించింది. ఆయన ఈ కేసు పూర్వపరాలు తనిఖీ చేశారు. "ఈ 5,000 కేసుల్లో నిందితులుగా ఉన్న చట్టసభ సభ్యులు, మాజీ సభ్యులు వీటి దర్యాప్తు, కేసుల విచారణ ముందుకు కదలకుండా అడ్డుకుంటున్నారు. ఈ కేసులు ఒక్క అడుగు కూడా ముందుకు పడకుండా తీవ్ర ప్రభావం చూపిస్తున్నారు, ఈ చట్టసభ సభ్యులు అందరూ తమ అధికారాన్ని ఉపయోగించి విచారణ పూర్తికాకుండా అడ్డం పడుతున్నారు" అని అడ్వకేట్ విజయ్ హన్సారియా ఒక తాజా అఫిడవిట్ సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. కేసుల విచారణలో ప్రాసిక్యూషన్ సమర్థవంతంగా స్పందించడం లేదని, సాక్ష్యులు నిర్ణీత తేదీల ప్రకారం కోర్టుకు హాజరయ్యే విషయంలో కఠిన చర్యలు తీసుకోవడంలేదని, సాక్ష్యులు సకాలంలో హాజరుకాకపోతే సాక్ష్యాలను నమోదు చేసే ప్రక్రి య పెండింగ్‌లో ఉండిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దేశంలోని వివిధ కోర్టుకు సుప్రీంకోర్టు తాజాగా కఠిన ఆదేశాలు, మార్గదర్శకాలు జారీ చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న కేసుల్లో 2000 క్రిమినల్ కేసులు విచారణ చేయాలని ప్రత్యేక కోర్టులు 2023 నాటికి నిర్ణయించినట్లు గత ఏడాది ఏప్రిల్‌లో హన్సారియా సుప్రీంకోర్టుకు చెప్పారు. సుప్రీంకోర్టు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణలను దృష్టిలో పెట్టుకుని 2023 నవంబరు 9న ఒక ముఖ్యమైన తీర్పు చెబుతూ, ఐదువేలకు పైగా ఉన్న క్రిమినల్ కేసుల విచారణలను వేగంగా పూర్తయ్యే విధంగా తనిఖీ చేసేందుకు హైకోర్టులు ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటు చేయాలని పేర్కొంది. అరుదైన సందర్భాలలో తప్ప ఈ కేసులను ప్రత్యేక కోర్టులు వాయిదా వేయకూడదని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టులు, జిల్లా కోర్టులు, ప్రత్యేక కోర్టులకు అనేక మార్గదర్శకాలు జారీ చేసింది. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత చట్టం సెక్షన్ 346 (పాత సిఆర్‌పిసి సెక్షన్ 309) కింద మూడేళ్ళకుపైగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులపై రోజువారీ తనిఖీ, పర్యవేక్షణ ఉండాలని ఆదేశించింది. "భారీసంఖ్యలో కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి, వీటిల్లో వేల కేసులు దశాబ్దాలుగా ముందుకు కదలకుండా మూలపడి ఉన్నాయి, చట్టసభల్లో సభ్యులు ఎంత తీవ్ర ప్రభావం చూపిస్తున్నారో దీన్నిబట్టే అర్థం అవుతున్నది, కేసుల విచారణ పూర్తి కావడం లేదు" అని హన్సారియా పేర్కొన్నారు. ఏవైనా కేసుల్లో శిక్షలు పడిన రాజకీయ నాయకులు జీవిత కాలంపాటు రాజకీయాల్లోకి వెళ్ళకుండా నిషేధం విధించాలని కోరుతూ న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయ 2016లో దాఖ లు చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం విచారణకు తీసుకోనున్నది. ఓటర్ల పోలింగ్ హక్కుల కోసం పోరాడే సంస్థ "అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్" ఇచ్చిన నివేదిక ప్రకారం, ప్రస్తుత లోక్‌సభలో 543 మంది సభ్యులకుగాను 251 క్రిమినల్ కేసులుదాఖలయ్యాయి. వీటిల్లో 170 క్రిమినల్ కేసులు అత్యంత ప్రమాదకరమైనవి. పైగా వారికి ఐదేళ్ళకంటే ఎక్కువకాలం జైలుశిక్ష పడటానికి అవకాశం ఉన్న కేసులు. హన్సారియా తన అఫిడవిట్‌లో ఈ వివరాలు పేర్కొన్నారు. ఈ కేసుల విచారణ పూర్తి కాకపోవడానికి ఇంకా అనేక కారణాలున్నాయని పేర్కొన్నారు.



## శ్రమకు తగిన వేతనం ఇవ్వాలి

### ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ యాదవ్

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** నిత్యం పెరుగుతున్న నిత్యావసరాల వస్తువుల ధరలకు అనుగుణంగా,రైస్‌మిల్ హమాలీల శ్రమకు తగిన వేతనాన్ని ఇవ్వాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జగ శ్రీనివాస్ యాదవ్ రైస్‌మిల్స్ యాజమాన్యాన్ని కోరారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణ రైస్‌మిల్స్ లో పనిచేస్తున్న హమాలీల కూలీ ధరల ఒప్పందం ముగియడంతో, నూతన హమాలీల ధరల ఒప్పందం చేసుకొనుటకై ముత్తినేని కోటయ్య రైస్‌మిల్‌లో రైస్‌మిల్స్ యాజమాన్యం,యూనియన్ నాయకులతో చర్చలు జరిగాయి. చర్చలలో జడ శ్రీనివాస్ పాల్గొని హమాలీల పక్షాన మాట్లాడినారు. హమాలీలు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులను గురించి రైస్‌మిల్స్ యాజమాన్యాలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని వెంకటేశ్వరరావు,పొనుగుపాటి వెంకటేశ్వరరావు,చిన్నం సురేష్,బోగాల శ్రీనివాస్ రెడ్డి,నోముల సీతారామయ్య,విశ్వనాధం శ్రీనివాస్,పారేపల్లి సత్యనారాయణ,విచ్చ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** కాపుగల్లు గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పాండురంగారావు మిత్రమండలి చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ ఎంఎల్‌ఏ పద్మావతిరెడ్డి, కోదాడ మాజీ ఎంఎల్‌ఏ వేనేపల్లి చందర్‌రావు లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ముత్తవరపు లక్ష్మమ్మ, సుబ్బారావుల జ్ఞాపకార్థం పాండురంగారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో కాపుగల్లు ప్రజలకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ పేద ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలందించే లక్ష్యంగా ముత్తవరప పాండురంగారావు చూపుతున్న ఔదార్యం మరువలేనిదని అన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, సామినేనిప్రమీల, డాక్టర్లు జాస్తి సుబ్బారావు, రామారావు, శ్యామ్, రావెళ్ల సీతరామయ్య, వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు పాల్గొన్నారు.

## నక్సల్స్ పేరుతో ఆదివాసీలను హతమరుస్తున్న కేంద్ర ప్రభుత్వం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్(గరిడేపల్లి):** అటవి సంపదను అంబానీ, ఆదాలనీలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం అడవుల్లో నక్సల్స్ పేరుతో ఆదివాసులను హతమరుస్తుందని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశానికి గొప్ప రాజ్యాంగం ఉందని, ఎవరైనా దేశ వ్యతిరేక, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే రాజ్యాంగం ప్రకారం చట్టపరంగా శిక్షించాలే తప్పా ఈ విధంగా నరేమేధం సృష్టించడం సరైంది కాదన్నారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో కాపు కాచే సైనికులను, విదేశీయులతో యుద్ధం చేసే సైనికులను, అవడుల్లో దించి మన దేశ పౌరులైన ఆదివాసులను, నక్సల్స్ ను హతమార్చడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన ఈ నరమేధాన్ని ఆపి అటవి ప్రాంతంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలన్నారు.

## 12నెలల వేతనం ఇవ్వాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు 12నెలల వేతనం ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బస్కూరి కెపి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో టిపియుఎస్ 2025 కార్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిల్లలమర్రి కలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు బచ్చలకూరి జానయ్య, మహేష్ యాదవ్, శెట్టి రాజశేఖర్, రమేష్, సోమరాజు, వెంకన్న, లక్ష్మణ్, బాలకృష్ణ, లక్ష్మణ్, నాగరాజు పాల్గొన్నారు.

## నేడు సీతారాముల కళ్యాణం

**ప్రజాపక్షం/ఎర్రవల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా, ఎర్రవల్లి మండలం బీచుపల్లి పుణ్యక్షేత్రంలో కృష్ణానది సమీపాన వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం లో సోమవారం రోజున పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణము అంగరంగ వైభోవంగా జరుగును. కళ్యాణమును భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించి ఆనందించగలరని, కోరుతున్నాము కళ్యాణం తదనంతరం దేవాలయమును విచ్చేసిన భక్తులకు కళ్యాణమునకు విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం పాలకమండలి వారు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ శ్రీ సురేంద్ర రాజు తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలింపు



**ప్రజాపక్షం/ఉండవెల్లి :** ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు ఎర్ర మట్టి తరలిస్తూన్న అడిగినాధుడే కరువయ్యాడని విమర్శలున్నాయి. రెండు రోజుల నుంచి ప్రభుత్వ ల్యాండ్ ద్వారా రాలంపాడు సూల్తానాపురం ఎర్ర మట్టిని అల్లంపూర్ చౌరస్తా లోని రియల్ ఎస్టేట్ కు వెంచర్లకు మట్టిని తరలిస్తున్నారు. అలాంపూర్ మండలంలోని అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎర్రమట్టి దండ మూడు పూల ఆరుకాయలుగా కొనసాగుతుంది. రోడ్లన్నీ దెబ్బతిని దుమ్ము లేపుతుంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కి గండిపడి మట్టి అంత తరలిపోతోంది. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొని తరలించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉసిరిలే వర్రె వాగుపై బ్రిడ్జి నిర్మాణం

### సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ఏశాల డిమాండ్



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామం నుండి భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారి ఉసిరిలే వర్రె వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం బస్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రజలచే సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపురం గ్రామానికి సమీపంలో ఉన్న ఉసిరిలే వర్రె వాగును భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 25 సంవత్సరాల క్రితం గెలిచిన మండల ప్రాదేశిక సభ్యులు ఏషాల అశోక్ పూర్తిస్థాయిలో పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సంవత్సరం క్రితం వాగుపై పెద్ద రంధ్రం పడిన పట్టించుకున్న నాథుడు లేదని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం బస్వాపురం రిజర్వాయర్ నుండి నీళ్లు విడిచిపెట్టడంతో ఇట్టి వాగుపై నుండి నీరు వెళ్లడంతో రాకపోకలు నిలిచి పోయినాయని అన్నారు. వర్షాకాలంలో పెద్ద వర్షం పడితే నీళ్లు పైకి రావడంతో ప్రయాణికులకు అలాగే వ్యవసాయ పొలాల దగ్గరికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారి వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం సంబంధిత అధికారులు ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ చూపి బ్రిడ్జి నిర్మాణం కోసం డబ్బులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు శాఖ కార్యదర్శి చిక్క బిక్షపతి మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ వార్డ్ మెంబర్ రాసాల కృష్ణ గ్రామ ప్రజలు పులి లక్ష్మీ నరసయ్య మర్రి వెంకటేశం హరిలాల్ రాంపల్లి సత్తయ్య రాసాల శ్రీశైలం ఉడుత రామచంద్రయ్య మచ్చ శ్రీను రాసాల బుచ్చయ్య కస్తూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని ప్రకటించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఉద్యోగ, ఉపాధ్యాయులలకు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని టిడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం సోమయ్య కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహించిన మద్దిరాల మండల విద్యాధికారి తండు వెంకటనారాయణ ఉద్యోగ విరమణ అభినందనలో సభలో పాల్గొని మాట్లాడారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, జెల్లా ప్రసాద్, వనమాల వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటేశ్వర్లు, కె వేణు, సింహాద్రి, క్రాంతి కుమార్, ఆనంద్ భాస్కర్ పాల్గొన్నారు.

## అబ్బాస్ బీ మృతి సిపిఐకి తీరని లోటు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమర యోధులు, తెలంగాణా రైతాంగ పోరాట యోధులు లాల్ మహ్మద్ భార్య అబ్బాస్ బి(106) ఆదివారం మృతిచెందగా సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత కమ్యునిస్టు పార్టీ ఆధ్వర్యంలో లాల్ మహ్మద్ తోపాటు తెలంగాణ సాయుధ పోరాటంలో అబ్బా స్ బీ పార్టీ కోసం పని చేశారనీ,ఆ సమయంలో భర్తకు సహకారంగా ఉంటూ రజాకార్ల చెర నుండి కమ్యూనిస్టులను కాపాడుతూ రజాకార్లు ఇంటికి వచ్చి లాల్ మహ్మద్ గారిని కాల్చివేయడానికి వచ్చినపుడు చాలా సార్లు దాచి కమ్యూనిస్టులకు ఎంతో ధైర్యవంతంగ ధైర్య సాహసాలు చూపారనీ, నాటీ నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారు. నేటికి వారి కుమారులు మనవడు పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ ఉన్నారని, వారి మనవడు కామ్రేడ్ మహ్మద్ నయీమ్ గ్రామ శాఖ కీలక బాధ్యతలతో పాటు యువజన సంఘంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ పాల్గొన్నారు.

# అసంపూర్తిగా సమీకృత మార్కెట్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపులో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులను ప్రారంభించిన సమీకృతమార్కెట్ పిల్లర్ల వరకు మాత్రమే చేపట్టడంలో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పట్టణంలో కూరగాయలు, మాంసాహారం, చేపలు, పండ్లు ఒకే చోటే విక్రయించాలనే ఉద్దేశ్యంతో సుమారు రూ.4.50కోట్లతో సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణ పనులకు అప్పటి విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌ల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. కేవలం రూ.80వేలు రావడంతో పనులు కొనసాగించారు.త చేపిన పనులకు ఇంకా మిగిలిన బిల్లులు రాకపోవడంతో పనులను ఆపేవారు. పిల్లర్ల వరకు నిర్మాణ పనులు జరిగినా అడవిలా మొలచిన పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా పిల్లర్ల మధ్య, పొదల చాటున అసాంఘీక కార్యకలాపాలు సాగుతున్నాయి. ఆకతాయిలు, మందుబాబులు మద్యం సేవించే అడ్డాగా, బహిర్భూమిగా మారింది. ఇప్పటికైనా అధికారులునిర్మాణ పనులు చేపట్టి ఫుట్‌పాత్ వ్యాపారులకు ఉపాది కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



## కృష్ణ హత్య నిందితులను శిక్షించాలి

### సామాజిక అధ్యాయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రేమ వివాహం చేసుకున్న వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సామాజిక అధ్యాయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టిపిటిఎఫ్ కార్యాలయంలో కుల, మతాంతర ప్రేమ వివాహాలలో పరువు హత్యను నివారించడం ఏలా అనే అంశంపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాల బంటి కుటుంబానికి భద్రత కల్పించాలన్నారు. బంటి భార్య భార్గవికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో తక్షణ ఆర్థికసాయం అందించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం 1989ని అమలు చేయాలని, బంటి హత్య కేసును పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేండ్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు నారబోయిన వెంకట్, డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, దంతాల రాంబాబు, పేర్ల నాగయ్య, రేపాక లింగయ్య, షేక్ కరీం, ఉమర్, వీరన్న, కె సైదులు, కిరణ్, వెంకన్న, బుద్ద సత్యనారాయణ, భాస్కర్, నాగయ్య పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** నకిలీ వరి విత్తనాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని న్యూ బంజారహిల్స్ తండాలో నకిలీ వరి విత్తనాల వరి పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అనేక గ్రామాల్లో నకిలీ విత్తనాలతో వరి పైరు పొట్టదశలో ఎదుగుదల లేక పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం పంట పొలాలను సందర్శించి నష్టపరిహారం ఎకరాకు రూ. 30వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, రైతులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల్లో కూలీ రేట్లు పెంచాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడలోని రైస్ మిల్లుల్లో పనిచేసే మిల్లు కార్మికులకు డైలీ కూలీ రేట్లు పెంచాలని ది మిర్యాలగూడ పార్‌బాయిల్డ్ మోడ్రన్ రైస్, ఆయిల్,దాల్‌మిల్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో పలువురు కార్మికులు ఆదివారం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌లో వినతిపత్రం అందచేసి మాట్లాడారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో చాలిచాలని కూలీ రేట్లతో ఇల్లు గడవడం కష్టంగాఉందని ఇప్పటికైనా రైస్‌మిల్లర్స్ యాజమాన్యాలు స్పందించి కూలీరేట్లను పెంచాలని కోరారు. రోజు వారి కూలీ షిఫ్ట్‌కు రూ.900, నైట్ షిఫ్ట్‌కు రూ.950, ఆదివారం పనిచేసినట్లయితే అదనంగా రూ.250, వార్షిక బోనస్ ప్రతి ఒక్కరికి రూ.3500, ప్రతి ఒక్కరికి ఈఎస్ఐ, పీఎఫ్ అందించాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పొనుగోటి వెంకటేశ్వర్‌రావు, ముక్కెర అంజిబాబు, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నరసింహాను పరామర్శించిన గోదా శ్రీరాములు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** యాదగిరిగుట్ట పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు సుపరిచితుడు డబ్బులకు ఆశపడకుండా అన్ని వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించారు. వారి కుమారుడు డాక్టర్ గిరి వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సహకారం అందించారు. మంచి పేరు ప్రతిష్టలు కలిగిన డాక్టర్ నరసింహ చారి గత 2 సంవత్సరాలుగా ఆరోగ్యం బాగా లేనందున వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు వారి ఇంటికి ఆదివారం వెళ్లి వారితో పాటు వారి కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా రెండు పర్యాయాలు కొనసాగారు. వారందరినీ కలిసి సేవలను అభినందించారు. శ్రీరాములు తో పాటు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బురి శ్రీధర్ కూడా ఉన్నారు.



## మా కన్న బిడ్డల కంటే ఎక్కువ 'రాజన్న'

### 216 మందికి కంటి ఆపరేషన్ చేయించిన సుశీలమ్మ ఫౌండేషన్



**ప్రజాపక్షం/ మునుగోడ :** కడుపున పుట్టిన బిడ్డలే పట్టించుకోని ఈ రోజుల్లో కడుపులో పుట్టకపోయిన కన్న బిడ్డ కంటే ఎక్కువగా మాకు కనుచూపు తో బాధపడుతున్న మమ్మల్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తన తల్లి పేరు మీద సుశీలమ్మ ఫౌండేషన్ తో వైద్య సేవలు చేయించి మాకు కనుచూపు తీసుకొచ్చిన మా పెద్ద కొడుకు రాజగోపాల్ రెడ్డి అని మునుగోడు మండల ప్రజలు మెచ్చుకుంటున్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన తల్లి పేరు మీద సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి చూపుతో బాధపడుతున్న మునుగోడు మండల ప్రజలకు తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో జనవరి 19న ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసి 1058 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపు మందగించిన 216 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. అంతటితో ఆగకుండా ఆపరేషన్ చేయించిన వాళ్లకి మళ్లీ ఆదివారం ఆపరేషన్ చేసిన కన్ను ఎలా ఉంది అని ఎమ్మెల్యే దగ్గరుండి పరీక్షలు చేయించారు. కేవలం ఆపరేషన్లు చేయించిన వారికి మాత్రమే వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపినప్పటికీ కొత్తగా వచ్చిన 310 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.వీరిలో 124 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించగా 58 మందిని వెంటనే ఆపరేషన్ కోసం ఒక బస్సు ను ఏర్పాటు చేసి హైదరాబాద్ పంపించారు మిగతా వారిని మంగళవారం ఆపరేషన్ కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్తామని వచ్చిన ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అందరిని పరిశీలించి వారి కంటిచూపు మెరుగయ్యేంతవరకు వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు.

# జల్లాపురం మిర్చి రైతులను ఆదుకోండి

### క్వింటాలుకు రూ. 25 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్‌కు శాంతకుమార్ విజ్ఞప్తి



**ప్రజాపక్షం/మానవపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామం ఈ గ్రామంలో ఈ సంవత్సరం దాదాపు 7 వందల ఎకరాల దాక సొంత భూమి కలిగిన రైతులు, కౌలు రైతులు మిర్చి పంటలు వేసి పండించడం జరిగిందని, సామాజిక కార్యకర్త శాంతకుమార్ అన్నారు. మిర్చి పంటకు క్వింటాలుకు రూ.25 వేలకు తక్కువ లేకుండా ధరలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి అలాగే జిల్లా కలెక్టర్ జల్లాపురం గ్రామ రైతుల తరుపున డిమాండ్ చేశారు. మిర్చి పంటను విదేశాలకు ఎగుమతి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మిర్చి రైతులు ప్రయోజనాలకు కాపాడాలని పేర్కొన్నారు. రైతు ఒక ఎకరాని దుక్కిదున్ని విత్తనం వేసిన నాటి నుండి ఒక ఖర్చు అయితే విత్తనం మొలిచిన నాటి నుండి పంట కాపు చేతికి వచ్చేంత వరకు మొక్క అడుగు భాగాన ఫెర్టిలైజర్ ఆకుల పైన స్ప్రే మందులు మొక్క ఎదుగులకు పంట కాపు పట్టడానికి ఇలా 9 రౌండ్ల వరకు బలమైన మందులు వాడి ఒక్కో రౌండుకు రైతు 30 వేలు ఖర్చు చేసి పండించారు. ఈ సంవత్సరం మిర్చి పంటకు నల్లతామర. ఎమిని వైరస్ వంటి తెగుళ్లు వచ్చి దిగుబడి తగ్గిందన్నారు. విత్తనం మొదలు పంట కోత వరకు ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఇతర పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగి ఎకరాకు రెండున్నర లక్షలకు పైగానే పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందన్నారు. మిర్చి రైతులు దిక్కుతోచని తగ్గిపోవడం పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవడం, మార్కెట్లో ధరలు కూడా పడిపోవడంతో మిర్చి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. 2023 డిసెంబరులో క్వింటాలు రూ. 23 వేలు నుంచి రూ. 26 వేల వరకు ధర పలికిందని, ఇప్పుడూ రూ. 9 వేల నుంచి రూ.9 వేల నుంచి రూ.12 వేల మధ్యలో ధర పలుకుతోందన్నారు. ఈ ఏడాది పండిన పంటను నిల్వ చేసేందుకు ఈ గ్రామంలో ప్రభుత్వ గిడ్డంగుల సరిపడా స్థలం కూడా లేదన్నారు. ఈ పరిస్థితుల్లో క్వింటాలుకు కనీసం రూ.25 వేలు ధర వస్తే కానీ మిర్చి రైతుకు గిట్టుబాటు కాదన్నారు.

## శత సహస్ర సూర్య నమస్కారాల పోటీలో పేట యువకుడి ప్రతిభ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 9న రథసప్తమి సందర్భంగా వ్యాస మహర్షి యోగా సోసైటీ వారు సిద్ధిపేటలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సహస్ర సూర్య నమస్కారాల పోటీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన దేశగాని ఉప్పలయ్య 25 సంవత్సరాల పైబడిన విభాగంలో 1052 సూర్య నమస్కారాలు, గరుడాచలం భాను ప్రసాద్ 25 సంవత్సరాల లోపు విభాగంలో 852 సూర్య నమస్కారాలు చేసి మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ పోటీల్లో 1484 మంది పాల్గొనగా 4లక్షల 2వేల 154 సూర్య మనస్కారాలు చేసి వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించారు. ప్రతిభ కనబర్చిన ఉప్పలయ్య, భాను ప్రసాద్‌లను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.



## 14 మంది భారత జాలర్లను అరెస్టు చేసిన శ్రీలంక నేవీ

**కొలంబో :** శ్రీలంక నౌకాదళం 14 మంది భారత జాలర్లను అరెస్టు చేసింది. చేపలు పట్టే వారి బోట్లను స్వాధీనం చేసుకుంది. శ్రీలంక సముద్ర జలాలలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించినందుకు వారిని అరెస్టు చేసినట్లు శ్రీలంక నావికాదళం ఆదివారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. శనివారంనాడు ఉత్తర మన్నార్‌లోని సముద్ర ప్రాంతంలో ప్రత్యేక తనిఖీల సందర్భంగా వీరిని అరెస్టు చేశారు. ఇద్దరు భారత జాలర్ల బోట్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా శ్రీలంక జలాలలో ప్రవేశిస్తున్న విదేశీ జాలర్లను పట్టుకునేందుకు శ్రీలంక నౌకాదళ గస్తీ బృందాలు రోజువారీ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అరెస్టు చేసిన జాలర్లను ఇరనతీవు ఐలాండ్‌కు తీసుకువెళ్ళారు. వారందరినీ కిలినోచిలోని మత్స్యశాఖ సహాయ సంచాలకుడికి స్వాధీనం చేస్తారు. ఆయన వారిపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని శ్రీలంక నావికాదళం ప్రకటనలో తెలిపింది. గతంవారంలో కూడా ఇదేవిధంగా శ్రీలంక అధికారులు 10మంది భారత జాలర్లను అరెస్టు చేశారు. ఒక బోటును కూడా స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ ఏడాది అరెస్టయిన భారత జాలర్ల సంఖ్య 24కు పెరిగింది. భారత్‌–శ్రీలంక మధ్య జాలర్ల సమస్య తీవ్రమైన సమస్యగా ఉంది. అక్రమంగా తమ జలాల్లోకి ప్రవేశిస్తున్నారన్న ఆరోపణలపై భారత జాలర్లపై కాల్పులు జరుపుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. 2024లో శ్రీలంక నావికాదళం మొత్తం 529 మంది భారత జాలర్లను అరెస్టు చేసింది.

## చెట్టుకు వేలాడుతూ పాఠశాల బాలికల మృతదేహాలు



**భువనేశ్వర్:** స్కూల్ డ్రెస్‌లో ఉన్న ఇద్దరు బాలికల మతదేహాలు చెట్టుకు వేలాడుతూ కనిపించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అది చూసి స్థానికులు షాక్‌కు గురయ్యారు. ఈ ఘటన ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఈ నెల ఆరో తేదీన స్థానిక స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు అదశ్యమయ్యారు. స్కూల్ నుంచి వారు ఎంతకూ ఇంటికి తిరిగిరాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు అన్ని చోట్లా వెతికారు. ఎక్కడా కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, శనివారం స్కూల్ డ్రెస్‌లో ఉన్న బాలికల మతదేహాలు అటవీ ప్రాంతంలోని చెట్టుకు వేలాడటాన్ని స్థానికులు గమనించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. బాలికల మతదేహాలను పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక లారీ బోల్తా.. నలుగురి మృతి

**పాలన్‌పూర్(గుజరాత్) :** ఇసుక లారీ బోల్తాపడి నలుగురు మృతి చెందిన సంఘటన గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో జరిగింది. ముగ్గురు మహిళలు, ఒక పసివాడు ఈ సంఘటనలో మరణించారు. శనివారం సాయంత్రం కొందరు శ్రామికులు రోడ్డు నిర్మాణ పనిలో ఉండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇసుక లోడుతో వెళుతున్న లారీ ఒక ఇరుకు మార్గంద్వారా వెళ్లేందుకు ప్రయత్నించగా అదుపుతప్పి బోల్తాకొట్టి అక్కడే ఉన్న కార్మికులపై పడిందని డిఎస్‌పి ఎస్.ఎం. వరోతరియ వెల్లడించారు. మృతుల దేహాలను బయటకు తీసేందుకు రెండు గంటలు శ్రమించారు. తీవ్రంగా గాయపడిన బాధితులను ఆస్పత్రికి తరలించగా అప్పటికే వారు మరణించినట్టు వైద్యులు ధృవీకరించారు. మృత దేహాలను పోస్టు మార్టంకు పంపినట్టు, మృతులను గనవ(24), సోనాల్‌బెన్(22), ఇలాబెన్ భభోర్(40), రుద్ర (2)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# ఇక ట్రాఫిక్ సాఫీ మార్గాలుగా రహదారులు

ట్రాఫిక్ చిక్కుముళ్ల నుంచి నగరవాసుల విముక్తే లక్ష్యం
హెచ్ - సిటీ ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన సర్కార్
రూ.7032 కోట్లతో ఫ్లైఓవర్లు, రహదారుల విస్తరణ ప్రణాళికలు
క్షేత్ర స్థాయిలో పర్యటించిన జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాదను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధికి పలు మార్గదర్శకాలు నిర్దేశించారు. ప్రధానంగా ట్రాఫిక్ రద్దీ చిక్కుముళ్ల నుంచి నగర రహదారులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో హైదరాబాద్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ట్రాన్స్‌ఫరెన్సీ(హెచ్‌సిటీ) కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. హెచ్ సిటీ ద్వారా నగర నలువైపులా రహదారుల్లో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు రూ.7032 కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు చేపట్టనున్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి, అక్కడ ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, రైల్వే అండర్ బ్రిడ్జిలతో పాటు రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని నిర్ణయించారు. చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి సమీక్షిస్తూ అధికారులకు తగిన సూచనలతో దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి తన నివాసంలో శనివారం అధికారులతో పనులు చేపట్టేందుకు సమీక్ష నిర్వహించారు.

**ప్రాజెక్టు ప్రాంతాల్లో పర్యటించిన జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి**

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రతిపాదించిన ప్రాంతాల్లో పర్యటించారు. నానల్ నగర్, రేతిబౌలి, ఖాజాగూడ జంక్షన్, ట్రిపుల్ ఐటీ, విప్రో జంక్షన్ డిఎల్‌ఎఫ్ జంక్షన్‌లలో స్థలాలను పరిశీలించారు. ఈ ప్రాజెక్టు పనులకు టెండర్ పక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన భూసేకరణ పనులను పూర్తిచేసి పనులను చేపట్టేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సరోజినీ దేవి కంటి ఆస్పత్రి నుండి రాడ్ సన్ బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 1, చింతల్ బస్తీ మీదుగా ఖైరతాబాద్ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా సరోజినీ దేవి, చింతలబస్తీ వద్ద కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు.

**హెచ్ - సిటీకి రూ.7032 కోట్లు మంజూరు చేసిన సిఎం - ఇలంబర్తి**

ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిహెచ్‌ఎంసికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్నారని చెప్పారు. గ్రేటర్ అభివృద్ధికి కూడా అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. హెచ్ సిటీ ద్వారా రూ. 7032 కోట్ల రూపాయలను మంజూరు చేశారని కమిషనర్ ఇలంబర్తి వెల్లడించారు. ఈ నిధులతో 25 పనుల ద్వారా ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఆర్‌ఓబిల నిర్మాణాలు చేపట్టనున్నామని తెలిపారు. మరో 13 పనులు రోడ్డు విస్తరణ చేపడుతామన్నారు. ఈ పనులకు త్వరితగతిన టెండర్ పక్రియను పూర్తి చేస్తామన్నారు. ఈ పర్యటనలో జిహెచ్‌ఎంసి చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రాములు నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) నామ్య నాయక్ తదితరులు ఉన్నారు.

# మళ్లీ 'కులగణన సర్వే' చేపట్టండి



మేమంతా సర్వేలో పాల్గొంటాం.. కోరిన వివరాలు ఇస్తాం.. : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో మళ్లీ 'కులగణన సర్వే'ను శాస్త్రీయంగా చేపట్టాలని,ఈసారి జరిగే సర్వేలో తామంతా పాల్గొంటామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. ప్రభుత్వం వెంటనే రీ సర్వేకు ఆదేశిస్తే, సర్వేలో కోరిన వివరాలన్నీ తాము ఇస్తామని తెలిపారు. బిసిలకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం నుంచి జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా ప్రజలను జాగృతం చేస్తామని తెలిపారు. బిఆర్‌ఎస్ బిసి నాయకుల సమావేశం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం జరిగింది. సమావేశనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ బిసిల జనాభాను 5.5 శాతం తక్కువగా చూపించారని, 42 శాతం రిజర్వేషన్ల వాగ్దానాన్ని రేవంత్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. కులగణన తప్పుల తడక అని, ఇది చిత్తుకాగితంతో సమానమని మండిపడ్డారు. ఐదున్నర శాతం జనాభా తగ్గించి, దాదాపు 22 లక్షల మంది బిసిలు లేనట్టుగా చిత్రీకరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన అశాస్త్రీయమని, అసంబద్ధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బిసిలకు క్షమాపణ కోరాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాలపైన మండలాలు, గ్రామాల వారీగా మీడియా సమావేశాలను నిర్వహించి ప్రజలను జాగృతం చేయాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ బిసి విభాగం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, వి.శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ మధుసూదనచారి తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండ్రోమెట్రియాసిస్ బాధితులు

వైద్య నిపుణుల ఆందోళన

**ముంబై :** మహిళల్లో ఎండో మెట్రియాసిస్ బాధితుల సంఖ్య పెరుగుతోందని, దీనిని ముందుగానే పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవాలని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి 10మంది మహిళలలో ఒకరు ఈ వ్యాధికి గురవుతున్నారని, వంధత్వానికి దారితీసే ఈ పరిస్థితిపై మహిళల్లో అవగాహన కల్పించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ వ్యాధికి ఇంకా మందు కనుగొనలేదని, వ్యాధి లక్షణాలు కనిపించగానే మహిళలు వైద్యులను సంప్రతించి వైద్యం పొందడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. 'ఎక్కువగా 20–40 ఏళ్ల మధ్య వయసు మహిళలే ఈ సమస్యతో బాధపడుతున్నారు. దీనిపై మహిళల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఆరంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించగలిగితే ఎంతో మేలు. లేకుంటే మహిళలు పునరుత్పత్తి శక్తిని కోల్పోయే ప్రమాదం ఉంది. వారు సుఖప్రదమైన జీవితం గడపలేరు' అని ముంబైకి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పూజ మాధవ్ వెల్లడించారు. గర్భాశయం వెలుపల పెరిగే కణజాలం వల్ల ఎండ్రోమెట్రియాసిస్ సమస్యలు ఏర్పడతాయని, దీనివల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుందని, దానితో పొత్తికడుపులో విపరీతమైన నొప్పి, వాపు కలుగుతుందన్నారు. అది వంధత్వానికి దారి తీసే ప్రమాదం ఉందన్నారు. వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే వైద్యులను సంప్రదిస్తే సరైన వైద్యం అందుతుందన్నారు. వ్యాధి సోకినపుడు అండం విడుదల, ఫలదీకరణం, వాపుపై ప్రభావం చూపుతుందని డాక్టర్ శ్వేత లాల్‌గుడి తెలిపారు. ఎండోమెట్రియాసిస్ వ్యాధిని నిరోధించలేమని, శరీరంలో అదనపు ఈస్ట్రోజెన్ ఉత్పత్తి, హార్మోన్ల అసమానతలు ఎండ్రోమెట్రియాసిస్‌కు దారి తీస్తాయన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానమే దీనికి మందు అని తెలిపారు. రోజూ వ్యాయామాలు చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఒత్తిడిని తట్టుకునే చర్యలు తీసుకోవడం, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని అదుపు చేయవచ్చన్నారు. నగర, గ్రామీణ మహిళలు అనే తేడా లేకుండా ఎండోమెట్రియాసిస్ బారిన పడుతున్నారని డాక్టర్ అనురంజిత పల్లవి తెలియజేశారు. గ్రామీణ మహిళల్లో అవగాహన లేమి, అవిద్య కారణంగా ఎండ్రోమెట్రియాసిస్‌ను గుర్తించలేకపోతున్నారని, తద్వారా ఆరంభ దశలోనే చికిత్స పొందలేకపోతున్నారన్నారు. దీనివల్ల వారు శారీరక పటుత్వాన్ని కోల్పోతూ, మెరుగైన జీవన విధానాన్ని పొందలేకపోతున్నారు. మరోవైపు నగర మహిళల్లో ఆధునిక జీవన విధానం, విపరీతమైన ఒత్తిడి వల్ల ఎండోమెట్రియోసిస్ బారిన పడుతున్నారు. ఈ వ్యాధిని నిరోధించేందుకు మహిళలు వారి ఆరోగ్యంపట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యంలో ఎలాంటి తేడా కనిపించినా వైద్యులను సంప్రతించాలని డాక్టర్ పల్లవి అన్నారు.

## బెంగాల్‌లో పాలన కుళ్లిపోయింది

కేంద్ర మంత్రి ప్రధాన్ ఆరోపణ

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లో పాలన పూర్తిగా కుళ్లిపోయిందని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఆర్.జి.కర్ మెడికల్ కళాశాలలో ఒక వైద్య విద్యార్థని మానభంగం చేసి చంపడం ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో గూండాలు రాజ్యమేలుతున్నారని, వారే సోషల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆదివారం ఇక్కడ ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాన విలేకరులతో మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు ఆందోళనను కలిగించేవిగా ఉన్నాయని అన్నారు. గత యేడాది ఆగస్టు 9 నాటి సంఘటనలో సివిక్ వలంటీర్ సంజయ్ రాయ్ నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు పేర్కొన్నారన్నారు. అయితే ఈ సంఘటనపై బాధిత కుటుంబం, జూనియర్ డాక్టర్లు రాయ్ ఒక్కడే ఈ సంఘనలో నిందితుడు కాదని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని పేర్కొంటున్నారు. టిఎంసి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువతను పోలీసింగ్‌లో భాగస్వాములను చేసింది. అయితే వాలంటీర్లపై తరచూ ఆరోపణలు చెలరేగడం వివాదాస్పదమైంది. బాధిత కుటుంబానికి త్వరలో న్యాయం చేకూరుతుందని ప్రధాన్ అన్నారు. కాగా మరణించిన వైద్య విద్యార్థిని పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మౌన ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్లు, పలువురు నగర ప్రజలు నోటికి నల్లని గుడ్డ కట్టుకుని మౌనంగా ప్రదర్శనలో పాల్గొన్నారు. వైద్య విద్యార్థిని జ్ఞాపకార్థం జూనియర్ డాక్టర్లు 'అభయ క్లినిక్' పేరిట వైద్య శిబిరం నిర్వహించి 110మంది రోగులకు సేవలందించి మొక్కలను అందజేశారు. తమను పోలీసులు హింసిస్తున్నారని, న్యాయం జరిగేవరకు తమ పోరాటం కొనసాగుతుందని జూనియర్ డాక్టర్ల సంఘం వెల్లడించింది.

## నిజామాబాద్‌లో జిబిఎస్ కేసులు

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందా..?
ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌లో వైద్యం అందించాలి




**ప్రజాపక్షం/నిజామాబాద్:** గులియన్ బారీ సిండ్రోమ్ (జీబీఎస్) అనే నరాల వ్యాధి కేసులు జిల్లాలో పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మూడు, నాలుగు కేసులు వైద్యం పొందుతున్నట్లు సమాచారం, కాగ శనివారం సిద్దిపేట జిల్లా సిద్దిపేట గ్రామీణ మండలం సీతారాంపల్లికి చెందిన వివాహిత(25) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. ఈ వ్యాధి బారిన పడ్డ వారికి నరాల నొప్పులతో లేవలేని, నడవలేని పరిస్థితికి రావడం, నరాల బలహీనతకు గురి కావడం లక్షణాలుగా చెప్పవచ్చు. ఇటీవల మహారాష్ట్రలోని పుణెలో 'జీబీఎస్' కారణంగా పలువురు మృతిచెందగా ఇప్పటికీ చాలామంది అసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మన రాష్ట్రంలో ఈ వ్యాధితో మరణం సంభవించడం సిద్దిపేట్ జిల్లాకు చెందిన మహిళా మృతి మొదటిదని వైద్యులు చెబుతున్నారు. జిల్లాలో ఇదివరకే కేసులు పెరుగుతున్న సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ వైద్యం కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యాధి బారిన పడ్డవారికి వైద్య ఖర్చులకు లక్షల్లో ఖర్చు అవుతుందని, ప్రభుత్వం వెంటనే ఇలాంటి వ్యాధులకు ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కింద ఉచితంగా వైద్యం అందించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## కేంద్ర ఉద్యోగుల స్పౌజ్ బదిలీలు చేపట్టాలి



సిఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ సెంట్రల్ స్పౌజ్ ఫోరం విజ్ఞప్తి

**ప్రజాపక్షం/ ఖైరతాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ స్పౌజ్ ఉద్యోగుల తరహాలోనే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల స్పౌజ్ బదిలీలను తక్షణమే చేపట్టాలని తెలంగాణ సెంట్రల్ స్పౌజ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి నాందేడ్ జాదవ్, మహిళ విభాగం అధ్యక్షురాలు శైలజ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ భర్త రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తూ, భార్య కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తూ ఉండేవారిని, అలాగే భార్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో, భర్త కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేయడం వల్ల వారిని స్పౌజ్ బదిలీలకు పరిగణించలేదన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న కేంద్ర ఉద్యోగులు (భార్య లేదా భర్త )వారి స్థానికతను కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ విషయమై సిఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైన భార్య, భర్తలను ఒకేచోట విధులు నిర్వర్తించేలా చూడాలని వారు కోరారు. సమావేశంలో కోశాధికారి రవీందర్, సంయుక్త కార్యదర్శి నారాయణ, ఉపాధ్యక్షులు ప్రవీణ్, వెంకటాచారి, సంఘమిత్ర, కవిత తదితరులు పాల్గొన్నారు.

## హక్కులను ఓ వ్యక్తికి అప్పగించిన మహిళా సర్పంచ్

స్టాంప్ పేపర్‌పై ఒప్పందం

**భోపాల్:** ఓ మహిళా సర్పంచ్ తన హక్కులను ఓ వ్యక్తికి అప్పగిస్తూ స్టాంప్ పేపర్‌పై సంతకాలు పెట్టింది. ఇకపై సర్పంచ్ అధికారాలన్నీ అదే గ్రామానికి చెందిన వ్యక్తి నిర్వహిస్తాడని పేర్కొంది. ఒప్పంద పత్రంపై వారిద్దరూ సంతకాలు చేశారు. ఈ విషయం తెలిసిన అధికారులు ఆ మహిళా సర్పంచ్‌కు నోటీస్ జారీ చేశారు. మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. వివరాలివి. మానస జనపద్ పరిధిలోని దాతా గ్రామానికి చెందిన కైలాషి బాయి కచావా సర్పంచ్‌గా ఎన్నికైంది. కాగా, అదే గ్రామానికి చెందిన సురేశ్ గరాసియాకు తన సర్పంచ్ హక్కులను కైలాషి బాయి అప్పగించింది. గత నెల 24న వీరిద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. సాక్షుల సమక్షంలో రూ.500 స్టాంప్ పేపర్‌పై సంతకాలు చేశారు. ఉపాధి హామీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వాటర్‌షెడ్ మిషన్ తదితర పథకాల పనులను ఇకపై సర్పంచ్‌గా సురేశ్ నిర్వహిస్తాడని అందులో పేర్కొన్నారు. సర్పంచ్ విధుల్లో తాను జోక్యం చేసుకోబోనని, అవసరమైన సంతకాలు చేస్తానని కైలాషి బాయి హామీ ఇచ్చింది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించిన వ్యక్తి నాలుగు రెట్లు నష్ట పరిహారం చెల్లించాల్సి ఉంటుందని ఆ బాండ్‌లో పేర్కొన్నారు. అయితే ఎంత మొత్తం చెల్లించాలి అన్నది అందులో ప్రస్తావించలేదు. మరోవైపు మహిళా సర్పంచ్ కైలాషి బాయి తన అధికారాలు, హక్కులను సురేశ్‌కు అప్పగిస్తూ ఒప్పందం చేసుకున్న స్టాంప్ పేపర్ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో జిల్లా పంచాయతీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) అమన్ వైష్ణవ్ దీనిపై స్పందించారు. పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 40 కింద ఆ మహిళా సర్పంచ్ తొలగింపు కోసం నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. ఆ పంచాయతీ కార్యదర్శికి కూడా షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు చెప్పారు. వారి వివరణ తెలుసుకున్న తర్వాత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# రూ.40 కోట్ల విలువైన కొకైన్‌తో నిండిన క్యాప్సూల్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ:** విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు శనివారం దాదాపు రూ. 40 కోట్ల విలువైన కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు విదేశీయులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు బ్రెజిల్ మహిళలు కాగా, ఒకరు కెన్యా వ్యక్తి ఉన్నారు. కస్టమ్స్ అధికారులు ఈ డ్రగ్స్‌ను క్యాప్సూల్స్ రూ పంలో తరలిస్తున్న క్రమంలో వారిని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ డ్రగ్స్‌ను నిందితులు తమ శరీరంలో నింపుకుని భారతదేశంలోకి అక్రమంగా రవాణా చేయడం కో సం ప్రయత్నించారు. గత నెల 28న బ్రెజిల్ మహిళ (26)ను అరెస్ట్ చేశారు. ఆమె సావో పాలో నుంచి పారిస్ మీదుగా ప్రయాణించింది. ఆమెను మెడికల్ ఇన్వెస్టిగేషన్ చేసి తన శరీరంలో 98 క్యాప్సూల్స్ ను బయటికి తీశారు. వాటిలో ఉన్న కొకైన్ రికవరీ చేశారు. దాని విలువ రూ. 12.99 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ఇదే తరహాలో గత నెల 24న మరో బ్రెజిల్ మహిళను అధికారులు పట్టుకున్నారు. ఆ మహిళ కూడా సావో పాలో నుంచి పారిస్ మీదుగా ప్రయాణించడానికి వచ్చింది. ఆమె కూడా 100 ఓవల్ ఆకారపు క్యాప్సూల్స్‌ను తీసుకున్నట్లు ఒప్పుకుంది. ఆసుపత్రిలో చికిత్స తర్వాత ఆమె నుంచి 802 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 12.03 కోట్లని ప్రకటించారు. అదే రోజు అడిస్ అబాబా నుంచి వచ్చిన కెన్యా వ్యక్తి కూడా దక్షిణ పశ్చిమ ఆసియా నుంచి అక్రమంగా కొకైన్ తీసుకొచ్చాడు. అతడిని అదుపులోకి తీసుకుని 67 క్యాప్సూల్స్ స్వాధీనం చేసుకున్నారు. వాటిలో 996 గ్రాముల కొకైన్ బయటకు రాగా, దాని విలువ రూ.14.94 కోట్లు ఉంటుందని అధికారులు అన్నారు. అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. ప్రాథమిక పరీక్షల్లో దీనిని హై ప్యూరిటీ కొకైన్‌గా నిర్ధారించారు. ఈ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ద్వారా భారత్‌లోకి భారీగా కొకైన్ చేర్చేందుకు ప్రయత్నించారని కస్టమ్స్ పేర్కొంది. ఈ కేసుల్లో రూ.39.96 కోట్ల విలువైన 2.66 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## మున్నూరు కాపులను తగ్గించారు

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య

**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణలో మున్నూరుకాపుల జనాభా 28 లక్షలు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇటీ జరిపించిన కులగణన సర్వేలో మున్నూరుకాపులు కేవలం 15 లక్షల మంది మాత్రమే ఉన్నట్లు చూపి కుట్ర చేశారని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో లెక్క తేలిన ప్రకారంగా మిగతా 13 లక్షల మంది మున్నూరు కాపుల లెక్క ఎక్కడికి పోయిందని కొండా దేవయ్య ప్రశ్నించారు. వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు గైనేని రాజన్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటకం పెంటయ్య, రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. మున్నూరుకాపు ముద్దుబిడ్డలు ముందుండి వరంగల్లో బిసి రాజకీయ యుద్ధ భేరీ సభ విజయవంతం చేసినప్పటి నుంచీ తమ పీఠాలు కదులుతాయని అగ్ర కుల నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిద్ర పట్టడం లేదని కొండా దేవయ్య అన్నారు. అందుకే బిసి కులాల్లో చిచ్చుపెట్టేందుకు, రాజకీయంగా, ఆర్థికంగా చైతన్యవంతంగా ఉన్న మున్నూరుకాపుల జనాభాను తగ్గించారని కొండా దేవయ్య అన్నారు. వాస్తవ లెక్కలు చూపిస్తే రా బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఆ తర్వాత ఎంపి, ఎమ్మెల్యే టికెట్లలో ఎక్కువ సీట్లు ఇవ్వాల్సి వస్తుందని మున్నూరుకాపులను లెక్కల్లో తగ్గించి చూపి, బతికుండగానే చంపేశారని, దీతో విద్య,ఉద్యోగాల్లో కూడా అవకాశాలు తగ్గుతాయని కొండా దేవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా 58శాతం ఉండాల్సిన అన్ని బిసి కులాల జనాభాను కూడా 45శాతానికి తగ్గించి చూపి 40 లక్షల మంది బిసి జనాభాను గల్లంతు చేశారని అన్నారు. 10శాతం ఈ.డబ్ల్యు.ఎస్ రిజర్వేషన్ల కోసమే ఒసి జనాభా పెరిగినట్లు దొంగ జనాభా గణన చేయించారన్నారు. చట్ట సభల్లో ఉన్న బిసి ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర ప్రజా ప్రతినిధులంతా ఈ తప్పుడు కులగణనకు తలూపకుండా, వ్యతిరేకించాలని మళ్లీ కుల గణన చేయాలని కొండా దేవయ్య డిమాండ్ చేశారు. చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బిసి కులాలకు జనాభా దామాషా ప్రకారం రావలసిన అవకాశాల కోసం మరో పోరాటం చేయాలని కొండా దేవయ్య పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో మున్నూరుకాపు సంఘం వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పోతు కుమారస్వామి, సంఘం నాయకులు పూజారి సత్యనారాయణ, బక్కి రాజ్ కుమార్, కందుల సృజన్ కాంత్, తోట కనకరాములు, మందాటి మనోజ్, కోండ్ర సతీష్ పాల్గొన్నారు.

# పట్టించుకుంటే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

ఆక్రమణకు గురవుతున్న రాజా బావి
బావి చుట్టూ దట్టంగా పెరిగిన చెట్లు..
గుప్త నిధుల కోసం గదుల్లో తవ్వకాలు..
నేటికీ చెక్కుచెదరని రాతి గదుల కట్టడాలు..







గుప్త నిధుల కోసం తవ్వకాలు...కాకతీయుల కాలంలో నిర్మించిన రాజాడావిలో గుప్త నిధులు ఉన్నాయనేది ఈ ప్రాంతంలో ఎప్పటి నుండో ప్రచారంలో ఉంది. దీంతో గుప్తనిధుల కోసం అన్వేషించే కొందరు ఈ భావిలోని గదుల్లో తరచూ తవ్వకాలు చేపడుతున్నారు. అధికారులు పట్టించుకుని పురాతన కట్టడాలను సంరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రజాపక్షం/జూలూరుపాడు :** కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని జూలూరుపాడు గ్రామపంచాయతీలోని కప్పల కుంట చెరువు సమీపంలో కాకతీయుల కాలం నాడు తాగు నీటి సౌకర్యంతో పాటు, వారు తలదాచుకునేందుకు నాటి కాకతీయ రాజులు నిర్మించిన రాజా బావి పూర్తిగా రాతికట్టడంతో నిర్మించిన బావిని నాటి ప్రభుత్వాలు అధికారులు పట్టించుకోకపోవడంతో మరుగున పడింది. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని నాటి రోజుల్లోనే రాజులు అత్యంత మేదాసంపత్తిని కూడగట్టుకొని శత్రు సైన్యం ఎత్తుగడలను చిత్తు చేసేందుకు భావిలోనే సువిశాలమైన రాతితో గదులను నిర్మించుకొని నివాసం ఉన్నా రు. అంతటి ప్రసిద్ధి చెందిన బావి ఆలనా పాలనను ఎవ రూ పట్టించుకోకపోవడంతో రాజా బావి చుట్టూ దట్టమైన చెట్లు పెరిగి అడవిని తలపిస్తుంది. నేటికీ మండు వేసవిలో సైతం బావిలో నీళ్లు ఎండిపోయిన దాఖలాలు లేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నీటి ఎద్దడి ఏర్పడ్డప్పుడు గతంలో వరి పొలాలు, కూరగాయల సాగు చే స్తున్న సమీకు పొలాల్లోని రైతులు భావిపై మోటర్లు పెట్టి నీటిని తోడినా భావి అడగంటేది కాదని కురువృద్ధులు పేర్కొంటున్నారు. నాటి రాజులు బావిలో బంగారు ఆభరణాలు దాచి పెట్టి ఉంటారనే పూకార్లు నేపధ్యంలో బావి చుట్టూ పదుల సంఖ్యలో ఆయిల్ ఇంజన్లు పెట్టి గతంలో నీటిని తోడినా నీళ్ల మట్టం ఇంచుకూడా తగ్గలేదని గ్రామస్తులు అంటున్నారు. బావి లోపలకి దిగేందుకు అడుగుభాగం వరకు పూర్తిగా రాతి మెట్లు ఏర్పాటు చేశారు. మూడు వైపులా రాతి కప్పుతో బయటి నుండి చూసే వారికి కన్పించకుండా అందులో ఆరు గదులను సువిశాలంగా నిర్మించారు. ఎటు నుండి అయినా ఆరు గదుల్లో తిరిగేలా రహస్య మార్గాలను ఏర్పాటు చేశారు. అప్పటి రాజులు గదుల్లో నివాసం ఉంటూ వంట సైతం గదుల్లోనే చేసుకున్న పోయిరాళ్లు పొగచూరిన రాళ్ల ఆధారాలు నేటికి కన్పిస్తున్నాయి. ఇప్పటికీ ఈ ప్రాంతానికి చెందిన అనేక మంది పండుగల సమయంలో బావి వద్దకి వెళ్లి గదుల నిర్మాణం చూసి సంభ్యమాశ్చర్యాలకు గురవుతున్నారు. దశాబ్దాల కాలంగా బావి చెక్కు చెదరకుండా ఉండి బావిలో నీళ్లు ఉండటాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ల క్రిందటి వరకు డౌన్ బజారుకు చెందిన వారంతా రాజాబావి నీటినే తాగేవారు ప్రస్తుతం భావిలో నీరు చెట్ల ఆకులతో కలుషితం కావడంతో చెరువు వద్ద వేసిన చేతి పంపు నీటిని తాగుతున్నారు. ఎన్నో ఏళ్లుగా అధికారులు పట్టించుకోక పోవడంతో రాజాబావి చుట్టూ ఉన్న స్థలం కూడా ఆక్రమణకు గురవుతోంది. ఎన్నో ఏళ్ల చరిత్ర కల్గిన అతిపురాతన కాకతీయుల కాలం నాటి కట్టడం మరమ్మత్తులు చేయించి వెలుగులోకి తెస్తే పర్యాటక కేంద్రంగా విరాజిల్లు తుందని ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా



ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ : దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్‌సిఒఒ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి ఆలయ పునర్‌నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, నియోజకవర్గవ్యాప్తంగా ఐక్యతఫౌండేషన్ ద్వారా దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించామని, మున్ముందు కూడా కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ సభ్యులు లింగారెడ్డి, అల్వాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పరమేశ్వర్, శ్రీను, శ్రీధర్, రాములు, ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'నేడు' వీరభద్రుడి ఊరేగింపు

ప్రజాపక్షం/బిజినేపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో వీరభద్రుడి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు గురుస్వామి పలుస విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రోజు శివదీక్షస్వాముల ఆధ్వర్యంలో శివదీక్ష స్వాములతో సామూహికంగా వీరభద్రుని సేవ మార్కెట్ శివాలయం నుంచి ఊరేగింపు ప్రారంభమై కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. వీరభద్రుడు ఊరేగింపు కార్యక్రమంలో శివస్వాములతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## థియేటర్‌లో చైల్డ్ యాక్టర్ శ్రీదేవి సందడి



ప్రజాపక్షం / నారాయణపేట : నారాయణపేటలోని మహేశ్వరి థియేటర్ లో చైల్డ్ యాక్టర్ శ్రీదేవి శనివారం రాత్రి తన కుటుంబంతో కలిసి తండేల్ సినిమాకి వచ్చారు. ఆమెను చూడగానే ప్రేక్షకులు చాలా ఆనందంతో ఫోటోలు, సెల్ఫీలు దిగడానికి ఆరాటపడుతూ గుమిగూడారు. శ్రీదేవి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ఊర్లో తను నటించిన సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సినిమాలో తన పాత్ర చిన్నదేనని, అయినా మీరు చూపించే ఈ అభిమానాన్ని మర్చిపోలేను అని అన్నారు. బింబిసార సినిమాలో నటించినప్పటి నుండి తనపై ప్రజలు చూపించిన అభిమానాన్ని తను ఎప్పటికి మర్చిపోలేను అని గుర్తు చేశారు. తను ఇప్పటి వరకు పున్నాగ, పౌర్ణమి, కళ్యాణ్ వైభోగం, జగదాత్రి, త్రినైని, చిన్ని ఇలా 30కి పైగా సీరియల్స్, 25కి పైగా సినిమాలో నటించిన విషయం తెల్సిందే.

## ఘనంగా సన్మానం




ప్రజాపక్షం/ఊర్కొండ : ఇటీవలే బదిలీపై మండలానికి విచ్చేసి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కృష్ణదేవను కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీమైనార్టీ సెల్‌జిల్లా ప్రధానకార్యదర్శి అబ్దుల్‌సమి, కాంగ్రెస్ యువజనవిభాగం మండలఅధ్యక్షుడు ఆదినారాయణ, నాయకులు వహీద్, మనోహర్‌రెడ్డి, శ్రీశైలం ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : ప్రమాదవశాత్తూ మరణించిన కల్లుగీత కార్మికుడు కొండేటి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబానికి నాగర్‌కర్నూల్‌జిల్లా గౌడసంఘం అధ్యక్షులు మల్లయ్యగౌడ్ ఆర్థికసాయం అందజేశారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటిపరిధిలోని నాగనూలుగ్రామంలో కల్లుగీసేక్రమంలో శ్రీనివాస్‌గౌడ్ మృతి చెందడం బాధాకరమన్నారు. రాష్ట్రగౌడసంఘం ఉపాధ్యక్షులు ఫకీరయ్యగౌడ్, నాగర్‌కర్నూల్‌జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, నాగర్‌కర్నూల్ మండల గౌడసంఘం అధ్యక్షులు కిశోర్‌గౌడ్, పెద్దపల్లి మాజీసర్పంచ్ బాలస్వామిగౌడ్, సంజీవగౌడ్, ప్రధానకార్యదర్శి వేణుగోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ కుటుంబసభ్యులను పరామర్శించారు.

### వెల్దండ మండలం....



ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ : వెల్దండ మండలం కొట్రగ్రామానికిచెందిన శ్యాంపూరిగణేష్ ఇటీవల చారకొండ మండలం జూపల్లిగ్రామసమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. తాండ్ర అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సభ్యులందరూకలిసి అతని కుటుంబసభ్యులకు లక్ష రూపాయలు, తాండ్ర గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రనాయకులు కాయితిఆశాదీప్‌రెడ్డి రూ.20వేలు మొత్తం లక్షాఇరవైరూపాయలను మృతుడి కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.

### స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/వెల్దండ : ఇటీవల రోడ్డుప్రమాదంలో మండలపరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన శ్యాంపూరిగణేష్ మృతిచెందాడు. దీంతో తనతో పాటు కలిసి తిరిగి పదోతరగతి చదివిన స్నేహితులు రూ.1,57,000లు, ఇంటర్మీడియట్ స్నేహితులు రూ.17,500లు, పిజీ స్నేహితులు రూ.30వేల నగదును గణేష్ భార్య శివలీలకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, ప్రకాశం, మహేష్, ఆంజనేయులు, బాలకృష్ణ, భీమయ్య, రమేష్, మల్లేష్, ప్రశాంత్, రఫీ పాల్గొన్నారు.

వెల్దండపరిధిలో : ఇటీవలే బాలానగర్ గురుకుల పాఠశాలలో చొక్కనపల్లి గ్రామానికిచెందిన డిజె రమేష్ కుమార్తె ఆరాధ్య ఆత్మహత్యచేసుకొని మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న ఓబిసి కమీషన్‌మాజీసభ్యులు తల్లోజు ఆచారి బిజెపిశ్రేణులతోకలిసి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆకుటుంబానికి తక్షణసాయంకింద రూ.10వేల నగదును తల్లోజుఆచారి అందజేశారు. కార్యక్రమంలో బిజెపిమండల అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి, శేఖర్‌రెడ్డి,రాజేందర్‌రెడి తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న చోరీలు



- పోలీసులకు దోపిడీ దొంగల సవాల్ ● తలపట్టుకుంటున్న పోలీసులు
- దొంగల ఊహాచిత్రాన్ని విడుదల చేసిన పట్టణ పోలీసులు




ప్రజాపక్షం/తాండూరు : తాండూరు పట్టణం లో రోజు రోజుకు చోరీలు పెరిగిపోతున్నాయి. నాలుగైదు రోజులలో పట్టపగలే మూడు చోరీలకు పాల్పడిన దోపిడి దొంగలు తాండూరు పట్టణ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. తాళాలు వేసిన ఉంచిన ఇళ్లను లక్ష్యంగా పెట్టుకున్న దొంగలు వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు కంటి మీద కినుకు లేకుండా చేస్తున్నారు. పట్టణంలో జరుగుతున్న వరుస చోరీలతో పట్టణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మరో పక్క పట్టపగలే ఇళ్ల తాళాలు ధ్వంసం చేసి అందిన కాడికి దోచుకుని పరారవుతున్నారు. మాములుగా దొంగలు రాత్రివేళ్ళలో దోపిడికి పాల్పడుతుంటారు కాని తాండూరులో మాత్రం దర్జాగ పట్టపగలే ఇళ్ళకు కళ్ళం వేసి దోపిడి పాల్పడుతూ అందిన కాడికి దోసుకెళ్తున్నారు. వరుస చోరీలతో తాం దూరు పట్టణ ప్రజలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళాలంటేనే బయం గుప్పిట్లో మగ్గుతున్నారు. పట్టగలు దోపిడి చేస్తున్నారంటే దొంగల భరితెగింపు ఎంతటి ధైర్యమని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టపగలు చోరీలు జరుగుతుంటే తాండూరు పోలీసులు ఏమి చేస్తున్నారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం పాత కుంటలో ఓ ఇంటి తాళాలు ధ్వసం చేసి దోపిడికి పాల్పడిన ఘటన మరువక ముందే శనివారం ఏకంగా తాండూరు పట్టణంలోని రెండు చోట్ల పట్టగలే దొంపిడికి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరారు. ఏకంగా బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును సైతం ఎత్తుకెళ్ళారు. ఇందుకు స్పందించిన పట్టణ పోలీసులు సిసి పుటేజీలను పరిశీలించి దోపిడికి పాల్పడుతున్న దొంగల ఊహచిత్రాన్ని విడుదల చేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కోంటున్నారు. మూడు చోరీలు జరిగిన తరువాత పోలీసులు స్పందించడం పట్ల ప్రజలు పెదవి విసురుతున్నారు.

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాపక్షం/పెద్దమందడి : పెద్దమందడి మండలం పరిధిలోని దొడగుంటపల్లి గోపాల మిత్ర కేంద్రం పరిధిలో గల చిన్న మందడి గ్రామంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ , వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి నేతృత్వంలో ప్రారంభించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక రైతు తమ తమ పాడి పశువులకు ప్రతి సంవత్సరం ఒక లేగ దూడలు సంతానోత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. రోజురోజుకు అంతరించిపోతున్న పశు సంవర్ధక శాఖను బలోపేతం చేయుటకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పశుసంవర్ధక శాఖకు పూర్వవైభవం తీసుకురావడం జరుగుతుందని , పశుసంవర్ధక శాఖ అధికారులు కూడా రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా వెంటనే తగిన చికిత్సలు అందించాలని ఆయన సూచించారు. ఈ పశువైద్య శిబిరానికి జిల్లా పశుసంవర్తక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, స్థానిక పశువైద్య శాఖ అధికారులు డా. విజయ్ కుమార్ , డాక్టర్ గణేష్ , సురేష్ , పాముంరెడ్డి, పశువైద్య కేంద్రం జేఏఓ జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో ఎగిసిపడిన మంటలు



ప్రజాపక్షం/బిజినేపల్లి : మండల కేంద్రంలోని పాత ఎంపిడిఓ కార్యాలయం(బ్లాక్ కార్యాలయం)లో ఆదివారం సాయంత్రం నిప్పు అంటుకుని భవనం లోపలి నుంచి పొగతో కూడిన పెద్దమంటలు చెలరేగాయి. కాగా అటుగావెళ్లిన స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బందికి సమాచారం అందించారు. ఎస్ఐ శ్రీనివాస్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించటంతో అగ్నిమాపక అధికారులు కృష్ణమూర్తి, వహిద్దీన్, ఖదీర్, శ్రీవర్షన్‌రెడ్డి, రామన్‌గౌడ్‌లు ఎగిసిపడుతున్న మంటలను అదుపుచేసి నష్టం జరగకుండా నివారించారు. అప్పటికే కార్యాలయంలో భద్రపర్చిన పాత ఎన్నికల సామాగ్రి, రూం పక్కనే గోడబయట ఉన్న టిపైబర్ ఎసి కేబుల్‌వైర్ కాలి బూడిదయ్యాయి. అదేవిధంగా టేబుల్స్, కిటికీలు, పైకప్పు అంతా అగ్నికి పూర్తిగా దగ్ధమవ్వడంతో దాదాపు రూ.5లక్షల వరకు నష్టం జరగవచ్చని అధికారులు అన్నారు. ఎంపిడిఓ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సుధీర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## రైతు మహాధర్నాకు తరలి రండి

మున్సిపల్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు తెలియజేయునది

ప్రజాపక్షం/జడ్చర్ల : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు సోమవారం రోజు కోస్గిలో పెద్ద ఎత్తున రైతుల మహాధర్నా కార్యక్రమం నిర్వహించానున్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా.సి.లక్ష్మారెడ్డి సూచన మేరకు మీరందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైంది.

## 'చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన చలో ఢిల్లీ పోస్టర్‌ను మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సూర్వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి (ఫిబ్రవరి 15)ను జాతీయ సెలవుదినంగా ప్రకటించాలని, లక్కీషా జంజారా విగ్రహాన్ని పార్లమెంట్ హాల్లో ప్రతిష్ఠించాలని, జంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను గుర్తించి రాజ్యాంగం 8వ షెడ్యూల్లో చేర్చాలని, జాతీయ స్థాయిలో బంజారాలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, హాతి రాం భావోజీ మఠానికి సంబంధించిన ఆస్తులను కాపాడి. టిటిడి బోర్డులో బంజారలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, కార్తీక్, అభిషేక్, నరేష్, బూత్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బస్వరాజు, మహబూబ్‌నగర్ మాజీ కౌన్సిలర్ తదితరులు ఉన్నారు.

## పట్టు చీర ఫంక్షన్ కార్యక్రమంలో చిన్నారెడ్డి



ప్రజాపక్షం / పెద్దమందడి: మండల మోజర్ల గ్రామానికి చెందిన మొగిలి మల్లికార్జున్ రెడ్డి , నాగవేణిల కూతురు సంజన పుట్టు చీర ఫంక్షన్‌కు హాజరై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి సంజనను అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగలి సత్యరెడ్డి, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ , మోజర్ల మాజీ సర్పంచులు గట్టు మన్యం, మార్చ నాగరాజు, పెద్దమందడి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్ , పెద్దమందడి మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గట్టురాజు, సీనియర్ నాయకులు మనిగిళ్ల బాలరాజ్ , గట్టు బాబురావు, బుచ్చి లింగం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు విధిగా గస్తీ నిర్వహించాలి



ప్రజాపక్షం/తాండూరు : పోలీసులు పట్టణంలో విధిగా గస్తీ నిర్వహించాలని తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి పోలీసులను ఆదేశించారు. తాండూరు పట్టణంలో గత రెండు రోజుల క్రితం వరుస దొంగతనాలు జరగడంతో బాధిత కుటుంబాలు పాత్రికేయుడు బస్వరాజ్, పట్లోళ వెంకట్‌రెడ్డిల ఇండ్లను ఆదివారం సందర్శించి వివరాలను సేకరించడంతో పాటు కుటుంబాలను పరమార్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలో ఎవరైన ఊరేళ్తే పోలీ సు వారికి సమాచారం అందించాలని సూచించారు. టౌన్ ఎస్ఐ రమేష్‌తో సిసి కెమరాల పనితీరు పట్టణంలో సిసి కెమరాలు ఎంత వరకు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ఎప్పటికప్పుడు గస్తీ మమ్మురంగా నిర్వహించాలని సూచించారు. ఎంఎల్ఎ వెంటనే డిసిసిబి వైస్ చైర్మన్ రవిందర్‌గౌడ్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దారాసింగ్, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ నర్సిములు, పట్టణ పార్టీ అధ్యక్షులు హబీబ్‌లాల, కౌన్సిలర్ ప్రభాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రతిగ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

సిఎం చొరవతో కల్వకుర్తిరోడ్లకు మహర్దశ
పైలట్‌ప్రాజెక్టుగా కల్వకుర్తిరూరల్ రోడ్లు
ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ప్రజాపక్షం/కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలోనే రోడ్లను ఆధునికరించేందుకు పైలట్ ప్రాంతంగా కల్వకుర్తి ప్రాంతాన్ని ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గంలో గల ఏడు మండలాలలో 79రోడ్లు 296.14కిలో మీటర్ల మరమ్మత్తులకు అనుమతులు రావడం జరిగిందని, నియోజకవర్గ కేంద్రంనుండి గ్రామాలకు వెళ్లే రహదారులను మరమ్మత్తులు చేసేందుకుగాను పైలట్ ప్రాజెక్టుగా కల్వకుర్తిప్రాంతాన్ని ఎంపిక చేయడంతో సిఎం చొరవతో కల్వకుర్తి ప్రాంతానికి రోడ్ల మహర్దశ కలిగిందన్నారు. పైలట్ ప్రాజెక్టలో ఎంపికైన రోడ్లు 15 సంవత్సరాలకాలంలో ఎలాంటి మరమ్మత్తులు జరిగిన ఏజెన్సీస నిర్వాహకుల ఉంటుందని ఇలాంటి ఒప్పందాలు దేశంలోనే మొదటగా తెలంగాణ రాష్ట్రంలో కల్వకుర్తి ప్రాంతానికి దక్కిందన్నారు. ఆమన్‌గల్ మండలంలో 11రోడ్లు 30కిలోమీటర్లు, కడ్తాల్ మండలంలో 15రోడ్లు 36.57కిలో మీటర్లు, మాడ్గుల్ 14రోడ్లు 59.95 కిలోమీటర్లు, తలకొండపల్లి 14రోడ్లు 52.73 కిలోమీటర్లు, చారగొండ నాలుగురోడ్లు 21.20, కల్వకుర్తి 9రోడ్లు 40కిలోమీటర్లు మొత్తం 79రోడ్లు 296.14కిలోమీటర్ల రోడ్ల ఆధునీకరణకు త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని గత ప్రభుత్వం కన్నా సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని కొనియాడారు. బిఆర్ఎస్‌పాలనలో లక్ష రుణ మాఫీ చేస్తామని చేయలేదని, పదిసంవత్సరాలలో రా ష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో అన్నింటిని అమలు చేస్తూ ప్రజల అభిమా నం పొందుతుందని,ప్రతిపక్ష నాయకులు ఉనికికోసమే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమపథకాలను అందిస్తామన్నారు. ఈ సమావేశంలో పొల్యూషన్‌బోర్డుసభ్యులు ఠాగూర్ బాలాజి సింగ్, పంచాయతీరాజ్ డిఇ బసవలింగం, కల్వకుర్తి మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీనాయకులు సంజీవ్‌యాదవ్, విజయ్‌కుమార్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, హనుమనాయక్ పాల్గొన్నారు.

## కెసిఆర్, కెటిఆర్‌లకు కొడంగల్‌పై చర్చించే దమ్ముందా!

పరిగి ఎంఎల్ఎ రామ్మోహన్‌రెడ్డి ఫైర్



ప్రజాపక్షం / కొడంగల్ : గత పది సంవత్సరాల క్రితం కొడంగల్ నియోజకవర్గాన్ని దత్తాత తీసుకు ని తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతా అని ప్రగల్భాలు పలికిన కెటిఆర్ ఇప్పుడు ఎందు కు కొడంగల్‌కు వస్తున్నారో చెప్పాలని పరిగి ఎంఎల్ఎ రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో మండల పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అధ్యక్షతన విలేకరులతో మాట్లాడుతు 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు కాని ప్రజలను రెచ్చగొట్టే వాఖ్యలు మాత్రం చేస్తున్నారని కెటిఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కొడంగల్‌కు వచ్చిన కెటిఆర్ దత్తత తీసుకుంటానని హామీలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు మీపై వ్యతిరేకతతోనే వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క సీటును గెలువలేకపోయారని మండిపడ్డారు. ఇటీవలే పరిగి నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యాక్రమాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నోటికి వచ్చిన మాటాలు మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. కొడంగల్ ప్రజలు రేవంత్‌రెడ్డి అభిమానంతో 32 వేల మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలబెట్టారు. అందుకు కొడంగల్‌కు దాదాపు 6 వేల కోట్ల పై నిధులు కేటాయించి అత్యంత వెనుకబడిన కొడంగల్‌ను అభివృద్ధిలో తీసుకుపోతున్నాడని తెలిపారు. రేవంత్‌రెడ్డి మాత్రం జివో 14 ద్వారా నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వార్ల విజయ్‌కుమార్, కొడంగల్ మార్కెట్ కమిటి చైర్మెన్ పట్నం అంబయ్యగౌడ్, టీపీసీసీ సభ్యులు మహ్మద్ యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, వెంకట్రావ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ వెంకట్రాములు గౌడ్, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## స్థానిక ఎన్నికలకు జన సైనికులు సిద్ధంగా ఉండండి

జనసేన పార్టీ వనపర్తి కో ఆర్డినేటర్ ముకుంద నాయుడు




ప్రజాపక్షం / వనపర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందినందుకు ఎంతో శుభదాయకం అని రిజిస్టర్ పార్టీ నుంచి గుర్తింపు పొందిన పార్టీగా జనసేనను ప్రకటించినందుకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని జనసేన పార్టీ వనపర్తి కో ఆర్డీనేటర్ ముకుంద నాయుడు పేర్కొన్నారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్‌రేట్‌తో విజయం సాధించి ఎన్నికల సంఘం నుంచి గుర్తింపు పొందిన పార్టీగా ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని అదేవిధంగా తెలంగాణలో కూడా గుర్తింపు పొందిన పార్టీగా నేడు జనసేన పార్టీ ఉండటం తెలంగాణ జన సైనికులకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని తెలిపారు. తెలంగాణ ఇంచార్జీ శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు అధిష్టానం పెద్దల సూచనలతో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని పని చేస్తామని తెలిపారు. జనసైనికులు అందరూ వచ్చే స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికలపై పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పని చేసుకుంటూ ప్రజల తరపున నిలావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వనపర్తి కో ఆర్డీనేటర్ ముకుంద నాయుడు , జనసేన జిల్లా నాయకులు మచ్చ ఉత్తేజ్ , ఆర్. కృష్ణ, వినోద్ కుమార్ , లింగేష్ యాదవ్ , ప్రవీణ్ , శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు



ప్రజాపక్షం / నారాయణపేట : మోసపూరిత వాగ్ధానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మో సం చేసే మల్టీలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని నిత్యవసర సరుకు లు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురి చేసే మో సాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ కింది ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పి అన్నారు. ఇలాంటి మల్టీలెవెల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని , ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి. లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు. అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్లవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్దపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద ప్రకటనలు , వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్‌లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై , ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930కు ఫిర్యాదు చేయండి అని ఎస్పి తెలిపారు.

## రైతులు ఒటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/మక్తల్ : డిసిబి చైర్మన్ విష్ణువర్దన్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర వాకిటి శ్రీహరి రైతులు వన్ టైం సెటిల్మెంట్ (ఒటిఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి పాలమూరు జిల్లా డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి సూచించారు. ఫిబ్రవరి 15 తేదీ శనివారం వరకు రైతులకు వన్ టైం సెటిల్మెంట్ సదుపాయం అందుబాటులో ఉందని, పెరిగిపోయిన బకాయిల క్లియరెన్స్ కోసం రైతులు ఒటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒటిఎస్‌తో అపరాధ రుసుము లేకుండా సెటిల్మెంట్ చేసుకోవాలని, వన్ టైం సెటిల్మెంట్ తర్వాత కొత్త రుణాలు మంజూరు చేయరనే భయం వద్దని, రైతులకు కొత్త రుణాలు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. దీంతో పాటు రైతులకు పొలముంటే ఇల్లు కట్టుకోవడానికి రూ.15 లక్షల వరకు రుణం ఇస్తున్నామని, వ్యవసాయ పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల కోసం పది లక్షల వరకు రుణాన్ని మంజూరు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు విదేశీ విద్య చదవాలి అనుకుంటే వారికి రూ.35 లక్షల వరకు రుణాన్ని ఇస్తున్నామని తెలిపారు. కేవలం ఆరు నెలల కాలంలో దాదాపు రూ.360 కోట్లు రైతులకు రుణాలు ఇచ్చామని, రాబోయే రెండు నెలల్లో మరో రూ.200 కోట్ల వరకు రైతులకు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వ్యవసాయ భూమిని తాకట్టు పెట్టుకుని ఏ కార్పొరేట్ బ్యాంకులు సైతం ఇళ్ల నిర్మాణానికి ఇతరత్ర వాటికి రుణాలు ఇవ్వవని తెలిపారు. కేవలం డిసిబి బ్యాంకులు మాత్రమే ఈ సదుపాయం ఉందని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, ఏ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, వేణు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వనాథ దేవాలయంలో 25 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** నేరేడ్‌మెట్‌లోని కాశీ విశ్వనాథ దేవాలయంలో ఈ నెల 25 నుండి 27 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయని ఆలయ కమిటీ తెలిపింది. భక్తులకు ఏర్పాట్ల విషయమై ఆలయ కమిటీ ఆదివారం సమావేశమై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తామని నిర్వాహకులు రమేష్, రాజారాం, రాజు, గంగాధరి రాజు,సత్యనారాయణ, గంగాధరి కృష్ణ, గణేష్, సువర్ణలు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి సర్వ దర్శనం, ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయి.

# మహానగరి

## ఘనంగా గండి చిత్తారమ్మ జాతర

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండలం పొన్నాల్‌లోని గండి చిత్తారమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. శివసత్తుల పూనకాలతో డప్పు దరువులతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గ్రామస్థులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసి తమ మొక్కులు తీర్చుకున్నారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, నక్క ప్రభాకర్‌గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్‌లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గడ్డం రమేష్, జైపాల్‌రెడ్డి, మంద శ్రీనివాస్‌రెడ్డి, దోసకాయల వెంకటేష్, సుగుణ, బాల్ నర్సింహా పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే గాంధీ



**ప్రజాపక్షం/కూకట్‌పల్లి:** కాలనీల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి ఆదివారం ఎమ్మెల్యే గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నూతన అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డిని ఆయన శాలువా కప్పి సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ  కాలనీ అభివృద్ధికి పాటుపడాలన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/నవాబుపేట్ :** వికారాబాద్‌లోని కొండ బాలకృష్ణ రెడ్డి గార్డెన్ లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో నిర్వహించారు. నవాబుపేట మండలం, చించల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2001–02 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, విద్యార్థినీలు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన పరమేశ్వర్, రమేష్, రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రవీందర్, కరీష్ కుమార్, అనురాధ, అరుణ చెన్నూబేగం, బంధయ్య మిత్ర పాల్గొన్నారు.



**శామీర్‌పేట :** శామీర్‌పేట మండలం కేంద్రంలోని జడ్పి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1999–2000 బ్యాచ్ విద్యార్తులు ఆదివారం శామీర్ పేట మండలం బొమ్మరాశిపేటలోని లియోనియా రిసార్ట్స్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఆత్మీయంగా పలకరించారు. ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, లలిత, జనార్ధనచారీ, కృష్ణారెడ్డి, వినల్, రవి, అనురాధ, పుష్పలత, పద్మ, దేశం కృష్ణగౌడ్‌లను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

### టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్




**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** అంబేద్కర్ అలోచన విధానమేనని అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితానికి త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మీసాల అరుణ్ కుమార్ తలపేటిన అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీపుకెళ్లడానికి 200వ వారం నిత్య పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పద్మశ్రీ నర్రా రవికుమార్, మాజీ ఎమ్మెల్యే మల్లి పెద్ది సుదీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, రైతుసమన్వయ మాజీ అధ్యక్షులు కొంతం అంజి రెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్, పోచారం మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సహకార బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, సినియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్,పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, బొక్క సంజీవ రెడ్డి, కోరుబోతు నాగరాజు ముదిరాజ్, ఉల్లి ఆంజనేయులు యాదవ్, బొల్లపల్లి శ్రీనివాస్, ఫరుక్‌బాయ్, డాక్టర్ మీసాల మల్లేష్, కడుపోల్ల మల్లేష్, మేకల దాస్, బర్ల దేవేందర్ ముదిరాజ్, గుండ్ల బాల్‌రాజ్, నర్రె శ్రీశైలం, కడప ఈశ్వర్, ఖయ్యూంబాయ్,చిత్తరి యాదవ్, రహిమాన్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లాల్‌గడిమలక్‌పేట అమ్మవారికి బోనాలు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండలం లాల్‌గడిమలక్‌పేట అంబేద్కర్ కాలనీలోని నల్లపోచమ్మ అమ్మవారికి ఆదివారం మహిళలు బోనాలు సమర్పించారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తరించారు. అమ్మవారికి ఓడిబియ్యం పోసి చీర సారెలను సమర్పించారు. శివసత్తుల పూనకాలతో, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి పోరు బాట

### ఉద్యమాలకు సిద్ధమవుతున్న ఔట్ సోర్సింగ్, మధ్యాహ్న భోజన కార్మికులు, మెప్మా, ఆంగన్‌వాడీ ఉద్యోగులు, సిబ్బంది



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుతోనైనా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించబడుతామన్న ఆశతో పోరు బాట పట్టినా గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఫలితం పొందలేక పోయారు. ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనైనా ఫలితం దక్కుతుందని కొన్ని నెలలు ఎదురు చూసినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన కానరాక పోవటంతో ఒక్కరొక్కరుగా పోరుబాట పడుతున్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలన్న లక్ష్యంతో రాష్ట వ్యాప్తంగా తరచు ధర్నాలు, ఆందోళనలు చేస్తూ ఆయా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలనిచ్చి తమను ప్రభుత్వ ఉద్యోగుల్లా పరిగణించాలని కోరుతున్నారు. వారికి పలు ప్రజా సంఘాలు మద్దతుగా నిలుస్తూ సంఘీభావం వ్యక్తం చేస్తూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజన కార్మికులు, ప్రభుత్వ వసతి గృహాల్లో వంట చేసే కార్మికులు జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట బైఠాయింపు చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అలాగే మెప్మా, సమగ్ర శిక్ష ఉద్యోగులు సైతం ఇదే తరహాలో తమను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని నిరసన గళం వ్యక్తం చేస్తూ రోజుల తరబడి ఆందోళన కొనసాగిస్తున్నారు. తెలంగాణా రాష్ట పోరాట సమయంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులై పోతారని పలు రాజకీయ పార్టీలు చెప్పినా రాష్ట సాధన అనంతరం పదేళ్ల కాలం అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని సార్లు ఆందోళనలు చేసినా పట్టించుకొన్న పాపాన పోలేదు. అదే తరహాలో ఎన్నికల ప్రచార సమయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా మారుస్తామని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఏడాది పూర్తి చేసుకొన్నా ఎలాంటి అడుగూ ముందుకేయటం లేదు. దీంతో తీవ్ర అసహనానికి గురవుతున్న ప్రభుత్వ కార్యాలయాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, మధ్యాహ్న భోజన కార్మికులు తిరిగి పోరు బాటనే ఎంచుకొన్నారు. నానాటికి విసుగెత్తుతున్న వీరందరూ ఏకధాటిన ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. నిత్యం ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిమగ్నమై ప్రభుత్వా లు ఎలాంటి పథకం తీసుకొని వచ్చినా అంకిత భావంతో సేవలు కొనసాగిస్తున్న ఆశా ఉద్యోగులు, అంగన్‌వాడి ఉద్యోగులు సైతం తమ సమస్యలు పరిష్కరించాని కోరుతున్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల అవస్థలు

ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు వంటలు చేసేందుకుగాను పని చేస్తున్న కార్మికులు అరకొరా వేతనాలతో సతమతమవుతున్నారు. దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో తమ సొంత డబ్బులతో  కోడి గుడ్లు లాంటివి తెచ్చి పెడుతున్నా వాటికి సైతం ప్రభుత్వం సకాలంలో బిల్లులను చెల్లించటం లేదని గగ్గోలు పెడుతున్నారు. తమ సమస్యలను తీరుస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల పాటు మహా ధర్నా నిర్వహించి వినతిపత్రాలు అందజేసి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లారు.

### సమయానికి వేతనాలు అందక అవస్థలు

సమగ్ర శిక్ష ఉద్యోగులు సైతం ఆందోళన చేస్తూ సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించటంతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులుగా కొనసాగుతున్న తమను ఇకనైనా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి వేతనాలు, ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పించాలని కోరుగున్నారు. రెండు మాసాల క్రితం వీరంతా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన బాట పట్టి ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకొని వెళ్ళే ప్రయత్నం చేశారు.

## ఘనంగా కట్టమైసమ్మ దేవీ జాతర



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారంలో కట్టమైసమ్మ దేవీ జాతర మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ జాతరలో భకుతు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలను, తొట్టెలను సమర్పించుకుని, మేక పోతులు, కోడి పుంజులను బలిచ్చి మొక్కులను చెల్లించుకున్నారు. పోతురాజుల నృత్యాలు, డప్పుల చప్పుళ్లతో ఆలయ ప్రాంతం మారుమోగింది. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హన్మంత రెడ్డిలు వేర్వేరుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు.



## మోడల్ కార్పొరేషన్‌గా నిజాంపేట్ అభివృద్ధి



ఎమ్మెల్యే కెపి వివేకానంద

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి మోడల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి 17వ డివిజన్ కౌసల్య కాలనీలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కెపి వివేక్  హాజరై మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పనిచేయాలని సూచించారు. పదవీ కాలం పూర్తయిన సందర్భంగా మరింత ఉత్సాహంతో ప్రజల్లో ఉండాలని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో నిజాంపేట్ కార్పొరేషన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ ఆగం రాజు మాట్లాడుతూ కౌసల్య కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దన్‌రాజ్ యాదవ్, నాయకులు బొర్ర చందు ముదిరాజ్, బొబ్బా శ్రీను, సాంబశివరెడ్డి, అజయ్, బద్రి, ఆకుల చందు, నరేశ్, సురేశ్, దినేశ్, అన్వేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



### ధ్యానంతో మనస్సు ప్రశాంతత

రాజయోగ ధ్యానం మన మనస్సును ప్రశాంతంగా ఉంచి ఒత్తిడి తగ్గించడానికి ముఖ్యమైన సాధన అని ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ రాఘవేంద్ర హోమ్స్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతన రాజయోగ మెడిటేషన్ సెంటర్‌ని ఎమ్మెల్యే కెపి వివేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ సమాజంలో నీతి, శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడంలో బ్రహ్మకుమారీస్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ దిల్ రెడ్డి, బికె సరోజిని, బికె జ్యోతి, బికె గణేశ్, బికె నాందేవ్, నరేందర్ పాల్గొన్నారు.

### ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నిజాంపేట్‌లోని భ్రమరాంభిక మల్లిఖార్జున రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ఎమ్మెల్యే కెపి వివేక్, మాజీ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిలు వేర్వేరుగా విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. కార్యక్రమంలో కొలను నర్సింహారెడ్డి, బొర్రా దేవి చందు ముదిరాజ్, సుజాత, అభిషేక్‌రెడ్డి, జ్యోతి, ఏనుగుల నర్సింహారెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి సహకారమందిస్తా

### విప్ పట్నం మహేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/తాండూరు :** తాండూరు పట్టణ పరిధి పాత తాండూరులో వెలసిన శ్రీ కోటేశ్వర దేవాలయం అభివృద్ధికి ఎమ్మెల్సీ కోటా కింద రూ.10లక్షల నిధులు మంజూరు చేయిస్తానని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హామీఇచ్చారు. తాండూరు పట్టణానికి చెందిన గాండ్ల శివరాజ్, శివ స్వాములతో కలసి హైదరాబాద్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకున్నారు. కోటేశ్వర దేవాలయంలో ఈ నెల 13న నిర్వహించే శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి, 26న నిర్వహించే లక్షదీపార్చన కార్యక్రమాలకు హాజరు కావాలని వారు చీఫ్ విప్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం కోటేశ్వర దేవాలయంలో నెలకొన్న సమస్యల గూర్చి విప్ దృష్టికి తీసుకపోయ్యారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పట్నం మహేందర్‌రెడ్డి దేవాలయ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గాండ్ల శివరాజ్, ఉప్పరి నర్సిములు, బీము, మల్లపాటి రవికుమార్, మంతటి వీరన్న, గిరిజపురం సాయికుమార్, రాజా అనిల్‌కుమార్, శ్రీనివాస్, నర్సిములు, మామిడి సాయికుమార్ పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు)లో చేరికలు

**ప్రజాపక్షం/తాండూరు :** టియుడబ్ల్యుజె (ఐజెయు) జర్నలిస్టు యూనియన్‌లోకి తాండూరు సీనియర్ పాత్రికేయులు చేరారు. ఆదివారం తాండూరు టియుడబ్ల్యుజె (ఐజెయు) తాండూరు డివిజన అధ్యక్షులు పెరుమళ్ల వెంకట్‌రెడ్డి జర్నలిస్టు యూనియన్ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పట్లోళ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. టియుడబ్ల్యుజె ఐజెయు 143 యూనియన్ పాత్రికేయులు ప్రభాకర్, లింగేష్, ఎబిఎన్ నర్సింహులు టియుడబ్ల్యుజె (ఐజెయు) జర్నలిస్టున్ యూనియన్‌లోకి చేశారు. చేరిన వారికి ఐజెయు సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌చారిలు మాట్లాడుతూ జర్నలిస్టుల యూనియన్‌లలో టియుడబ్ల్యుజె ఐజెయు యూనియన్ బలమైన యూనియన్‌గా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రాంచందర్, బీంసెన్‌రావు, రాంరెడ్డి, కృష్ణ, నరేందర్ తదితరులు ఉన్నారు.



# ‘కొండలు’ తవ్వేస్తున్నారు!



### రోడ్డు పనుల పేరుతో ప్రభుత్వ భూములు, కొండలు నాశనం



**ప్రజాపక్షం/కొడంగల్ :** ప్రకృతి స్థలాలు, ప్రభుత్వ భూములు కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తున్నాయి. కాంట్రాక్టర్‌లు అనుమతులను సైతం అడ్రస్ లేకుండా చేసి కొండలను తవ్వేస్తున్నారంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలోని బోంరాస్‌పేట దుద్యాల్ మండల శివారులో రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అందుకు మట్టి, కంకర ప్రాథమిక దశలో ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ భూములు, అటవీశాఖ భూములు, రైతులకు సంబందించిన భూములలో ఇలా అన్ని చోట్ల మట్టిని విచ్చల విడిగా తవ్వేస్తున్నారు. రైతులు తమ భూములలో నుంచి తవ్వరాదని, వాహనాల రాకపోకలు సాగించరాదని ఎంత మొత్తుకుంటున్న కాంట్రాక్టర్ పట్టించుకోక బెదిరింపులకు గురి చేస్తున్నారంటు రైతులు వాపోతున్నారు. దుద్యాల మండల పరిధిలోని ఈర్లపల్లి, లగచర్ల, దుద్యాల మండల కేంద్రాలలోని శివారులలో గిరిజన తాండాలలో రోజుకు వందల సంఖ్యలో టిప్పర్‌లలో మట్టిని తవ్వి తరలిస్తున్నారు.

### పాడవుతున్న పచ్చని పంటలు

మట్టి, కంకర తరలింపులో రాత్రి అనక పగలు అనక టిప్పర్‌లలో మట్టిని జోరుగా తరలిస్తున్నారు. దీంతో దుమ్ము ధూళీతో చుట్టు పక్కల ఉండే పచ్చని పొలాలు నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి రాక పెట్టబడి సైతం చేతిక అందక తీవ్రంగా నష్టపోతున్నామని అంటున్నారు. దీనిపై ఎవ్వరికి చెప్పుకోవాలో తోచక ఉన్నామని చెబుతున్నారు. పంట పొలాలను సైతం నాశనం చేస్తు వాహన దారులను ఏర్పాటు చేసుకుంటున్నారని దీనిపై వాహన దారులను అడ్డగించి ప్రశ్నిస్తే అధికారు లు గాని కంట్రాక్టర్‌లు గాని ముందు కు రావడం లేదని ఆరోపిస్తున్నారు.

### పర్యవేక్షణ ఏది..?

అటవీ శాఖ గుట్టలు ప్రభుత్వ భూములలో నిర్లక్షింగా మట్టి తవ్వకాలు జరుగుతున్న సంబందిత శాఖల అధికారులు పర్యవేక్షించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబందనల ప్రకారం మట్టి తవ్వకాలకు కేటాయించిన భూములు, అనుమతి పత్రాలు సంబందిత రైతుల అంగీకరం వంటి ఒప్పందాలు ఉండాలి. కాని అటు వంటి పత్రాలు గాని ఒప్పందాలు గాని ఏవి లేకుండానే కొనసాగుతున్నాయి. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**లావుని పట్టాల్లో తవ్వుతున్నాం : ఏడుకొండలు, కాంట్రాక్టరు...**

తహసీల్దార్ అనుమతితో లావుని పట్టాల్లో మట్టిని తవ్వుతున్నాం. అలాగే చుట్టుపక్కల రైతుల భూముల్లోను వారిని అడిగి మట్టి తవ్వకాలు జరుపుతున్నాం. అనుమతుల కోసం తహసీల్దార్‌కు ఇటీవల దరఖాస్తు చేసుకున్నాము.

### మైనింగ్ అధికారులకు నివేదించాం.. కిషన్, తహసీల్దార్ దుద్యాల్ మండలం

రోడ్ల నిర్మాణంలో అవసరం అయిన మట్టిని తవ్వకాలు చేపట్టేందుకు ఇటీవల సంబందిత కాంట్రాక్టర్ తమ వద్ద దరఖాస్తు చేసుకున్నారు. వాటిని మైనింగ్ అధికారుల అనుమతుల కోసం అట్టి దరఖాస్తును పంపిచండం జరిగింది. రైతులు అంగీకరిస్తే వారి పొలాల్లో మట్టిని తరలించుకోవచ్చు. అధికారికంగా ఎలాంటి అనుమతులు ఇప్పటి వరకు ఇవ్వలేదు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం



ప్రజాపక్షం/తలకొండపల్లి: తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో ఆదివారం అండర్ డ్రైనేజీ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశిష్ట కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జోగు రమేష్, మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీశైలం,నాయకులు జగ్గారెడ్డి, విజయ్,బండగల్ల చందు పాల్గొన్నారు.

# మహానగరి

## కాటేదాన్ పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం

ప్రజాపక్షం/గండిపేట్: రాజేంద్రనగర్ మండలం మైలార్ దేవులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామికవాడలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆదివారం అక్కడి ప్లాస్టిక్ కంపెనీలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పోలీసులు,ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది, మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మంటలు భారీగా ఎగిసిపడుతుండటంతో దట్టమైన పొగలు అలుముకొని స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## స్వయం కృషితో వ్యాపార రంగంలో రాణించాలి : ఉప్పల శ్రీనివాస్‌గుప్త



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : స్వయం కృషితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో–కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. అదివారం కొత్తపేట మోహన్‌నగర్‌లో జైపూరికాలనీ అధ్యక్షులు రవికుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ పార్వతి పరమేశ్వరి హోటల్ ప్రారంభోత్సవానికి ఉప్పల ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ శుచి శుభ్రతతో కూడిన వంటకాలను భోజన ప్రియులకు అందించి వారి మన్ననలను పొందుతూ వ్యాపార రంగంలో మరింత ఉన్నతాభివృద్ధి చెందాలని అకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ఉప్పలను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కరాటే టోర్నమెంట్ కరపత్రాల విడుదల



ప్రజాపక్షం/కొందుర్గు: మండల కేంద్రంలోని జిఎం గార్డెన్‌లో ఈ నెల 23న నిర్వహించే 3వ జిల్లా స్థాయి న్యూ మాంక్స్ కుంగ్‌ఫూ, కరాటే కటాస్ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను ఆదివారం మండల కేంద్రంలో న్యూ మాంక్స్ కుంగ్ ఫూ జిల్లా అధ్యక్షుడు, మాజీ వైస్ ఎం పిపి రాజేష్ పటేల్ విడుదల చేశారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో న్యూమాంక్స్ కుంగ్ ఫూ రాష్ట్ర అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్ జి రమేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, శేఖర్, పటేల్ ప్రవీణ్ , కుంగ్ ఫూ మాస్టర్స్ గిరి, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి..



ప్రజాపక్షం/యాచారం : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అదివారం యాచారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో రూ.77లక్షల50 వేల వ్యయంతో నిర్మించిన గోదాంను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులను అదుకోవడానికి ప్రభుత్వం శత విధాలుగా కృషి చేస్తుందన్నారు. త్వరలోనే రైతులకు రైతు భరోసా అందుతుందని అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ భరోసా, అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు, ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ కోత్తకుర్మ సత్తయ్య, ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటి చైర్మేన్ గురునాథ్‌రెడ్డి, సహకారసంఘం చైర్మేన్ తోటిరెడ్డి రాజేధర్‌రెడ్డి, వైస్ చైర్మేన్ యాదయ్య, సహకారసంఘం డైరెక్టర్లు పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

## వైరావేవ్స్ వస్త్రాభరణం ప్రారంభం



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు వినియోగదాలకు అందించి వారి మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్‌కెపురం డివిజన్‌లోని గ్రీన్‌హిల్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వైరావేవ్స్ వస్త్రాభరణాన్ని ఎమ్మెల్యే సబితారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులైన మనిషారెడ్డి, సరితాగౌడ్, జాన్సిరాణి, గౌతమిలను అభినందించారు. ఈ కార్యకమంలో నాయకులు మేకల శివారెడ్డి, అమగోని సతీష్‌కుమార్, వెల్లపలిల రాజు, వంశీకృష్ణ, మేకల శావరాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఫ్రీ బస్సుపాస్‌లు అందజేత



ప్రజాపక్షం/గండిపేట:శంషాబాద్ మండల పరిధిలోని పిల్లోనిగూడ గ్రామంలో 25 మంది వికలాంగులకు ఫ్రీ బస్సు పాసులను పార్టీ సీనియర్ నాయకులు జుర్కి రమేష్ పటేల్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి అధికారి రాజుతో మాట్లాడి వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం తన సొంత డబ్బులతో సేవ చేయాలనే దృక్పథంతో వికలాంగులకు అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీరాచారి, భీష్మ, కిష్టయ్య, మల్లేష్ లింగం శ్రీనివాస్, సంపత్, భాను పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యవంతంగా హెచ్–సిటీ ప్రాజెక్టులు

### మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దాన కిషోర్





ప్రజాపక్షం/హైదరాబాద్ : హెచ్ సిటీ ప్రాజెక్టులను ప్రజలకు సౌకర్యవంతంగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి, పనులు ప్రారంభించాలని మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దాన కిషోర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ప్రాజెక్ట్ (హెచ్ సిటీ) ద్వారా మంజూరైన పనులను దాన కిషోర్, జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తితో కలిసి ఆదివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాటి సమగ్ర ప్రాజెక్టు నివేదికలను పరిశీలించి, ప్రజలకు మరింత ప్రయోజనకరంగా, సౌకర్యవంతంగా మలిచేందుకు ఇంజనీరింగ్ అధికారులకు ముఖ్య కార్యదర్శి పలు సూచనలు చేశారు. ముఖ్య కార్యదర్శి గచ్చిబౌలి ఐఐటి జంక్షన్‌ను సందర్శించి, ఫ్లై ఓవర్ పనులపై అధికారులతో చర్చించారు. అక్కడ రద్దీ ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పనులను ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. ఈ పనులను మిషన్ మోడ్‌లో పూర్తి చేసేందుకు ప్రతి శనివారం ఉదయం సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని దాన కిషోర్ తెలిపారు.

**క్షేత్ర స్థాయిలో పర్యటించిన దాన కిషోర్..** అనంతరం గచ్చిబౌలి స్టేడియం పక్కన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మధ్యన ప్రతిపాదించిన రోడ్డును పరిశీలించారు. విప్రో జంక్షన్ వెళ్లకుండా గోపన్‌పల్లి నుంచి టిఎన్‌జిఓ కాలనీకి వెళ్ళేలా ప్రతిపాదనలు చేసిన రొడ్డును పరిశీలించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ డిపో జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆ వెంటనే లింగంపల్లి ఆర్‌ఓబి పనులను తనిఖీ చేశారు. గులుమోరు జంక్షన్ అభివృద్ధి, రోడ్డు విస్తరణ, గుల్‌మోర్ నల్లగండ్ల వరకూ ఇది వరకే ప్రతిపాదించిన హెచ్ ఆర్‌డిసి ఎల్ రోడ్డును చేపట్టాలని చేయాలని సూచించారు. మజీద్ బండ రోడ్డు విస్తరణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. డిఎల్‌ఎఫ్ నుంచి రాడిసన్ హోటల్‌కు వచ్చే రోడ్డును, రాడిసన్ నుంచి ఎఐజి వెళ్లే రోడ్డు ఫ్లైఓవర్‌ను ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. రాడిసన్ జంక్షన్ పునరుద్ధరణకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి కొత్తగూడకు వెళ్లే ఫ్లైఓవర్‌ను వేగంగా పూర్తి చేయాలన్నారు. అక్కడ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మైండ్‌స్పేస్ దగ్గర రోడ్డుకు ఇరువైపులా టిజిఐఐసి భూమిలో రోడ్డు అభివృద్ధికి ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలన్నారు. హైటెక్ జంక్షన్ దగ్గర లూప్ క్రియేషన్ వద్ద శిల్పకళా వెనకవైపు టెక్ మహేంద్ర రోడ్ ప్రతిపాదనలు వేగవంతం చేయాలన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం ఎదురుగా హెచ్‌ఆర్‌డిఎస్ రోడ్డు మియాపూర్ చందానగర్ రోడ్డు జాతీయ రహదారికి అనుసంధానం పూర్తయిన చోట ఆర్‌ఓబి పనులు పూర్తిచేయాలన్నారు. తద్వారా చందానగర్ వరకు ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. ఖాజాగూడ జంక్షన్ నుంచి సైబరాబాద్ కమిషనర్ పోలీస్ ఆఫీస్ వరకూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హెచ్ సిటీ ద్వారా మంజూరైనా పనులకు సంబంధించి వెంటనే టెండర్ ఆహ్వానించి, పనులు త్వరితగతిన ప్రారంభించాలన్నారు. ఈ జిహెచ్‌ఎంసి చీఫ్ సిటీప్లానర్ కె.శ్రీనివాస్, చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్ ) భాస్కర్ రెడ్డి, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అదనపు చీఫ్ సిటీప్లానర్ గంగాధర్, సూపరిడెంట్ ఇంజనీర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్–సిటీ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### జిహెచ్‌ఎంసి అధికారుల టెలికాన్ఫరెన్స్‌లో మున్సిపల్ ముఖ్యకార్యదర్శి ఎం. దాన కిషోర్

ప్రజాపక్షం/హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసేందుకు హెచ్ సిటీ ద్వారా మంజూరైన పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసేందుకు వేగవంతంగా కార్యాచరణ ప్రారంభించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం. దాన కిషోర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి ఆయన హెచ్‌సిటీ పనులపై ఆదివారం జిహెచ్‌ఎంసి కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి, అదనపు కమిషనర్‌లు, జోనల్ కమిషనర్‌లు, చీఫ్ సిటీప్లానర్, ఎస్‌ఈ, ఈఈ, సిటీ ప్లానర్‌లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. హెచ్‌సిటీ ప్రాజెక్టుతో హైదరాబాద్ నగరానికి ప్రధాన సమస్యగా మారిన రహదారులను పెద్ద ఎత్తున ప్రభుత్వం ఆధునీకరిస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలను తీర్చడం, వరద ముంపును తప్పించేలా నగరం నలుమూలలా ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఆర్‌యుబి, ఆర్‌ఓబిలను రూ. 7,300 కోట్ల 50 పనులను హెచ్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం మూడు దశల్లో నిర్మిస్తుందన్నారు. మొదటి విడతలో 2100 కోట్లతో పనులు చేపట్టిందన్నారు. ఈ పనులపై శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర సమీక్ష నిర్వహించిన తర్వాత పలు కీలక సూచనలు చేశారని చెప్పారు. ఈ ప్రాజెక్టులో చేపట్టిన పనులు ప్రజలకు సౌకర్య వంతంగా, అధిక ప్రయోజనకరంగా ఉండాలన్నారు. సిఎం ఆలోచనలు, ఆదేశాలకు అనుగుణంగా జిహెచ్‌ఎంసి కమిషనర్, అదనపు కమిషనర్‌లు, జోనల్ కమిషనర్‌లు, ఎస్‌ఈ, ఈఈ, సిటి ప్లానర్‌లు బృందాలుగా ఏర్పడి గ్రేటర్ హైదరాబాద్‌లో చేపట్టిన హెచ్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన అన్ని పనులను క్షేత్ర స్థాయిలోపర్యటించి, లోతుగా అధ్యయనం చేయాలన్నారు. ఒక్కో జోన్‌కు అదనపు కమిషనర్ లేదా జోనల్ కమిషనర్ నేతృత్వంలో క్షేత్ర పరిశీలన జరగాలన్నారు. హెచ్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన ప్రతి ప్రాజెక్టు ప్రజలకు మరింత అధిక ప్రయోజనకరంగా మార్చేందుకు, ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసేందుకు ఏమైనా మార్పులు, చేర్పులు చేయాల్సి ఉంటే సలహాలు, సూచనలు లిఖిత పూర్వకంగా అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

### బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



ప్రజాపక్షం/యాచారం: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విమర్శించారు. అదివారం యాచారం మండల కేంద్రంలోని సాయిశరణం గార్డేన్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి అయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ మోస పూరిత వాగ్ధానాలతో గద్దెనెక్కి న కాంగ్రెస్ హామీ అమలు చేయడంలో నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎల్ఎ పనితీరు పట్ల నియోజకవర్గ ప్రజలతో పాటు సొంతపార్టీవారే అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. అధికారులు, పోలీసులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులకు గురిచేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపి, జెడ్‌పిటిసి , ఎంపిటిసి స్థానాలు అత్యధి కంగా గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేశ్‌గౌడ్, పాశ్చభాష, మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, సహకార సంఘం చైర్మేన్ తోటిరెడ్డి రాజేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ప్రజాభిప్రాయ సేకరణ



ప్రజాపక్షం/గండిపేట: మణికొండ మున్సిపాలిటీ చిత్రపురి కాలనీలో బిఆర్ఎస్ అధ్యక్షుడు మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్య క్రమాన్ని ప్రభాకరరెడ్డి చిత్రపురి కాలనీలో రోహౌసెస్‌లో నిర్వహించినట్లు తెలిపారు. ఆదివారం స్థానికుల అభిప్రాయ సేకరణ ప్రకారంరోడ్డులు నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇక్కడ రిజ ర్వాయర్ అవసరం ఎంతైనా వున్నదని, చిన్నపిల్లలకు కేటాయించిన టాట్‌లాట్ ఆటస్థలంలో రో హౌస్‌లు కట్టారన్నారు. రోడ్డు వేయడానికి మున్సిపాలిటీ బడ్జెట్ కేటాయించినా పలు అభ్యం తరాలు చెప్పడం వల్ల రోడ్డు పనుల దుస్థితి అలానే కొనసాగుతుందన్నారు. స్థానికులకు బిఆర్ఎస్ పారీ అండగా ఉంటుందని వారు అన్నారు. అధికారులు సమస్యలపై స్పందించి వెంటనే స్పందించి పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రమణమూర్తి, బాలాజీ, గుట్టమీది నరేందర్, మల్యాద్రి నాయుడు, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య బాధ్యత పిఇటిలదే

### ఎంపి ఆర్.కృష్ణయ్యకు సన్మానం



ప్రజాపక్షం/ఖైరతాబాద్: విద్యార్థులను సృజనాత్మకమైన ఆలోచన, ఆరోగ్యపరంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వ్యాయామ విద్య ఉపాధ్యాయుల (పిఇటి)పై ఉన్నదని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో నిరుద్యోగుల జెఎసి చైర్మన్ నీల వెంకటేశ్ అధ్యక్షతన నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపి ఆర్.కృష్ణయ్యలను 2017 బ్యాచ్ పిఇటి ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థి మానసిక, శారీరక ధారుద్యానికి ప్రతి పాఠశాలలో పిఇటిలను నియమించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర జూనియర్ కాలేజీ పిడి అసోసియేషన్ డాక్టర్ బి.లక్ష్మయ్య, ప్రధానకార్యదర్శి ఎం.పర్వతాలు గౌడ్ పాల్గొన్నారు.

# అవినీతి అనకొండ సుధీర్‌రెడ్డి

### కాంగ్రెస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నరసింహ యాదవ్



ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి అవినీతి అనకొండ అని, ఔటర్ రింగ్ రోడ్డు నుంచి మొదలు చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలతో వేల కోట్లకు పడగెట్టారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మధుయాస్కీగౌడ్ మీద బిఆర్ఎస్ నాయకులతో ఎంఎల్ఎ ఆరోపణలు చేయించిన నేపథ్యంలో కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్ గౌడ్, ఎల్‌బి నగర్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి తదితరులు వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సుధీర్ రెడ్డి అవినీతి ఎల్‌బి నగర్ నుంచి మణికొండ వరకు ఉందని, అవినీతి డబ్బుతో పెద్ద విల్లాలో విలాస జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. సీఐలు, ఏసిపిలను పోస్టింగ్‌లలో డబ్బులు వసూలు చేసిన చరిత్ర సుధీర్‌రెడ్డిది అని..ఆ అవినీతి మరకను మధు యాస్కీ మీదకు తోసేయాలని చూస్తున్నాడని విమర్శించారు. ఫతుల్లగూడ సర్వే నెంబర్ 58లో ప్రభుత్వ స్థలాలను తన అనుచరులు చేసిన అక్రమాలు బయటికి తీస్తామంటే ఎందుకంత వణుకు అని ప్రశ్నించారు. సుధీర్‌రెడ్డి అవినీతిపై వాస్తవాలతో రెండింతలు చెప్పగలమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేష్, వెంకటేష్, శ్రీను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వేదాద్రి లక్ష్మీ నరసింహుడి 'కల్యాణం కమనీయం'

### ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



ప్రజాపక్షం/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలానికి చెందిన వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి గుట్టపై బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం కన్నుల విందుగా కొనసాగింది. ఈ కల్యాణాన్ని తిల కించడానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ గిద్దంగుల చైర్మన్ రజిని మరికొంతమంది నేతలు కల్యాణానికి ముఖ్య అతిథులుగా హాజరు కావడంతో వేద పండితులు అతిథులను పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించి ఆహ్వానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి,ఏంటి చైర్మన్ యాట గీత నరసింహ,వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,జోతయ్య,తహసిల్దార్ నాగార్జున మహిళలు భక్తులు పాల్గొన్నారు. ఆమనగల్ సిఐ ప్రమోద్ కుమార్ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ లోని వెంకటేశ్వర కాలనీలో ఆదివారం రజక సంఘం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాలనీ అధ్యక్షులు పి.కృష్ణ హాజరై మాట్లాడారు. రజక సంఘం అభివృద్ధి కోసం పాటు పడాలని కోరారు. రజక సంఘం బలోపేతం కోసం ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పిలుపు నిచ్చా రు. అనంతరం నూతన అధ్యక్షులుగా పగిళ్ల జంగయ్య, ప్రధాన కార్యదర్శి లట్టుపల్లి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువతో ఘ నంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, రాజ్‌గౌడ్, శంకర్ నాయక్, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయం అర్చకుడు రంగరాజన్‌పై దాడి

పోలీసులకు ఫిర్యాదు..ఒకరి అరెస్ట్ మిగతా వాళ్ల కోసం గాలింపు



ప్రజాపక్షం/రంగారెడ్డిప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలా జీ ఆలయం ప్రధాన అర్చకుడు సిఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.రంగరాజన్ ఇంట్లో ఉన్న సమయంలో ఆయనపై కొందరు దాడి చేసినట్టు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.నాపై సుమారు 20 మంది దాడి చేశారు.ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాను.మిగతా వివరాలు విచారణలో తెలుతాయి. ఇంతకుమించి దీనిపై మాట్లాడను అని రంగరాజన్ తెలిపారు.దాడి ఘటనను వివరించేందుకు ఆయన నిరాకరించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..చిలుకూరు బాలాజీ ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి శుక్రవారం కొందరు వ్యక్తులు వచ్చారు.రామరాజ్యం స్థాపనకు మద్దతివ్వాలని కోరారు. అందు కు ఆయన నిరాకరించడంతో వాగ్వాదానికి దిగి దాడికి మద్దతివ్వాలని కోరారు. అందుకు ఆయ న నిరాకరించడంతో వారు ఆయనపై వాగ్వాదానికి దిగి దాడికి పాల్పడ్డారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన అతని కుమారుడిపై కూడా దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. దాడి ఘటనలో ఒకరు అరెస్ట్ రంగరాజన్ పై దాడి కేసుకు సంబంధించిఆదివారం ఒకరిని అరెస్టు చేసినట్టు మొయినాబాద్ పోలీసులు తెలిపారు.దాడికిపాల్పడిన వారిలో వీరరాఘవరెడ్డిని అరెస్టు చేశామని,మిగతా నిందితుల కోసం గాలిస్తున్నామని తెలిపారు.

# రోహిత్ శర్మ శతకం.. సిరీస్ టీమిండియా కైవసం!



ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా జోరు కొనసాగుతోంది. కటక్ వేదికగా ఆదివారం ఏకపక్షంగా సాగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిం ది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 20తో సిరీస్ కైవసం చేసుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ విధ్వంసకర శతకంతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో ముందు గా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకే ఆలౌటైంది. బెన్ డక్కెట్(56 బం తుల్లో 10 ఫోర్లతో 65), జోరూట్(72 బంతుల్లో 6 ఫోర్లతో 69) హాఫ్ సెంచరీలతో రాణించగా.. లియామ్ లివింగ్ స్టోన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), జోస్ బట్లర్(35 బంతుల్లో 2 ఫోర్లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/35) మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీసారు.

అనంతరం భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ రోహిత్ శర్మ(90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్స్‌లతో 119) శతక్కొట్టగా.. శుభ్‌మన్ గిల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 60) హాఫ్ సెంచరీతో రాణించాడు. శ్రేయస్ అయ్యర్(47 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 44), అక్షర్ పటేల్(43 బంతుల్లో 4 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. విరాట్ కోహ్లీ(5) మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. ఇంగ్లండ బౌలర్లలో జేమీ ఓవర్టన్(2/27) రెండు వికెట్లు తీయగా.. ఆదిల్ రషీద్, లియామ్ లివింగ్ స్టోన్ తలో వికెట్ తీసారు.

**రోహిత్ సెంచరీ..**

ఈ పరిస్థితుల్లో శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ చెలరేగాడు. ఆదిల్ రషీద్ వేసిన 26వ ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్ తరలించి 76 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. రోహిత్‌కు ఇది 32వ శతకం. సెంచరీ అనంతరం మరింత దూకుడుగా ఆడిన రోహిత్ వేగంగా పరుగులు చేశాడు. లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో ఆదిల్ రషీద్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 70 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

అక్షర్ పటేల్‌తో కలిసి శ్రేయస్ అయ్యర్(44) జట్టును విజయం దిశగా నడిపించాడు. హాఫ్ సెంచరీ ముంగిట అతను రనౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(10), హార్దిక్ పాండ్యా(10) నిరాశపర్చగా.. రవీంద్ర జడేజా సాయంతో అక్షర్ పటేల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## ఫైనల్ కోసం పెళ్లిని వాయిదా వేసుకున్న సన్‌రైజర్స్ ప్లేయర్!!



ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మ్యాచ్ చూసేందుకు లేదా ఆడేందుకు తమకు సంబంధించిన ముఖ్యమైన, విలువైన పనులను కూడా పక్కనపెట్టేస్తుంటారు చాలా మంది అభిమానులు/ క్రికెటర్లు. అంతలా క్రికెట్.. అభిమానులతో అనుబంధాన్ని ముడివేసుకుంది. అయితే తాజాగా ఇలాంటి సంఘటనే మరొక టి చోటు చేసుకుంది. సన్‌రైజర్స్ క్రికెటర్.. సౌతాఫ్రికా టీ20 లీగ్ కోసం ఫైనల్ మ్యాచ్ కోసం ఏకంగా తన పెళ్లినే వాయిదా వేసుకున్నాడు. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు నిర్వహిస్తోన్న ఎస్ఎ20 లీగ్ తాజాగా ముగిసింది. మూడో సారి టైటిల్ ను ముద్దాడాలని ఆశించిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఆశలపై ముంబయి నీళ్లు చల్లింది. కప్‌ను ముంబయి ఎగరేసుకుపోయింది. అయితే, ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఎలాగైనా రాణించి, జట్టుకు విజయాన్ని అందుకోవాలనుకున్న సన్ రైజర్స్ క్రికెటర్ డేవిడ్ బెడింగ్ హామ్.. ఈ మ్యాచ్ కోసం తన పెళ్లినే వాయిదా వేసుకున్నాడు. శనివారమే జరగాల్సిన తన పెళ్లిని.. ఆదివారానికి వాయిదా వేసుకున్నాడు. ఈ విషయాన్ని దక్షిణాఫ్రికా క్రికెట్ రిపోర్టర్ ఫిర్దోస్ పేర్కొన్నాడు.ఈ విషయమై బెడింగ్ హామ్ కూడా స్పందించాడు. ''నాకు కాబోయే భార్య జెన్నా.. మేము క్వాలిఫయర్ లో ఓడిపోతామని ముందుగా అంచనా వేసింది. కానీ మేం ఫైనల్ కు వెళ్లాలని ఆమె ఆకాంక్షించింది. అలానే మేం ఫైనల్ కు వెళ్లాం. అలాగే మా వివాహం కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరగలాని చెప్పింది.'' అని బెడింగ్‌హామ్ చెప్పుకొచ్చాడు.

## తెలంగాణ యంగ్ క్రికెటర్స్‌కు 'గుడ్ న్యూస్'



తెలంగాణ యువ క్రికెటర్లకు శుభవార్త. ప్రతిభ గల యువ క్రికెటర్లను ప్రోత్సహించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్) మళ్లీ వచ్చేస్తోంది. తాజాగా ఈ విషయాన్ని ఉప్పల్ స్టేడియం వేదికగా నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు ఎ.జగన్మోహన్ రావు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను తెలిపారు. త్వరలోనే తెలంగాణ ప్రీమియర్ లీగ్ ను నిర్వహిస్తామని వెల్లడించిన జగన్మోహన్ రావు... క్రికెట్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్‌ను అభివృద్ధి చేయడం కోసం ప్రతి ఉమ్మడి జిల్లాకు రూ.కోటి కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. టీపీఎల్ నిర్వహణ, ఆటగాళ్ల శిక్షణ కోసం కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని.. ప్రతి ఉమ్మడి జిల్లాలో 10 ఎకరాల చొప్పున కొనుగోలు చేసి కొత్త స్టేడియాలు నిర్మిస్తామని తెలిపారు. దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌లో బాగా రాణిస్తోన్న తెలంగాణ క్రికెటర్లను వచ్చే నెలలో హెచ్‌సీఏ అవార్డులు ప్రదానం చేసి సత్కరిస్తాం అని పేర్కొన్నారు.

## అంచనాలు పెంచిన సూర్య 'రెట్రో' టీజర్..




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ఇపుడు రెట్రో మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తోంది. మే 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. 1980ల బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాగా రూపొందిన రెట్రో సినిమా తెలుగు టైటిల్ టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. లవ్, యాక్షన్ తో టీజర్ ఇంట్రెస్టింగ్ గా ఉండడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. మరి సమ్మర్ కానుకగా రానున్న రెట్రో మూవీ ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## అన్నయ్య కోసం రవితేజ త్యాగం నిజమేనా?



ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కించిన లేటెస్ట్ సినిమా మాస్ జాతర కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాన్ని మేకర్స్ ఆల్రెడీ ఈ మే నెలలో రిలీజ్ కి సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆల్రెడీ వచ్చిన గ్లింప్స్ తో మంచి మాస్ హైప్ కూడా వచ్చింది. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. కానీ ఈ సినిమా డేట్ ని రవితేజ అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి కోసం త్యాగం చేయనున్నట్లు ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. మెగాస్టార్ నటిస్తున్న అవైటెడ సినిమా విశ్వంభరని మేకర్స్ మే 9కి ప్లాన్ చేస్తున్నట్టుగా వచ్చిన టాక్ తెలిసిందే. మెగాస్టార్ కి స్పెషక్ డేట్ ఇది కావున ఈ డేట్ లో వస్తే బాగుంటుంది అని భావించినట్టు రూమర్స్ వచ్చాయి. మరి డేట్ లో ఆల్రెడీ మాస్ జాతర ఉంది కాని ఒకవేళ విశ్వంభర వస్తే రవితేజ తప్పుకొనున్నాడు అని ఇపుడు తెలుస్తోంది. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది ఇంకా తెలియాల్సి ఉంది

## డైరెక్ట్ ఒటిటి రిలీజ్ తో సుమంత్ 'అనగనగా'




అక్కినేని కాంపౌండ్ నుంచి మన తెలుగు సినిమాకి పరిచయం అయ్యిన టాలెంటెడ్ హీరోస్ లో హ్యాండ్సమ్ హీరో సుమంత్ కూడా ఒకరు. మరి సుమంత్ హీరోగా కంబ్యాక్ ఇచ్చిన తర్వాత మరిన్ని సినిమాలు చేస్తుండగా తన నుంచి ఇపుడు ఓ సినిమా నేరుగా ఓటిటిలో రిలీజ్ కి సిద్ధం అయ్యింది. నేడు సుమంత్ బర్త్ డే కానుకగా అనగనగా అనే చిత్రాన్ని మేకర్స్ అనౌన్స్ చేసి ఒక బ్యూటిఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని కూడా రిలీజ్ చేశారు. మరి ఇందులో సుమంత్ తన ఫామిలీతో కనిపిస్తుండగా ఒక బ్యూటిఫుల్ ఫామిలీ డ్రామాతో తాను రాబోతున్నట్టుగా కనిపిస్తుంది. అలాగే దర్శకుడు సన్నీ సంజయ్ తెరకెక్కిస్తుండగా కాజల్ చౌదరి హీరోయిన్ గా నటిస్తుంది. మరి సినిమాని మన తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఈటీవీ విన్ వారు తమ ఒరిజినల్ సినిమాగా డైరెక్ట్ స్ట్రీమింగ్ కి తీసుకొస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కృషి ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహించగా డేట్ ఇంకా బయటకి రావాల్సి ఉంది.

## 'విజయ్' సినిమాలో సంజయ్ దత్ ?



విజయ్ దేవరకొండ హీరోగా శ్యామ్ సింగ రాయ్ ఫేమ్ 'రాహుల్ సంకృత్యాన్' దర్శకత్వంలో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, ఈ సినిమాలో మరో అతిథి పాత్ర ఉందని, ఆ పాత్రలో బాలీవుడ్ సీనియర్ హీరో సంజయ్ దత్ కనిపిస్తున్నాడని తాజాగా టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో చూడాలి. ఈ సినిమా షూట్ ఈ నెలలో మూడో వారం నుంచి స్టార్ట్ కానుందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్ లో విజయ్ దేవరకొండ ఎంట్రీ సీన్స్ ను షూట్ చేస్తారట. ఇక, ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పూర్తిగా సరికొత్త గెటప్ లో కనిపిస్తాడని.. ముఖ్యంగా విజయ్ లుక్ చాలా కొత్తగా ఉంటుందని టాక్ నడుస్తోంది. కాగా, 1854–78 మధ్య కాలంలో జరిగే కథ కాబట్టి, సినిమాలో చాలా వేరియేషన్స్ ఉంటాయని తెలుస్తోంది. పైగా ఆర్నాల్డ్ వోస్లూ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. మరి నిజంగానే ఆయన ఈ సినిమాలో నటిస్తే కచ్చితంగా ఈ సినిమాకి ప్లస్ అవుతుంది. ఎంతైనా 'రాహుల్ సంకృత్యాన్' దర్శకత్వంలో నాని హీరోగా వచ్చిన శ్యామ్ సింగ రాయ్ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. దీంతో, విజయ్ దేవరకొండ సినిమా పై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

# యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో.. అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు




ప్రజాపక్షం/హైదరాబాద్: వివిధ దేశాల వైద్య నిపుణుల మధ్య వైద్య విజ్ఞానాన్ని పంచుకునేందుకు బ్రాంకస్ 2025అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు దోహదం చేస్తుందని యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.యస్.రావు పేర్కొన్నారు. యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన బ్రాంకస్ 2025అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు, లైవ్ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిధిగా హాజరై సదస్సును ప్రారంభించి జి.యస్.రావు మాట్లాడుతూ.. ఊపిరితిత్తుల వైద్య విభాగం, వైద్య విజ్ఞాన శాస్త్రంలో చోటుచేసుకుంటున్న సరికొత్త ఆవిష్కరణపై దృష్టి సారించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ సదస్సులో 3000 మందికిపైగా పల్మోనాలజీ వైద్యులు పాల్గొన్నారని తెలిపారు. యశోద హాస్పిటల్స్ బ్రాంకస్ 2025 దేశంలోనే వరుసగా నాలుగవసారి అంతర్జాతీయ స్థాయిలో రెండు రోజుల పాటు 'అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు, లైవ్ వర్క్ షాప్' నిర్వహించడం ఇదే మొట్టమొదటిదని అన్నారు. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 1.8 మిలియన్ల మరణాలకు కారణమౌతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇతర క్యాన్సర్ మరణాలకంటే ఇది చాలా ఎక్కు వ అని తెలిపారు. దీనికి కారణం ఊపిరితిత్తుల క్యాన్సర్ చాలా ఆలస్యంగా 3 లేదా 4వ దశలలో నిర్ధారణ కావడమేనన్నారు. భారతదేశంలో అన్ని క్యాన్సర్ కేసులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ దాదాపు 8.5 శాతం క్యాన్సర్ కేసులు ఉన్నాయన్నారు. బ్రాంకియాల్ థర్మో ప్లాస్టీ విధానం ద్వారా ఎందరో రోగులకు శాశ్వత చికిత్స చేసిన ఘనతకూడా యశోద హాస్పిటల్స్ కే దక్కుతుందని డాక్టర్. జి. యస్. రావు తెలిపారు. యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ డా. పవన్ గోరుకంటి మాట్లాడుతూ, పల్మోనాలజిస్టుల అతిపెద్ద సమావేశాన్ని నిర్వహించడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తను అమెరికాలో లో స్వయంగా పల్మోనాలజిస్ట్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ నని, యశోద ఆసుపత్రుల్లో అమలవుతున్న నూతన శిక్షణ పద్ధతులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. యశోద పల్మనాలజీ వైద్య నిపుణులు డాక్టర్. హరికిషన్ మాట్లాడుతూ.. వ్యాధి నిర్ధారణతోపాటు చికిత్సా పద్ధతులపై కూడా సదస్సు దృష్టికేంద్రీకరించిందని ఆయన వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్ ఫెలిక్స్ హెర్త్ థొరాక్స్ క్లినిక్ (జర్మనీ), ప్రొఫెసర్ కైల్ హోగార్త్ యూనివర్శిటీ ఆఫ్ చికాగో (యుఎస్ఎ), డాక్టర్. మైఖేల్ ప్రిట్చెట్ (యుఎస్ఎ), డాక్టర్. పల్లవ్ షా (లండన్), డాక్టర్. మునవ్వర్ (లండన్), డాక్టర్. లోరెంజోలోరెంజో (ఇటలీ), డాక్టర్. జమాలుల్ (మలేషియా) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు నేరచరితులే

### 17 మందిపై హత్య, అత్యాచార కేసులు

### శాసనసభకు క్రిమినల్స్ ఎన్నిక ఆందోళనకరం: ఏడిఆర్

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీకి రసవత్తరంగా జరిగిన పోరులో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన 70 మందిలో 31 మంది నేరచరితులేనని ప్రజాస్వామిక సంస్కరణల సమాఖ్య (ఏడిఆర్), ఢిల్లీ ఎలక్షన్ వాచ్ పేర్కొన్నాయి. ఢిల్లీ ఏడవ అసెంబ్లీ ఎమ్మెల్యేలతో పోల్చితే ఈ సంఖ్య తక్కువని, అప్పట్లో 43 మంది నేర చరితులని ఏడీఆర్ వెల్లడించింది. అసెంబ్లీ బరిలో నిలిచిన 699 మంది అభ్యర్థుల అఫిడవిట్‌లను పరిశీలించిన తర్వాత ఈ మేరకు నిర్ధారణకు వచ్చినట్లు తెలిపింది. తీవ్రమైన నేరాలకు పాల్పడిన కేసుల్లో నిందితులుగా ఉన్న వారు అసెంబ్లీకి ఎన్నిక కావాడం ఆందోళనకర విషయమని పేర్కొంది. 17 మంది కొత్త ఎమ్మెల్యేలపై తీవ్రమైన నేరాల కేసులు ఉన్నాయని తెలిపింది. హత్యలు చేయడం, మహిళలపై ఘోరాలకు పాల్పడినట్లు వీరిపై కేసులు ఉన్నట్లు వెల్లడించింది. 2020 ఎన్నికల్లో గెలిచిన 37 మంది తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు గుర్తుచేసింది. 2025లో ఎన్నికైన ఒకరిపై హత్య కేసు ఉంటే మరో ఇద్దరిపై మహిళలకు సంబంధించిన నేరాల కేసులు ఉన్నట్లు పేర్కొంది. పార్టీల ప్రకారం చేస్తే బిజెపి నుంచి ఎన్నికైన 48 మందిలో నుంచి 16 మంది నేరచరితులు కాగా ఆప్ తరపున ఎన్నికైన 22 మందిలో 15 మంది నేరచరితులు ఉన్నట్లు వెల్లడించింది. బిజెపి తరపున ఏడుగురు, ఆప్ ఎమ్మెల్యేలు 10 మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు తెలిపింది. 70 మంది కొత్త ఎమ్మెల్యేల మొత్తం ఆస్తుల విలువ రూ.1,542 కోట్లు కాగా సగటున ఒక్కో అభ్యర్థి ఆస్తి రూ.22,04 కోట్ల నుంచి రూ.14,29 కోట్ల వరకు 2020లో ఉన్నట్లు విశ్లేషణలో తేలినట్లు ఏడీఆర్ వివరించింది. బిజెపిలోనే సంపన్న ఎమ్మెల్యేలు ఎక్కువని వారి సగటు ఆస్తి రూ.28.59 కోట్లు కాగా ఆప్ ఎమ్మెల్యేలది రూ.7,75 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. రూ.115కోట్ల నుంచి రూ.259 కోట్ల వరకు ఆస్తులు గల ముగ్గురు బిజెపి అభ్యర్థులు గెలుపొందారు. ఆప్ తరపున ఎన్నికైన ఎమ్మెల్యేలలో ముగ్గురి ఆస్తుల విలువ రూ.20లక్షల కంటే తక్కువగా ఉంది. రూ.కోటి లేక అంతకుమించి అప్పు ఉన్నట్లు 23 మంది ప్రకటించారు. ఈ జాబితాలో రూ.74 కోట్లతో బిజెపి నూతన ఎమ్మెల్యే పర్వేశ్ వర్మ మొదటిస్థానంలో ఉన్నారు. బిజెపిలోని సుసంపన్న ఎమ్మెల్యేలు కర్నైల్ సింగ్ (రూ.259.67 కోట్లు), మంజిందర్ సింగ్ సిర్సా (రూ.248.85కోట్లు), వర్మ (రూ.115.63కోట్లు). కొత్త శాసనసభ్యుల్లో 64 మంది గ్రాడ్యుయేట్లు కాగా 33శాతం మంది 512 తరగతి వరకు చదువుకున్న వారున్నారు. ఇక 4150 ఏళ్ల వయస్సుగల వారు 67శాతం మంది ఉంటే... 60ఏళ్లు పైబడిన వారు 20శాతం మేర ఉన్నారు. ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికైన వారిలో మహిళలు ఐదుగురు మాత్రమే ఉన్నారు. 2020లో ఎనిమిది మంది మహిళలు ఎన్నికయ్యారు. ఇక ఎమ్మెల్యేగా తిరిగి ఎన్నికైన వారి సంఖ్య పెరిగింది. శాసనసభకు మళ్లీ ఎన్నికైన 22 మంది సగటు ఆస్తుల్లో 25శాతం మేర పెంపుదల కనిపించింది. 2020లో రూ.7.04కోట్ల ఉంటే 2025లో రూ.8.83కోట్లకు పెరిగినట్లు ఏడీఆర్ తేల్చింది.




## కోడ్ అడ్డంకి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరుకు సన్నద్ధమైంది. అర్హుల నుచి దరఖాస్తులు ఆహ్వానించింది. జిల్లాల వారీగాగా నాగు పథకాలకు మొత్తం దరఖాస్తులను అధికారులు ఆన్లైన్లో నమోదు చేశారు. రైతు భరోసాకు, ఇందిరమ్మ ఇళ్లకు, ఆ త్మీయ భరోసాను, రేషన్ కార్డులకు వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు దారుల్లో అర్హుల ఎంపికకోసం గ్రామాల్లో సర్వే నిర్వహించారు. అర్హుల జాబితాలను గ్రామ సభల్లో ఉంచి ఆమోదం తీసుకున్నారు. అప్పట్లో దరఖాస్తు చేసుకోలేని వారి నుచి మళ్ళీ కూడా దరఖాస్తులు తీసుకున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడంతో లబ్ధి దారులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు నేడో ,రేపో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రానుంది.అదీ కూడ వస్తే పథకాల అమలు ఎన్నికలు పూర్తి అయ్యే వరకూ నిలిపివేయ నున్నారు.

**మండలానికి ఒక గ్రామంలోనే అమలు**

ఈ నాగు పథకాలను జిల్లాలలో ముందుగా ప్రతి మండలంలో ఒక గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేశారు. మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి జనవరి 26న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించారు. రైతు భరోసా సాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇప్పటి కు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లోనే పథకాలను అమలు చేసిన ప్రభుత్వం మిగతా గ్రామాల్లో అమలు విషయం పై స్పష్టత ఇవ్వలేదు. అర్హులందరికీ ఒకేసారి ఇస్తారా...! లేక విడు వారీగా ఇస్తారా అనేదానిపై కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నియోజక వర్గానికి 1,500 ఇళ్లు మొదటి విడతలో ఇస్తామని చెప్పారు. మిగతా గ్రామాల్లో ఎవరికి ఎప్పుడిస్తారు.. ఎవరికి ఇస్తారు.. ఏ పద్ధతిలో ఎంపిక చేస్తారు అనే విషయంపై అర్హులు అయోమయంలో ఉన్నారు.

**అమలుపై ప్రజల్లో అనుమానాలు....**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ గత బుధవారం అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ కు దే పైలెట్ ప్రాజెక్టుల కింద ఎంపిక చేసిన గ్రామాల్లో పథకాలు ప్రారంభించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కొత్తగా ఎలాంటి పథకాలు ప్రారంభించ వద్దనే నిబంధన ఉంది. అంతకుముంచే ప్రారంభించిన పథకాలను అమలు చేస్తారని, ఎన్నికల కోడ్ మార్చి 8వ తేదీన ముగుస్తుందని.. ఆ తర్వాతే అమలు చేస్తారనే చర్చ సాగుతోంది. ప్రభుత్వం నుచి స్పష్టమైన ప్రకటన వస్తేనే పథకాల అమలుపై ప్రజలను అనుమానాలు నివ త్తి అవుతాయి.

**నిలిచిపోయిన కళ్యాణ లక్ష్మి చెక్కులు**

ప్రతి నెలా జరుగాల్సిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపణీని త ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా నిలిపివేశారు. పలు చోట స్థానిక ఎమ్మెల్యే గత నెలలో చెక్కుల పంపణీకి సిద్దం కాగానే అకస్మాత్తుగా ఎన్నికల కోడ్ వచ్చింది. ఒక్క హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే దాదాపు 70 కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిచి పోయాయి.దీనిపి స్థానిక రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నడుచుకుంటామని చెప్పారు.

## దేశాభివృద్ధిలో రైతుల పాత్ర కీలకం

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్

జైపూర్: భారతదేశం అభివద్ధి వైపు సాగే ప్రయాణంలో రైతుల పాత్ర అత్యంత కీలకం. దానిని ఎవరూ అణగదొక్కలేరని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన చిత్తోర్‌గఢ్‌లో జరిగిన అఖిల్ మేవార్ ప్రాంత జాట్ మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులు రాజకీయ బలం, ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉంటారని, వారు ఎవరి సహాయంపై ఆధారపడకూడదన్నారు. ''రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడినప్పుడే దేశ పరిస్థితి మెరుగుపడుతుంది. అందరికన్నా రైతులు కీలక ఉత్పత్తిదారులు. వారు ఎవరి వైపు చూడకూడదు లేదా సహాయం కోసం ఎవరిపైనా ఆధారపడకూడదు. ఎందుకంటే వారు రాజకీయ బలం, ఆర్థిక సామర్థ్యాన్ని కలిగి ఉంటారు'' అని ధన్కర్ అన్నారు. ఏం జరిగినా, ఎన్ని అడ్డంకులు తలెత్తినా, అభివద్ధి వైపు సాగే భారతదేశ ప్రయాణంలో రైతుల పాత్రను ఎవరూ అణగదొక్కలేరు. నేటి పాలనా వ్యవస్థ రైతులకు తలవంచవల్సిందేనని ఆయన అన్నారు. 25 సంవత్సరాల క్రితం జరిగిన జాట్ రిజర్వేషన్ ఉద్యమాన్ని గుర్తుచేసుకుంటూ... ఈ సమాజం అందించిన మద్దతు, కషిని ఎప్పటికీ మర్చిపోవద్దని ఉపరాష్ట్రపతి కోరారు. ''రైతులకు సహాయం చేయడానికి 730 కి పైగా వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయి. వారిని ఒంటరిగా వదిలివేయవద్దు. మీరు మాకు ఏ సేవలను అందిస్తారని అక్కడికి వెళ్లి వారిని అడగండి. కొత్త సాంకేతికతలు, ప్రభుత్వ విధానాల గురించి తెలుసుకోండి'' అని సూచించారు. యువత వ్యవసాయ సంబంధ వ్యాపారంలో పాల్గొనాలని ధన్కర్ కోరారు. ''రైతులు, రైతుల పిల్లలకు నా విజ్ఞప్తి ఏంటంటే... వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత విలువైన వాణిజ్యం. రైతులు తమ ఉత్పత్తుల వ్యాపారంలో ఎందుకు పాల్గొనడం లేదు? అలాగే ప్రతిభావంతులైన మన యువత ఎందుకు అందులో పాల్గొనడం లేదు? దీర్ఘకాలిక సానుకూల ఆర్థిక ఫలితాలు ఉంటాయి కాబట్టి ఎక్కువ మంది రైతులు సహకార సంఘాలను సద్వినియోగం చేసుకోవాలి. ఇతర వ్యాపారాలలో పాల్గొనాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యాపారాలలో శ్రద్ధగా పనిచేయాలి'' అని ధన్కర్ పేర్కొన్నారు.

## ఆతిశీ రాజీనామా

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందని పార్టీ ప్రతినిధి ప్రియాంక కక్కర్ వెల్లడించారు. బిజెపి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రతిపక్ష పార్టీగా క్రియాశీలకంగా వ్యవహరిస్తామన్నారు. యమునా నది కలుషితమైందని కేజ్రీవాల్ పేర్కొనడం కేజ్రీవాల్ పరాజయానికి కారణమని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ వ్యాఖ్యానించారు. తన హామీలను నెరవేర్చడంకంటె ఇతరులను విమర్శించడమే కేజ్రీవాల్‌కు అలవాటని అదే అతని పరాజయానికి దారితీసిందన్నారు.

## ట్రంప్ వైఖరిపై మోదీ మౌనం.. కాంగ్రెస్ నిరసన ర్యాలీ



పాట్నా: అమెరికాలో భారతీయ వలసదారుల పట్ల ట్రంప్ ప్రభుత్వం అనుచితంగా వ్యవహరించినప్పటికీ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మౌనం వహించడాన్ని నిరసిస్తూ... ఆదివారం పాట్నాలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మల్ని దగ్ధం చేశారు. బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు అఖిలేశ్ ప్రసాద్ సింగ్, నేతత్వంలో, పార్టీ కార్యకర్తలు ఇక్కడి ఆదాయపు పన్ను రౌండ్‌అబౌట్ వద్ద ఆందోళన నిర్వహించారు. అఖిలేశ్ ప్రసాద్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. ''మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి కార్యక్రమాల స్పాన్సర్లు 104 మంది భారతీయులు స్వదేశానికి పంపేందుకు గౌరవప్రదమైన ప్రయాణాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. గొలుసులతో బంధించి, చేతులకు బేడీలు వేసి అత్యంత క్రూరంగా వ్యహరించారు'' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్యపరంగా ఇది మోదీ సర్కారు ఘోర వైఫల్యంగా భావించాల్సి ఉంటుందన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com